# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 546 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :శనివారం12 ఏప్రిల్ 2025

DIGITAL EDITION


# ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో..

ప్రజా గొంతుక డెస్క్ ఫ్యూచర్ సిటీ వరకు మెట్రోను విస్తరించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అందుకు అవసరమైన తుది ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మెట్రో విస్తరణపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సీఎంతో పాటు సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనల పురోగతిని ముఖ్యమంత్రి ఆరా తీశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రావాల్సి ఉందని, ఇప్పటికే ఢిల్లీలో అధికారులను కలిసి సంప్రదింపులు జరిపినట్లు అధికారులు వివరించారు.



## హెచ్ఆర్సి చైర్ పర్సన్ గా జస్టిస్షమీమ్అక్తర్..

## లోకాయుక్త జస్టిస్ గారాజశేఖర్రెడ్డి

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ లోకాయుక్తగా హైకోర్టు రిటైర్డు న్యాయమూర్తి జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి, ఉప లోకాయుక్తగా బీఎస్ జగ్జీవన్‌కుమార్, రాష్ట్ర మానవ హక్కుల సంఘం (హెచ్ఆర్సీ) చైర్మన్‌గా మరో రిటైర్డు న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్ నియమితులయ్యారు.హెచ్ఆర్సీ సభ్యులుగా శివాడి ప్రవీణ, బి.కిషోర్‌లను ప్రభుత్వం నియమించింది.దీర్ఘకాలంగా ఖాళీగా ఉన్న రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్, లోకాయుక్త, ఉపలోకాయుక్త పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ నెల 5 తేదీన (శనివారం) సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన సెలక్షన్ కమిటీ అభ్యర్థుల జాబితాను వడపోసి వీరి పేర్లను ఖరారు చేశారు.





## ఈవీఎంలను హ్యాక్ చేయొచ్చు.?

ప్రజా గొంతుక డెస్క్ ఓటింగ్ మిషన్స్(ఈవీఎంలు) హ్యాక్ అవుతాయంటూ యునైటెడ్ స్టేట్స్ డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ చీఫ్ తులసీ గబ్బార్డ్ చేసిన ఆరోపణలపై భారత ఎన్నికల సంఘం స్పందించింది.భారత ఎన్నికల్లో ఉపయోగించే ఈవీఎంలు హ్యాక్ అయ్యే అవకాశం లేదని స్పష్టం చేసింది. ఈ యంత్రాలు ఇంటర్నెట్ లేదా ఇన్‌ఫ్రారెడ్‌తో అనుసంధానించడం లేదని, సాధారణ కాలిక్యులేటర్ల విధంగానే పనిచేస్తాయని పేర్కొంది.ఓట్లను తారుమారు చేసేందుకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ వ్యవస్థను హ్యాకింగ్ చేసే దుర్భలత్వానికి సంబంధించిన ఆధారాలను తమ కార్యాలయం రూపొందించిందని తులసీ గబ్బార్డ్ వ్యాఖ్యానించిన నేపథ్యంలో సీఈసీ తాజాగా క్లారిటీ ఇచ్చింది. కొన్ని దేశాలు ఇంటర్నెట్ తో సహా వివిధ ప్రైవేట్ నెట్‌వర్క్‌లతో సహా మల్టీ సిస్టమ్స్‌తో అనుసంధానించబడిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ వ్యవస్థ కలిగి ఉందని ఈసీ తెలిపింది.

## ఈ సైకో గాళ్లను నడి రోడ్డుమీద ఉరితీయాలి..!..

## వైఎస్ భారతికి మద్దతుగా రంగంలోకి దిగిన షర్మిల..

ప్రజా గొంతుక డెస్క్ ఆంధ్ర ప్రదేశ్ లో ఇటీవల కూటమి సర్కారు సోషల్ మీడియా మీద స్పెషల్గా ఫోకస్ పెట్టింది. పార్టీలకు అతీతంగా మహిళల్ని ఎవరైన ట్రోలింగ్ చేస్తే, వ్యక్తిత్వ హననానికి పాల్పడితే కఠిన చర్యలుంటాయని స్పష్టం చేసింది.దీనిలో భాగంగా.. ఇప్పటికే సోషల్ మీడియా ట్రోలర్స్, పోస్ట్ లు పెట్టేవారిపై ఏపీ పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు.ఈ క్రయంలో తాజాగా.. మాజీ సీఎం వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతిపై.. టీడీపీకి చెందిన కార్యకర్త.. చేబ్రోలు కిరణ్ నీచంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.ఈ ఘటనను ఏపీ పోలీసులు సీరియస్ గా తీసుకున్నారు. దీనిపై తాజాగా.. ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల సంచలన ట్వీట్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారిని నడిరొడ్డు మీద ఉరితీయాలన్నారు. భారతి రెడ్డి గారి మీద సోషల్ మీడియా వేదికగా చేసిన వ్యాఖ్యలు చాలా బాధాకరమన్నారు. ఇలాంటి నీచపు కామెంట్స్ తీవ్రవాదంతో సమానమంటూ సీరియస్ అయ్యారు. ఈ సైకో గాళ్లను నడి రోడ్డు మీద ఉరి తీసినా తప్పులేదని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.



## 24వేల ఎకరాల్లో పంట నష్టం

ప్రజా గొంతుక డెస్క్ నష్టం వివరాలు సేకరిస్తున్నాం అత్యధికంగా సిద్దిపేటజిల్లాలోనే పంట నష్టం నష్టపోయిన పంట వివరాలుత్వరితగతిన నమోదు చేయాలి వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావురాష్ట్ర వ్యాప్తంగా గత 3, 4 రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా సుమారు 24 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, ఇందులో ఎక్కువగా సిద్దిపేట జిల్లాలోనే పంటలకు నష్టం వాటిల్లిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబుతో కలిసి ఆయన సిద్దిపేట జిల్లా, చిన్నకోదూరు మండలం, ఇబ్రహీంనగర్‌లో శుక్రవారం పర్యటించి ఇటీవల కురిసిన వడగండ్ల వానలకు నష్టపోయిన పంటలను పరిశీలించి మాట్లాడారు. రైతులు అధైర్యపడవద్దని, రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందించి అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పంట నష్టం వివరాలకు సేకరిస్తున్నామన్నారు. గత 3, 4 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వడగండ్ల వానతో రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చిందన్నారూ.



## బీజేపీ, అన్నాడీఎంకే పొత్తు

ప్రజా గొంతుక డెస్క్ తమిళనాడు ప్రతిపక్ష పార్టీ అన్నాడీఎంకే, బీజేపీ మధ్య పొత్తు కుదిరింది. వచ్చే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తాయని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ప్రకటించారు.మాజీ సీఎం ఎడప్పాడి పళని స్వామి నేతృత్వంలో రాష్ట్ర ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు చెప్పారు. చెన్నైలో జరిగిన విలేకరుల సమావేశంలో పొత్తుపై అమిత్ షా క్లారిటీ ఇచ్చారు.



# రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుని మద్దతు ధర పొందాలి.

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 11 కొండమల్లేపల్లి.







ఏ చిన్న సమస్య తలెత్తినా రైతుకు అండగా ప్రజా ప్రభుత్వం ఉంటుంది.రైతుల పాలిట వరం ప్రజాప్రభుత్వం.రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలుతో సరికొత్త విప్లవంసన్నాలకు బోనస్, ఉచిత విద్యుత్ పథకాలు చరిత్రాత్మకం.ఊరూరా ధాన్యం కొనుగోళ్లతో అన్నదాతల సంబురం..ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.కొండమల్లేపల్లి మండలంలోని బాబ్లతండా గ్రామం వద్ద పిఎసిఎస్,ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పార్టీ శ్రేణులు మరియు అధికారులతో కలిసి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో నల్గొండ జిల్లా అగ్రగామిగా నిలుస్తుంది అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేసి క్వింటాల్‌కు రూ.500 బోనస్‌గా అందిస్తోంది, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు.ధాన్యంలో తరుగు పేరుతో కోతలు లేకుండా చివరి గింజవరకు ధాన్యం కొనుగోలు చేసేలా అధికారులను ఆదేశించడం జరిగింది.రైతులకు వ్యయ భారం తగ్గించేందుకే ప్రభుత్వం గ్రామాల్లోనే ధాన్యం కొనుగోలు చేస్తోందని తెలిపారు. రైతులు ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులకు ఏ ఇబ్బంది ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, డిసిఓ పత్య నాయక్, ఎంపిడిఓ బాలరాజు రెడ్డి, మార్కెట్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, డిటిసిఎస్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు,మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వేంకటేశ్వర్లు,మాజీ జడ్పీటీసీ సలహాదారుడు యుగంధర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ లాలు నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్లు, యువ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# వేసవి సెలవులు ప్రకటించిన విద్యాశాఖ

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

తెలంగాణలో ఈనెల 24 నుంచి ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ స్కూళ్లకు వేసవి సెలవులు ఇస్తున్నట్లు విద్యాశాఖ ప్రకటించింది. వేసవి సెలవులపై రకరకాల ప్రచారాలు జరుగుతున్న నేపథ్యంలో అధికారిక ప్రకటన విడుదల జారీ చేసింది. జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం అవుతాయని పేర్కొంది. అకడమిక్ క్యాలెండర్ ప్రకారమే షెడ్యూల్ను ఖరారు చేసినట్లు వెల్లడించింది.

# మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేయడం జరుగుతోంది ఆయన అడుగుజాడల్లో మనమందరం పయనిద్దాం..

మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గము ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ...
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధి, రాజేంద్రనగర్ పూలే సర్కిల్ వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి ఉత్సవాలు సందర్భంగా పూలే ఉత్సవ కమిటీ రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో జరిగిన జ్యోతిరావు పూలె జయంతి వేడుకల్లో పాల్గొని మహనీయునికి పూల మాలవేసి జయంతి నివాళులర్పించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి సందేశం అనుసారం.... ఈరోజు మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా ఆయనకు ఘన నివాళులు అర్పించడం జరుగుతోందని అన్నారు. అందులో భాగంగానే రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కూడా నేతలు ప్రతి ఒక్కరూ జ్యోతిరావు పూలే కి ఘన జయంతి నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు. మహాత్మ జ్యోతి రావు పూలే కుల వివక్షతపై ఎన్నో పోరాటాలు చేసి బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం అనేక పోరాటాలు చేసి ప్రతి మహిళకు ఉన్నతమైన చదువులు చదవాలనే లక్ష్యంతో ఆ మహోన్నత వ్యక్తి అనేక పోరాటాలు చేయడం జరిగిందని అన్నారు. ఆయన పోరాటాల ఫలితంగానే బడుగు బలహీన వర్గాలకు హక్కులు రావడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ఈ దేశంలో కుల వివక్షతను రూపుమాపడం జరిగిందని సబితా ఇంద్రారెడ్డి అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి చైర్మన్ స్వామి గౌడ్ , స్థానిక కార్పొరేటర్ . అర్చన జయప్రకాష్ జ్యోతి రావు పూలె కమిటీ అధ్యక్షులు, సభ్యులు, మైలార్దేవపల్లి డివిజన్ అధ్యక్షుడు శ్రీ. వెంకటేష్ , అత్తాపూర్ డివిజన్ అధ్యక్షుడు శ్రీ పోరెడ్డి ధర్మారెడ్డి , సీనియర్ నాయకులు శ్రీ. కొలన్ సుభాష్ రెడ్డి డి. రమేష్ ముదిరాజ్ కే.రాజశేఖర్ రెడ్డి పి. జయ ప్రకాష్ జె. చిత్తారి.సోమా శ్రీనివాస్ నోముల రాము యాదవ్, అక్కేం రఘు యాదవ్ పచ్చ శ్రీనివాసులు మహేందర్ ముదిరాజ్ అనుబంధ విభాగాల అధ్యక్షులు ముఖ్య నాయకులు మహిళా నాయకురాలు కార్యకర్తలు అన్ని అనుబంధ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

# నందిపల్లి గ్రామంలో చలివేంద్రం ప్రారంభం

మాజీ సర్పంచ్ కళావతి కిష్టయ్య ఆధ్వర్యంలో.. ప్రారంభం
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నందు పల్లి గ్రామంలో.... మాజీ సర్పంచ్ కళావతి కిష్టయ్య ఆధ్వర్యంలో.... చలివేంద్రం ప్రారంభించడం జరిగింది ఎండలు ఎక్కువగా.. ఉండడం గమనించిన మాజీ సర్పంచ్ గ్రామంలో ఉన్నటువంటి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా.... ఉండాలని చలివేంద్రం ఏర్పాటు చేశానని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో.... కర్రే రాజు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, షేక్ ఉస్మాన్ మాజీ ఉపసర్పంచ్, స్కూల్ టీచర్ నిరంజన్, అంగన్వాడీ టీచర్ కవిత,నందుపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్ జానయ్య ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన సబితా ఇంద్రారెడ్డి.

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లాలో పలు వివాహ శుభకార్యములకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గము శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి..



# ఎస్కే ముక్తార్ పాష సంతాప సభను జయప్రదం చేయాలని.పోస్టర్ ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ముక్తార్ పాషా స్థూపావిష్కరణ, సదస్సు ఈనెల 15న మహబూబాబాద్ జిల్లా బయ్యారంలో ఉంటుందని దీనికి అధిక సంఖ్యలో ప్రజలు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెంటర్ లో రైటర్ బస్తి ఐ ఎఫ్ టి యు కార్యాలయం నందు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావులి మాట్లాడుతూ కామ్రేడ్ ముక్తార్ పాష చదువుకునే వయసులోనే విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పి డి ఎస్ యు విద్యార్థి సంఘం లో చేరి అదే క్రమంలో పేద ప్రజల బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నాయకుడిగా కొత్తగూడెం డివిజన్ సెక్రెటరీ గా, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడిగా, కేంద్ర కమిటీ స్థాయి వరకు ఎదిగాడు.అదే క్రమంలో కార్మిక రంగ సమస్యల పరిష్కారం కోసం అనేక ఫెడరేషన్ లను స్థాపించాడు.భూమి,భుక్తి ఈ దేశ విముక్తి కోసం జరిగే పోరాటంలో ఆయన వంతు పాత్ర పోషించాడు. ఆదివాసీల జీవన ఆధారమైన రెండవ పంటైన తునికాకు సమస్య పరిష్కారం కై రేట్ల పెంపు కై అనేక పోరాటాలు నిర్వహించాడు.పెంకు ఫ్యాక్టరీ కార్మికుల సుప్రదాత గా పేరొందిన వ్యక్తి అని వారన్నారు.పోడు భూముల పోరాటాలకు నాయకత్వం వహించాడు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివాసి జిల్లాగా ప్రకటించాలని తన గొంతు వినిపించాడు ఆదివాసి పోడు భూముల కోసం ఆయన వంతు పాత్ర పోషించాడు.ఆదివాసీలను ఆదివాసి గ్రామాలను దెబ్బతీసే విమానాశ్రయాన్ని వ్యతిరేకించడం లో ప్రధాన పాత్ర పోషించాడు.ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ తో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ తరఫున వినతిపత్రం ఇచ్చి పోడు భూములపై సర్వే నిర్వహించాలని చర్చలు నడిపి ఒక ఐఏఎస్ ను కేటాయించి ఆదివాసి గ్రామాలకు రప్పించి సర్వే చేయించిన వ్యక్తి. ఉద్యమాలకు నిలయమైన కామ్రేడ్ పాష అన్న 2020లో కరోనా మహమ్మారికి గురై మరణించాడు.ఆయన మరణాంతరం కార్మిక,కర్షకుల గుర్తుగా మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేటలో 55 అడుగుల స్థూపం నిర్మాణం చేశారు స్తుపావిష్కరణ బహిరంగ సభ ఈ నెల 15న బయ్యారంలో ఉంటుందని దీనికి ముఖ్య వక్తలుగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ సాధినేని వెంకటేశ్వరరావు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు,గౌని ఐలయ్యలు, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఎం శ్రీనివాస్,జె సీతారామయ్య,అనురాధ లు పాల్గొని ప్రసంగిస్తారని ఈ సభ అధిక సంఖ్యలో ప్రజలు హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ సంజీవ్,నాయకులు సురేష్,నరసింహ,కృష్ణ,సంధ్య, నాగమణి,కరుణ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడనా జైభీమ్ జైబాపు అంటూ నినాదాలు చేసిన కాంగ్రెస్ శ్రేణులు.

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి – సూచన మేరకు జైబాపు జైభీమ్ జైసంవిధాన్ కార్యక్రమాన్ని నిర్విరామంగా కాంగ్రెస్ శ్రేణులు నిర్వహిస్తున్నాయి.ఈరోజు మహేశ్వరం, కందుకూరు, తుక్కుగూడ మున్సిపాలిటీలో వాడవాడకు పాదయాత్ర చేసి జైభీమ్ అంటూ నినాదాలు చేశారు.కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగంపై చేస్తున్న దాడిని వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.



# సామాజిక విప్లవకారులు మహాత్మ జ్యోతిరావు పూలే ఆలోచనలను కొనసాగిద్దాం

సబితా ఇంద్రారెడ్డి మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



అసమానతలు, వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమించిన సామాజిక విప్లవకారులు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ చౌరస్తాలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాల వేసి జయంతి నివాళులర్పించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా సబితా ఇంద్రా రెడ్డి అమూల్యమైన ఉపన్యాసము,.. అసమానతలు, వివక్ష, కట్టుబాట్లను బద్దలు కొట్టి వెనకబడిన వర్గాలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలంటే విద్యనే ఏకైక మార్గమని తెలియజేస్తూ అనేక అవమానాలను ఈసలింపులను ఎదుర్కొని వెనుకబడిన వర్గాలలో వెలుగులు నింపిన గొప్ప నాయకులు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. పూలే ఆలోచనలను కొనసాగిస్తూ ముందుకు తీసుకెళ్లడమే అసలైన జయంతి నివాళులు అని అన్నారు . ఈ కార్యక్రమంలో...మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆర్కల భూపాల్ రెడ్డి మాజీ కార్పొరేటర్లు, ఉద్యమ నాయకులు, మహిళా నాయకురాలు కుల సంఘాల పెద్దలు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావుపూలేజయంతిశుభాకాంక్షలు

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 (ప్రజా గొంతుక):



మన దేశంలో సామాజిక సమానత్వానికి బాట వేసిన మహెూన్నత మహానుభావుల్లో మహాత్మా జ్యోతిరావు గోవిందరావు పూలే గారు ఒకరు.ఆయన ప్రధాన సేవలుమహిళా విద్యకు తొలి పాఠశాలను స్థాపించి, తన సతీమణి సావిత్రీబాయి పూలే గారితో కలిసి దేశంలో తొలి గురువుగా మారారు.సత్యశోధక సమాజాన్ని (1873) ఏర్పాటు చేసి, సామాజిక వివక్ష, కులవ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమించారు.దళితులు, వెనుకబడిన వర్గాల ప్రజలకు విద్య, స్వాభిమానాన్ని అందించేందుకు జీవితాన్ని అంకితం చేశారు అన్నారు.బాల్యవివాహ వ్యతిరేకంగా, సతీ వ్యవస్థ వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు.ఆయన ప్రసిద్ధ వాక్యం"విద్య లేనివాడు అంధుడు జ్ఞానమే విముక్తి."– జ్యోతిరావు పూలేఈ జయంతి సందర్భంగామనమంతా సమానత్వం, విద్యా హక్కు, న్యాయం కోసం పోరాడిన మహానేతను గౌరవంగా స్మరించుకుందాం అని ఆయన అన్నారు.ఆయన చూపిన మార్గంలో నడుద్దాం అని డా.. కౌసర్ బేగ్ మైనార్టీ సెల్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గద్వాల 29వ వార్డు.

# జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేద్దాం

బిఆర్ సీనియర్ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కానం ప్రేమ కుమార్ గౌడ్ అన్నారు.మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా ప్రేమ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... అనగారినవర్గాల సంక్షేమం, అక్కుల కోసం నిరంతరం పోరాడిన వీరశాలి అన్నారు. బ్రిటిష్ పరిపాలనలో బాలికలకు విద్య కల్పించాలననే సంకల్పంతో సావిత్రిబాయి పూలే తో కలిసి నాడు పాఠశాలలు స్థాపించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆయన ఆశయ సాధనకోసం నేటి యువత పాలుపంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య):




మర్రిగూడ మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే గారి వర్ధంతి ,సందర్భంగా సామాజిక ఉద్యమాలకు మార్గదర్శి బహుజన చైతన్య దీప్తి, పోరాడి ,మహిళా విద్యకు విశేష కృషి చేసిన సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే గారి జయంతికి మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ ,ఆ మహనీయునికి ఘనంగా నివాళు లర్పించారు .ఆయన మాట్లాడుతూ , అసమానతలు, వివక్ష, కట్టుబాట్లను బద్దలు కొట్టి వెనుకబడిన వర్గాలకు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలంటే విద్యనే ఏకైక మార్గమని కోరారు.పూలే గారి స్ఫూర్తితోసాధికారత కోసం తెలంగాణ సమగ్ర కులగణ చేపట్టడం జరిగింది .బీసీలకు 42%రిజర్వేషన్ ,ఎస్సీ వర్గీకరణ వంటి అనేక నిర్ణయాలు తీసుకున్న విషయాలను రాందాస్ శ్రీనివాస్ తెలిపారు .

# రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ ఇరుగు పుల్లారావు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర మండలం చిలుకూరు గ్రామానికి చెందిన క్రిష్టా లక్ష్మి వయసు 63 సంవత్సరాలు గల వృద్ధురాలు రక్తహీనతతో బాధపడుతూ మధిర పట్టణంలో గల వాసవి హాస్పిటల్ లో జాయిన్ అయ్యారు.. హాస్పిటల్ వైద్యులు ఆమెను పరీక్షించి రక్తం చాలా తక్కువగా ఉంది (కేవలం 4%) కావున ఈమె కు వెంటనే రక్తం ఎక్కించాలి అని చెప్పడం జరిగింది. ఆ వృద్ధురాలి కుటుంబ సభ్యులు ఏమి చేయాలో తెలియని పరిస్థితి లో హాస్పిటల్ యాజమాన్యం చేత సోషల్ మీడియాలో బ్లడ్ కావలెను అనే ప్రకటన ఇప్పించడం జరిగింది. అది చూసి చెలించిన ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ వెంటనే స్పందించి హాస్పిటల్ వద్దకు వెళ్లి రక్త దానం చేయడం జరిగింది. రక్తదానం చేసిన పుల్లారావును వృద్ధురాలి కుటుంబ సభ్యులు మరియు హాస్పిటల్ యాజమాన్యం అభినందించారు.

# అంతాయాపల్లిలో ఘనంగా కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం

మేడ్చల్ నియోజకవర్గం 11 ఏప్రిల్ 2025. ఈరోజు(ప్రజా గొంతుక ప్రతినిధి )





శామీరేపేట్ మండలంలోని అంతాయాపల్లి గ్రామంలో ఉన్న %వాచీ=% పుష్ప కన్వెన్షన్ హాల్‌లో ఉదయం కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా, విజయవంతంగా నిర్వహించబడింది. పేద కుటుంబాల్లో పెళ్లిళ్లు జరిపేందుకు ఆర్థిక సహాయంగా ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకం ద్వారా అనేక మంది లబ్ధిదారులు చక్కటి మద్దతును పొందుతున్నారు.లికార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి , మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ,మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి మరియు టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేష్ యాదవ్ , హాజరై లబ్ధిదారులకు స్వయంగా చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ %–% "ఈ పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే కాకుండా, సామాజిక న్యాయాన్ని సాధించడంలో కీలకంగా మారుతున్నాయి" అని పేర్కొన్నారు.పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లబ్ధిదారులకు మేడిపల్లి మండల %వీ=వా% హసీనా చేతుల మీదుగా చెక్కులు అందజేయడంలో ప్రముఖంగా పాల్గొన్నవారు. బీ బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి గారు, మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్మాజీ కార్పొరేటర్లు బీంరెడ్డి నవీన్ రెడ్డి, సుభాష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజిరెడ్డి రెడ్డి, యాసారం మహేష్, బోడిగె కృష్ణ గౌడ్, కవడపు రాంరెడ్డి,కవిడె కుమార్, తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి మాట్లాడుతూ,"ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకోవాలి అనే సంకల్పంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్లేందుకు మేము పాటుపడుతున్నాం. లబ్ధిదారుల ముఖాల్లో సంతోషాన్ని చూడగలగడం మా ధ్యేయాన్ని నెరవేర్చినట్టు అనిపిస్తోంది. ఈ తరహా సంక్షేమ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం మనందరి బాధ్యత" అని చెప్పారు.ఈ కార్యక్రమంలో పలు మండలాల అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమ సమాజ నిర్మాణంలో పూలే కీలక పాత్ర పోషించారు...

–జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన,
జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ,
మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్, గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 (ప్రజా గొంతుక):

మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ.. మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్ తోకలిసిపూలమాలలు వేసి ఘన నివాళులుఅర్పించారుఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడు తూ.. సమ సమాజ నిర్మాణంలో పూలే కీలక పాత్ర పోషించారన్నారు. స్త్రీ, పురుష సమానత్వం కోసం జీవితాంతం కృషి చేశారని కొనియాడారు. ఆయన జీవితం ఆదర్శమని, స్ఫూర్తికదాయకమని తెలిపారు.ఈ కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర నాయకులు గంజిపేట్ శంకర్,మధుసూదన్ బాబు, మహ్మద్ ఇసాక్,డిటిడిసి నర్సింహులు,లత్తిపురం వెంకట్రామిరెడ్డి, భాస్కర్ యాదవ్,కోటేష్,శ్రీనివాస్ గౌడ్,బాలకృష్ణ నాయుడు, ఆనంద్ గౌడ్, కరాటే సత్యం, కౌసర్ బేగ్,కొండపల్లి రాఘవేంద్ర రెడ్డియువజన కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ యేసు,జనార్ధన్ రెడ్డి,కమ్మరిరాము,కృష్ణ,మధు,కరాటేసత్యం,ఎస్పీదేవరాజు,కీఫాయిత్తు తదితరులు ఉన్నారు.



# రాజీవ్ యువ వికాసం

మూడు రోజులు మాత్రమే!!

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 ( ప్రజా గొంతుక):




జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో ప్రజా పాలన సేవ కేంద్రం లో రాజీవ్ యువ వికాసం అప్లికేషన్స్ నడుస్తున్న విషయం అందరికీ తెలిసిందే,అయితే ఈనెల 14వ తారీకు వరకు తీసుకుంటామని ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ తిరుపతిరెడ్డిలు తెలిపారు. నిరుద్యోగుల యువకులకు ఇంకా ఎవరన్నా ఉన్నట్టయితే మూడు రోజుల సమయం మాత్రమే ఉన్నది అన్నారు. ఇంకా చేసుకొని వారు ఎవరన్నా ఉన్నట్టయితే త్వరలోనే చేసుకోవాలని తెలియపరిచారు .

# . గద్వాల ఆసుపత్రిలో సి టీ స్కాన్ ఏర్పాటు...

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే మన లక్ష్యం, జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ కుమార్,

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 (ప్రజా గొంతుక ):




గద్వాల జిల్లా కేంద్రంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు,తక్కువ ఖర్చుతో ఖచ్చితమైన రోగ నిర్ధారణకు ఉపయోగపడే సి.టి స్కాన్ సదుపాయాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ బి.యం సంతోష్ తెలిపారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హస్పిటల్ నందు రేడియాలజీ ల్యాబ్ లోని 2.5 కోట్ల రూపాయల విలువైన సి.టీ స్కాన్ ను గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన రోగ నిర్ధారణ సేవలను అందించడానికి అత్యాధునిక కంప్యూటరైజ్డ్ టోమోగ్రఫీ ( సి టీ) స్కాన్ యంత్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ ఆధునిక సాంకేతికతను ఉపయోగించి రోగులకు నాణ్యమైన, ఖచ్చితమైన రోగనిర్ణయ సేవలు అందించవచ్చని, సూక్ష్మమైన లోపాలను కూడా ఇది గుర్తించగలదని తెలిపారు. దీని ద్వారా రోగులకు తగిన వైద్య చికిత్సలు వేగంగా అందించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. గతంలో సిటీ స్కాన్ పరీక్షల కోసం ప్రజలు ఇతర పట్టణాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు అదే సౌకర్యం స్థానికంగా లభించడంతో ప్రజలు సమయం, ఖర్చును ఆదా చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో తక్కువ ఖర్చుతో ఈ సేవలు లభించడం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపశమనంగా ఉంటుందని పేర్కొన్నారు.ప్రజలు ఈ సౌకర్యాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి రాజీ లేకుండా అన్ని విభాగాల వైద్యులు తమ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజలకు మెరుగైన ఉత్తమ వైద్య సేవలు అందించాలని కలెక్టర్ కోరారు. గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ... పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు పొందాలన్న దృష్టికోణంతో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. సి.టి స్కాన్ యంత్రం ప్రారంభం ద్వారా ప్రజలు స్థానికంగానే నాణ్యమైన వైద్య సేవలు పొందే అవకాశం లభిస్తుందని తెలిపారు. సాధారణంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో మాత్రమే ఉండే అత్యాధునిక సి.టి స్కాన్ యంత్రాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభిస్తునట్లు తెలిపారు. ఇది ప్రజల ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సి టీ స్కాన్ సదుపాయం అందుబాటులోకి రావడం వల్ల ప్రజలు బయటకు వెళ్లకుండా,సమయాన్ని, ఖర్చును ఆదా చేసుకుంటూ,అవసరమైన వైద్య నిర్ధారణ సేవలు స్థానికంగానే పొందగలుగుతారని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రిలో సిటి స్కాన్ ఏర్పాటుతో పేద ప్రజలకు ఆర్థిక భారం తగ్గనుందని, ఈ సౌకర్యాన్ని ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గద్వాల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ కుర్వ హనుమంతు, ఆసుపత్రి సూపరిడెంట్ ఇందిర, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకలలో పాల్గొన్న.

ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి,

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్11( ప్రజా గొంతుక):



గద్వాల నియోజకవర్గం గద్వాల మండలం తెలుగోనిపల్లి - మేళచెర్వుగ్రామాలలో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులకు అక్షంతలు వేసి శుభాకాంక్షలు తెలియజేసిన గద్వాల శాసన సభ్యులు బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి బండ్ల సాయి సాకేత్ రెడ్డి, వీరి వెంట పిఎసిఎస్ ఛైర్మెన్ సుభాన్,మన్నాపురం మహబూబ్, పాగుంట నవీన్ కుమార్ రెడ్డి, ఎమ్మార్ఎఫ్ వెంకటేష్,ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు







మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లొ సాయి మెడికల్ వ్యవస్థాపకులు బొమ్మ రెడ్డి గోవర్ధన్ రెడ్డి లక్ష్మి గార్ల కుమారుడు డాక్టర్ సాయి కిరణ్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికీ పండ్లు స్వీట్లు మహెూన్నతమైన అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన గోవర్ధన్ రెడ్డి లక్ష్మి కి ప్రత్యేక ధన్యవాదాలు సాయి కిరణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



# పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించండి చిన్న పిల్లల వైద్య నిపుణులు శ్రీదేవి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

చిన్నపిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని నర్సంపేట వైద్యాధికారి శ్రీదేవి అన్నారు. చెన్నారావుపేట ఉప్పరపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రం వన్ లో ఆర్ బి ఎస్ కే వారి ఆధ్వర్యంలో ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్య అధికారి శ్రీదేవి గారు హాజరై మాట్లాడుతూ చిన్నపిల్లలను ఎలక్ట్రానిక్ వస్తువుల నుండి, మరియు సెల్ ఫోన్ల వాడకానికి దూరంగా ఉంచాలని వారు అన్నారు, పిల్లలకు ఆకుకూరలు కూరగాయలు ఎక్కువగా తినిపించాలని వారు సూచించారు, ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జూలేక, అంగన్వాడి టీచర్ పి. విజయలక్ష్మి, మరియు తల్లులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు,పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# క్షయ వ్యాధి లక్షణాలను ప్రతిఒక్కరు గుర్తించాలి

ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ కిరణ్ కుమార్,డాక్టర్ మాధవి.

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో క్షయ వ్యాధిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టీబీ ఏసీఎఫ్ క్యాంపు యాక్టివ్ కేస్ పెన్డింగ్ క్యాంప్ ను ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ కిరణ్ కుమార్,డాక్టర్ మాధవి నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో క్షయ వ్యాధి కొరకు 30 శాంపిల్స తీసుకోవడం జరిగింది.క్షయ వ్యాధి లక్షణాలు రెండు వారాల నుంచి దగ్గు ఆకలి లేకపోవడం,సాయంత్రం పూట జ్వరం రావడం,తగ్గినప్పుడు రక్తం పడడం ఇది క్షయ వ్యాధి ఒక్క లక్షణాలని సూచించారు.క్షయ వ్యాధి ఉన్న రోగులకు చికిత్స కోసం ప్రతి నెల 1000 రూపాయలు వారికి పోషణ న్యూట్రిషన్ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డైరెక్ట్ గా రోగి యొక్క అకౌంట్ లోకి డబ్బులు ఇవ్వబడును.ప్రతినెల ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి హెల్త్ విజిటర్ రాజు నాయక్,ఏఎన్ఎం జంగమ్మ, మరియు ఆశ వర్కర్లు,ఇతరులు పాల్గొన్నారు.




# మహాత్మ జ్యోతిరావు పూలే కి ఘన నివాళులు

కొలుగూరి సుమంత్ ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి



ఆధునికంలోనే మొట్టమొదట బడిని స్థాపించిన జ్యోతిరావు పూలే దంపతులు విద్యను బోధించి ప్రజలకు చైతన్యం చేకూర్చి అణగారిన వర్గాల కోసం అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు అని దుగ్గొండి మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు కొలుకూరి సుమంత్ అన్నారు అవమానాలు ఎదుర్కొని భారతదేశంలో పాఠశాలలు గొప్ప చదువు అందేలా మార్గదర్శకులుగా నిలిచారు ఇలాంటి మహనీయులను ఇప్పుడున్న సమాజం ఆదర్శంగా తీసుకొని సామాజిక చైతన్యం ప్రజల్లో నింపాల్సిందిగా ఈ దేశ యువత పై ఆధారపడి ఉంది ఆ రోజుల్లో జ్యోతిరావు పూలే లాంటి మహనీయులు దేశం భవిష్యత్ నిర్మించినారు ఈరోజ అందరి చదువుకుని చైతన్యవంతులుగా ఎదగడానికి గల కారణాలు అప్పుడు మహనీయులు చేసిన త్యాగం కాబట్టి ఇప్పటి తరం వారు కూడా అదే తరహాలో సామాజిక న్యాయం సమానత్వం కోసం పాటుపడాలి అప్పుడే దేశ భవిష్యత్తు రాబోయే కాలానికి ఆదర్శవంతులుగా మిగులుతాం తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉంటుంది అన్నారు

# మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మేరకు మర్రిగూడ కేంద్రంలో ఐ.కె.పి సెంటర్ ప్రారంభోత్సవం చేశారు.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య):

మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండల కేంద్రంలో మునుగోడు అభివృద్ధి ప్రాధాత మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మర్రిగూడ మండల కేంద్రంలో రైతులు పండించిన దాన్యమును (పి.ఎసి.ఎస్ ),ఐ.కె.పి కొనుగోలు సెంటర్ ను ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో మర్రిగూడ మండల (ఎంపీడీవో) జి .మున్నయ్య, తహసిల్దార్ బక్క శ్రీనివాస్, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ కలిసి ఐ.కె.పి సెంటర్ఈరోజు శుక్రవారం ప్రారంభించి , మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రంలో సద్వినియోగం చేసుకోవాలని రైతులు పండించిన పంటను దళారుల కు, ఆశ్రమించి మోసపోవద్దని కోరారు .ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను తాలు ,మట్టి , పెల్ల లు, వడ్లు,ఆరబెట్టుకొని తీసుకొచ్చి ఏ గ్రేడ్ రకం ధర 2320 రూ:లు మద్దతు ధర పొందాలని సూచించారు అదేవిధంగా రైతులకు క్వింటాలకు సన్న బియ్యం 500 రూ:లు బోనస్ అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్నమనేని రవీందర్రావు, మాజీ జెడ్పిటిసిలు పాశం సురేందర్ రెడ్డి, మేతరి యాదయ్య , మాజీ మాల్ మార్కెట్ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంట మల్లేష్ ,పి.ఎసి.ఎస్ డైరెక్టర్ బాయికాడి కొండల్ ,మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ,మాజీ ఎంపిటిసి రామావతి బాలు నాయక్,వెంకటంపేట బాలయ్య ,మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, గ్రామ శాఖ అధ్యక్షులు పోనుగొంటి శేఖర్, బిక్షమాచారి, ఏవో సువా ష్, ఏ ఈ ఓ విజయ్,ఏపిఎం వెంకటేష్, మాతంగి నవీన్ ,సత్తిరెడ్డి . ఎం ప్రవీణ్,మేతరి శంకర్ ,ఎం శ్రీనివాస్ ,జి వెంకటేష్ ,జి యాదయ్య ,ఇబ్రహీం ,సి యాదయ్య, ముత్తయ్య ,మల్లేష్ ,వెంకట్ రెడ్డి ,సీసీలు సంఘ బంధం అధ్యక్షురాలు, రైతులు శ్రీరాములు గౌడ్, నాయకులు గ్రామ ప్రజలు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.







# ప్రతీ ఒక్కరికి చదువు మౌళిక హక్కులకై పోరాడిన గొప్ప సామాజిక వేత్త జ్యోతిరావ్ పూలే

– బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 – సుభాష్ నగర్ డివిజన్ జీడిమెట్ల బస్ డిపో వద్ద శుక్రవారం జ్యోతిరావ్ పూలే జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... అణగారిన వర్గాలపై కొనసాగుతున్న వివక్షతకు వ్యతిరేకంగా కుల,మత,వర్గ,లింగ, వర్ణాలకతీతంగా ప్రతీ ఒక్కరికీ విద్యను అందించడంతో పాటు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సామాజిక వేత్త జ్యోతిరావ్ పూలే అని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు హేమలతా సురేష్ రెడ్డి, మంత్రి సత్యనారాయణ, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, సూరారం డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్,సీనియర్ నాయకులు వెంకటస్వామి, బీసీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ కోల రాజు, ప్రధాన కార్యదర్శి ముద్దాపురం మహేష్ యాదవ్, కోశాధికారి కె .సురేష్ కుమార్, సంయుక్త కార్యదర్శి మదార్, సలహాదారులు మల్లయ్య, బిఎంఎస్ రాజు,అంజగౌడ్, నర్సింహులు,ఉమాదేవి, కవిత,వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# షెడ్యూలు కులాల సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు

ఉప్పల్ నియోజకవర్గం 11 ఏప్రిల్ 2025

ఈరోజు ఉప్పల్ నియోజకవర్గంలోని చిలుక నగర్ డివిజన్లో షెడ్యూల్ కులాల సేవా సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగినది. షెడ్యూల్ కులాల సేవా సంఘం అధ్యక్షులు కొంంద్రరాములు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఉన్నతంగా ఎదగాలంటే చదివే మార్గమని మొదటి ఉపాధ్యాయురాలుగా తన సతీమణి చేసి ఆడవాళ్లకు కూడా చదువు ఎంతో అవసరమని చెప్పిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఏస్ సీనియర్ నాయకులు మాస శేఖర్ మాట్లాడుతూ సమాజంలో ఉన్నటువంటి కుల వ్యవస్థ అంటరానితనం గురించి విశేషంగా కృషి చేసినటువంటి గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు . ఇంకా ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి డేవిడ్, సీనియర్ నాయకులు సాయన్న ,రామ్ నర్సయ్య ,ముఖ్య సలహాదారులు కొంగర రామచంద్రం, దేవుళ్ళ పురుషోత్తం , పొడిశెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# గావ్, బస్తి చలో అభియాన్ కార్యక్రమం విజయవంతం

ప్రజా గొంతుక/మల్యాల



రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గావ్ బ స్తీ చలో అభియాన్ బిజెపి మల్యాల మండలాధ్యక్షుడు ఆధ్వర్యంలో 11 గ్రామాల్లో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. గాజుల మల్లేశం మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను ప్రతి గల్లీలో ప్రతి ఇంటి లోపలికి తీసుకెళ్లే ప్రజలకు వివరించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా 19 గ్రామాలకు గాను 19 ఇన్చార్జిలను పెట్టి అన్ని గ్రామంలోకార్యక్రమం అయ్యే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మద్దుట్ల గ్రామంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని కూడా ఘనంగా నిర్వహించారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం. అన్ని మతాల కులాల ప్రజలకు న్యాయం కోసం సామాజిక ఉద్యమం చేసిన మహాత్మ జ్యోతిబాపూలే అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పొన్నం సాయికుమార్ గౌడ్. మాజీ మండల అధ్యక్షుడు నేరెళ్ల శ్రావణ్. బొట్ల ప్రసాద్. మాజీ ఎంపీటీసీలు సంఘని రవి. కో కన్వీనర్లు నులుగో%శీ%డ సురేష్. కొక్కెర మల్లేశం యాదవ్.. కిల్లేటి రమేష్. కొణిదెల రాజన్న. రాచర్ల రామన్న. లక్ష్మారెడ్డి. బొమ్మిన పరమేష్. గడ్డం చిన్న మల్లేశం. నాగరాజ్. పంబాల గంగాధర్. నడిపి మల్లేశం. నుల్గొండ అంజి. గడ్డం నాగరాజ్. రాజశేఖర్. సాయి. బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సిపిఎం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 99వ జయంతి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ మండల సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం షాపూర్ నగర్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 99 వ జయంతి సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ.... మహనీయుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మహాత్మా జ్యోతిరావు పూలే ఎనలేని కృషి చేశారని అగ్రకులాల అహంకారాన్ని ఎదిరించి మహిళలకు బలహీన వర్గాలకు చదువు నేర్పడం కోసం తన ఇంటిని పాఠశాలగా మార్చిన గొప్ప మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు రావుల స్వామి. పార్టీ నాయకులు పాషా వీరేష్ , కీలుకానీ వెంకన్న, కనకా రెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఏడూళ్ళ బయ్యారంలో కత్తితో దాడికి పాల్పడ్డ యువకుడు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక

మండలం ఏడూళ్ళ బయ్యారం గ్రామంలో రైతు వేదిక సమీపంలోని బూర బతకయ్య గౌడ వృత్తి కొంటూ జీవనం కొనసాగిస్తున్నాడు, బుధవారం రాత్రి7:39 సమయంలో బతకయ్య ఇంట్లో కుటుంబ సభ్యులు తూలతో కలిసి భోజనం చేస్తూ ఉండాగ వారి ఇంటికి గొల్ల సామాజిక వర్గానికి చెందిన అరవ. బాబు, అరవ.చిన్ని, అరవ.రమణ, అరవ శ్రీలత హఠాత్తుగా బతకయ్య గృహంలోకి వచ్చి భోజనం చేస్తున్న ప్లేట్లను తొక్కుకుంటూ లోపలికి వచ్చి బతక్కయ్య వాళ్ళ బంధువైన గుండు నాగలక్ష్మి (వయసు 43) పై విచక్షణ రహితంకోల్పోయి కత్తితో పొత్తికడుపులో, ఛాతి పైన పొడిచాడు రక్తస్రావం అవ్వగా ప్రాణాపాయ స్థితిలో సృహకోల్పయి కింద పడిపోయింది. నిధితుడు పొడిచి ఇంట్లో నుండి పారిపోయాడు. వెంటనే ఆంబులెన్స్ కి ఫోన్ చేసి భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఆమె పరిస్థితి సీరియస్గా ఉందని వైద్యులు తెలిపారు. నిందితుడు పోలీస్ స్టేషన్లో లొంగిపోయాడు.గురువారం రాత్రి బూర బతకయ్య ఆటో లో తన కుమార్తె మరియు తన స్నేహితుడు, స్నేహితుడి పిల్లలు తో కలిసి ఇంటికి తిరిగి వెళ్తుండగా గొల్ల సామాజిక వర్గానికి చెందిన అరవ చిన్ని, గోల్ల వెంకటనారాయణ, కట్టబోయిన సతీష్, కట్టబోయిన అరవింద, కల్లాకుల సత్యనారాయణ, రమణ, కల్లాకుల లక్ష్మం కాంత హత్య ప్రయత్నానికి పాల్పడ్డారు. బతకయ్య తప్పించుకొని పారిపోయాడు అవి సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయని ఆయన తెలిపారు. ఈ విషయం ఎస్సై రాజ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మజ్యోతిరావ్ పూలే

- ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా జయంతోత్సవాలు
- సమానత్వం కోసం పోరాడిన యోధుడు జ్యోతిరావ్ పూలే
- మెదక్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మొల్సబ్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది ఏప్రిల్ 11)



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావ్ పూలే అని మెదక్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హఫీజ్ మోల్సాబ్ అన్నారు. శుక్రవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా 199వ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమానత్వం కోసం పోరాడిన యోధుడు జ్యోతిరావ్ పూలే అని ఆయన అన్నారు. మనుషులంతా అన్ని రంగాల్లో సమానత్వంతో జీవించాలని, ఆధిపత్య విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారపోసిన భారతీయ సామాజిక తత్వవేత్త, బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే అని ఆయన ఆశయాలు, కార్యాచరణ నేటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. సామాజిక దార్శనికుడుగా, సంఘ సంస్కర్తగా, వర్ణ వివక్ష వ్యతిరేక పోరాటానికి బాటలు వేసిన మహనీయుడు పూలే అన్నారు. వివక్షలేని సమానత్వ సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గొప్ప సామాజిక తత్వవేత్త జ్యోతిబా పూలే అని కొనియాడారు. పూలే ఆశయాలు, ఆశలకు అనుగుణంగా సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా అభ్యున్నతి కోసం తెలంగాణ రాష్ట్ర పాలన సాగిస్తున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మేడి మధుసూదన్ రావు, తాజా మాజీ కౌన్సిలర్ లు అశోక్, ఆవారి శేఖర్, బొద్దుల క్రిష్ణ, లక్ష్మినారాయణ, హరిత, ఎస్.డి. జ్యోతి క్రిష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపతి, దేవుల, చింతల శ్రీను, శంకర్, దయాసాగర్, జి. శేఖర్, దాయర రవి, రాంరెడ్డి, ఉమర్, అమీర్, ప్రవీణ్, శ్రీనివాస్ చౌదరి లతో పాటు తదితరులు పాల్గోన్నారు.

# షెడ్యూలు కులాల సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు

ఉప్పల్ నియోజకవర్గం 11 ఏప్రిల్ 2025



ఈరోజు ఉప్పల్ నియోజకవర్గంలోని చిలుక నగర్ డివిజన్లో షెడ్యూల్ కులాల సేవా సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగినది. షెడ్యూల్ కులాల సేవా సంఘం అధ్యక్షులు కొంంద్రరాములు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఉన్నతంగా ఎదగాలంటే చదివే మార్గమని మొదటి ఉపాధ్యాయురాలుగా తన సతీమణి చేసి ఆడవాళ్లకు కూడా చదువు ఎంతో అవసరమని చెప్పిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఏస్ సీనియర్ నాయకులు మాస శేఖర్ మాట్లాడుతూ సమాజంలో ఉన్నటువంటి కుల వ్యవస్థ అంటరానితనం గురించి విశేషంగా కృషి చేసినటువంటి గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు . ఇంకా ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి డేవిడ్, సీనియర్ నాయకులు సాయన్న ,రామ్ నర్సయ్య , జెక్క నరసింహ ముఖ్య సలహాదారులు కొంగర రామచంద్రం, దేవుళ్ళ పురుషోత్తం , పొడిశెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభ ను జయప్రదం చేయండి

నర్సంపేట రూరల్ మండల పార్టీ పిలుపు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



నర్సంపేట రూరల్ మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామ గ్రామ ల నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి సభ ను జయప్రదం చేయాలని పిలుపునీచ్చారు. ఈ నెల 27 న నిర్వహిస్తున్న బి ఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ను జయప్రదం చేయాలని గోడ పత్రికలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరములు,మోతే జై పాల్ రెడ్డి,మంచిక నర్సయ్య,మోతే పద్మ నాభ రెడ్డి,కోమల్ల గోపాల్ రెడ్డి,గడ్డం కొమురయ్య,మోటూరి రవి,కోడారి రవి,తాల్లపెల్లి రాం ప్రసాద్,భూక్య వీరన్న,కడారి కుమారస్వామి,పెద్ది శ్రీనివాస్ రెడ్డి,వళ్ళల కర్ణకార్,అల్లి రవి,పెండ్యాల మునేందర్,మంచిక రాజు,పెండ్యాల బిక్షపతి,చాంద్ పాషా,సంగెం శ్రీకాంత్,చిప్పు రాజు తదితరులు ఉన్నారు.



# పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించండి - చిల్డ్రన్ స్పెషలిస్ట్ శ్రీదేవి.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ), 11 ఏప్రిల్ 2025.

వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలం, ఉప్పరపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రం వన్ లో, ఆర్.బి. ఎస్.కె వారి ఆధ్వర్యంలో ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్య అధికారి శ్రీదేవి గారు హాజరై మాట్లాడుతూ, చిన్నపిల్లలను ఎలక్ట్రానిక్ వస్తువుల నుండి, సెల్ ఫోన్ల వాడకానికి దూరంగా ఉంచాలని , పిల్లలకు ఆకుకూరలు కూరగాయలు ఎక్కువగా తినిపించాలని, చిన్నపిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జులేక, అంగన్వాడి టీచర్ పి. విజయలక్ష్మి, మరియు తల్లులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు,పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇట్లు

అంగన్వాడి టీచర్

పి.విజయలక్ష్మి.



## మహానేత జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలలో పాల్గొన్న మాదిరి ప్రిథ్వీరాజ్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరు ఏప్రిల్ 11,

పటాన్‌చెరు పట్టణం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సమీపంలో ఘనంగా నిర్వహించిన మహానేత జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలో జ్యోతిరావు పూలే మరియు సావిత్రిబాయి పూలే విగ్రహాల ఏర్పాటు కోసం శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి తో కలిసి మాదిరి ప్రిథ్వీరాజ్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు సత్యనారాయణ , కార్పొరేటర్ మెట్టు కుమార్ , మాజీ కార్పొరేటర్ సపన దేవ్ , ప్రకాష్ రావు , బైకాడి విజయ్ , రుద్రారం శంకర్ , కోమరగూడెం వెంకటేష్ , శంకర్ , బైండ్ల కుమార్ , భిక్షపతి , నర్సింహ , అశోక్ , అన్వర్ మరియు పట్టణ ప్రముఖులు, సీనియర్ నాయకులు, అంబేద్కర్ యువజన సేవా సమితి సభ్యులు, స్క్రిప్స్ సంగం కార్యవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోస పాటుపడిన వ్యక్తి

మహాత్మ జ్యోతిబాపూలే జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి ఏప్రిల్ 11)





శుక్రవారం మెదక్ ధ్యాన్ చాంద్ చౌరస్తాలో ఘనంగా మహాత్మా జ్యోతి రావ్ పూలే 199వ జయంతి వేడుకలు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ ఇతర ప్రజాప్రతినిధులు బీసీ సంఘ నాయకులతో జ్యోతి రావ్ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు పాటల రూపంలో కళా ప్రదర్శనలు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావ్ పూలే 199 జయంతి ఉత్సవాలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు విద్యాపరంగా ఉపాధి పరంగా సమగ్ర అభివృద్ధిని అందించేందుకు మహాత్మ జ్యోతిరావ్ పూలే చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కుల వ్యవస్థ నిర్మూలన తో పాటు మహిళోద్ధరణకు , సమన హక్కులకు కృషి చేసిన గొప్ప మహనీయుడు

మహాత్మా జ్యోతి రావు పూలే జిల్లా ఎస్పీ డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్
ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి ఏప్రిల్ 11)

మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావు పూలే మహారాష్ట్రలో పేద కుటుంబం పుట్టి అంటరాని తనం, కుల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేశారని, ప్రజలందరికీ సమాన హక్కులు ఉండాలనీ తలచి మహిళలకు సైతం విద్య ఉండాలనీ మొదటి సారిగా వారి హక్కులకై పోరాడిన గొప్ప ఉద్యమ కారుడు, సామాజిక తత్వవేత్త మరియు సంఘ సేవకుడు మహాత్మా జ్యోతి రావు పూలే అనీ అన్నారు మరియు ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలిచాయాని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ.ఎస్. మహేందర్,మరియు ఏ.ఓ మణిమరియు ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, మరియు %ణజ=దీ% ఇన్స్పెక్టర్. మధు సుధన్ గౌడ్ మరియు రిజర్వ్ ఇన్స్పెక్టర్ శైలంధర్ మరియు ఎసై లు సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రంప్ నిర్ణయంతో బంగారం ధర భారీగా తగ్గే అవకాశం.

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంగారం ధర ప్రస్తుతం ఆల్ టైం రికార్డ్ స్థాయి వద్ద ఉన్నప్పటికీ భవిష్యత్తులో మాత్రం భారీగా తగ్గే అవకాశం ఉందని కొందరు నిపుణులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా బంగారం ధర ప్రస్తుతం భారీగా పెరిగిన నేపథ్యంలో ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను వెనక్కు తీసుకునే అవకాశం ఉంటుంది.తద్వారా బంగారం ధర తగ్గే వీలుందని నిపుణులు పేర్కొంటున్నారు.అసలు అంతర్జాతీయ మార్కెట్లో పరిస్థితులు ఎలా ఉన్నాయి బంగారం ధర వీటికి అనుగుణంగా ఎలా కొనసాగనుంది. వంటి విషయాలు ఇప్పుడు మనం తెలుసుకుందాం.బంగారం ధరలు మళ్లీ భారీగా పెరిగాయి. ఆల్ టైం రికార్డ్ స్థాయికి సమీపానికి చేరుకున్నాయి. ఒక దశలో 90000 దిగువకు చేరిన బంగారం ధర మళ్ళీ 93 వేలకు చేరుకుంది. గురువారం బంగారం ధరలు భారీగా పెరిగాయి. దీనికి ప్రధాన కారణం అంతర్జాతీయ మార్కెట్లలో బంగారం ధరలు పెరగడమే అని చెప్పవచ్చు. అమెరికాలో స్పాట్ బంగారం ధర ఒక ఔన్స్ (31.2 గ్రాములు) 3116 డాలర్లకు చేరింది. బంగారం ధర 3000 డాలర్ల నుంచి ఒక్కసారిగా 116 డాలర్లు పెరిగింది. అమెరికా గోల్డ్ ఫ్యూచర్స్ ధరలు 1.8 శాతం పెరిగి, 3133 డాలర్లకు పెరిగింది. యూరప్ కు చెందిన విస్డమ్‌ట్రీ సంస్థలో కమోడిటీస్, మాక్రోఎకనామిక్ రీసెర్చ్ విభాగంలో హెడ్‌గా పనిచేస్తున్న నితేష్ షా మాట్లాడుతూ...ఒక సంవత్సరం లోగా ఒక ఔన్సు (31.2 గ్రాములు) బంగారం ధర 3600 డాలర్లకు చేరుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఒకవేళ బంగారం ధరలు ఇదే రేంజ్ లో పెరిగినట్లు అయితే దేశీయ మార్కెట్లో కూడా పసిడి ధరలు 10 గ్రాములకు గానూ రూ. 1,00,000 దాటే అవకాశం ఉంది.ఇదిలా ఉంటే బంగారం ధర భవిష్యత్తులో మరింత తగ్గే అవకాశం కూడా ఉందని మరికొందరు నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం డోనాల్డ్ ట్రంప్ 90 రోజులపాటు సుంకాలను నిలుపుదల చేస్తున్నట్టు ప్రకటించారు.దీంతో ఒక్కసారిగా స్టాక్ మార్కెట్లు మళ్లీ పుంజుకున్నాయి.అయితే ఇంతకాలం సురక్షితమైన పెట్టుబడి సాధనంగా ఉన్నటువంటి బంగారంలో చాలామంది పెట్టుబడి పెట్టారు.ఇప్పుడు అందులో ఉన్నటువంటి తమ సంపదను ప్రాఫిట్ బుకింగ్ రూపంలో వెనక్కి తీసుకొని మళ్ళీ స్టాక్ మార్కెట్లో పెట్టే అవకాశం ఉంటుంది. దీనికి తోడు అతిపెద్ద మార్కెట్ అయినటువంటి చైనాపైన అమెరికా సుంకాలను మరింత పెంచింది ప్రస్తుతం అమెరికా చైనా పైన విధించిన సుంకాల మొత్తం 120 శాతానికి పెరిగింది. ఈ నేపథ్యంలో చైనీస్ ఇన్వెస్టర్స్ తమ నష్టాలను పూడ్చుకునేందుకు బంగారాన్ని విక్రయించే అవకాశం ఉంటుంది. తద్వారా ప్రపంచ వ్యాప్తంగా బంగారం ధరలు దిగి వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆల్ టైం రికార్డు వద్ద ఉన్నటువంటి బంగారం ధర భవిష్యత్తులో మరింత తగ్గే అవకాశం ఉంటుంది. ఒకవేళ బంగారం ధర భారీగా తగ్గినట్లయితే, మళ్లీ 80 వేల నుంచి - 75 వేల రూపాయల మధ్యలో ట్రేడ్ అయ్యే అవకాశం ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే బంగారం మార్కెట్ అనేది అస్థిరంగా ఉంటుంది. స్టాక్ మార్కెట్ లాగానే స్పెక్యులేటివ్ మూవ్స్ ఎక్కువగా ఉంటాయి.పై కథనం సమాచారం కోసం మాత్రమే , ఈ సమాచారం అంచనా మాత్రమే.



## శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే కి నివాళులర్పించిన కార్పొరేటర్,

ప్రజా గుంతక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం ఏప్రిల్ 11,

బడుగు,బలహీన వర్గాల హక్కులకై పోరాడిన యోధుడు,విద్య ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమని నమ్మిన సంఘసంస్కర్త శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయుడి స్మృతికివే రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న కార్పొరేటర్ కార్యాలయంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతోకలిసి శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించిన స్థానిక రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ యాదవ్ వారితో డివిజన్ అధ్యక్షులు ఈశ్వర్ సింగ్,జిల్లా ఓబిసి చైర్మెన్ మావిన్ గౌడ్,పీటర్,ఐలేష్ ఐలాపూర్,కిరోసెన్ హబీబ్,రంజీ,యలవర్తి మల్లేష్,సామ్రాట్,రఫీ,సుంకు స్వామి,బైకన్ నవీన్ యాదవ్,రమేష్,హన్మంతు,జనార్ధన్,మల్లేష్ తదితరులు.

# అంగరంగ వైభవంగా 11న జ్యోతిరావు పూలే జయంతి.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య):





గట్టుప్పల్ మండలం ఎల్మకన్య ,గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు గోస్కొండ వెంకటేష్, శుక్రవారం నాడు ఎల్బీనగర్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతిపిత జ్యోతిరావు పూలే ఒక బారతీయ సామాజిక సంస్కర్త ,సామాజిక జ్ఞానోదయం కలిగించిన వ్యక్తి విప్లవాత్మక కార్యకర్త ఆయన 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని పూణే లో జన్మించారు. పూలే దంపతులు మహిళలు మరియు దళితుల అభ్యున్నతి కోసం , పాట పాడిన ప్రముఖులు పూలే గురించి కొన్ని ముఖ్యమైన విషయాలు తెలుసుకుందాం ,జాతిపిత జ్యోతిరావు పూలే విద్యకు సహకారం పూలే భార్య సావిత్రిబాయి 1848లో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించి మహిళలకు విద్యను అందించడానికి కృషి చేసింది .సమాజంలో ప్రబలంగా ఉన్న మూఢనమ్మకాలను మరియు కుల వ్యవస్థ నిర్మూలించడం లక్ష్యంగా 1873లో పూలే సత్యశోధక్ సమాజ్ అనే సంస్థను స్థాపించారు. మహిళా హక్కులు పూలే దంపతులు మహిళ హక్కుల కోసం పనిచేశారు, బాల్యవివాహాలను వ్యతిరేకించారు. దళితుల అభ్యున్నతి పూజ చేసి వారికి విద్యను ,అనేక పుస్తకాలు ప్రధానమైనవి గులాంగిరి, సత్యశోధక్, సమాజ్, అంటరాని వారి పరిస్థితి మొదలగు పుస్తకాలను రాశాడు అందుకే ఆయనను జాతిపిత అని జ్యోతిరావు పూలే మహాత్మ బిరుదుతో సత్కరించారు. మహాత్మ బిరుదు: 1888లో ముంబైలో జరిగిన భారీసమావేశంలో ఆయనకు మహాత్మ బిరుదు లభించింది. బ్రిటిష్ ప్రభుత్వం గౌరవం ,సావిత్రిబాయి పూలేను 1883లో బ్రిటిష్ ప్రభుత్వం మహిళా విద్యకు మార్గదర్శకు రాలిగా సత్కరించింది .జ్యోతిరావు పూలే 1890 నవంబర్ 28న, మరణించారు. కానీ ఆయన రచనలు మరియు ఆలోచనలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని గోస్కొండ వెంకటేష్ తెలిపారు.



## హనుమాన్ దీక్షపరులకు త్రాగునీరు,అరటి పండ్లు పంపిణీ

ప్రజా గొంతుక /మల్యాల

మల్యాల మండలం ముత్యంపేట, కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి చిన్న జయంతి కి భక్తి శ్రద్దలతో స్వామివారి దర్శనానికి గ్రామం నుండి నడుచుకుంటూ వెళ్లే వారి కోసం గ్రామంలోని భక్తుడు గుండోజి చంద్రశేఖర్ మాలదారులకు త్రాగు నీరు, అరటి పండ్లు పంపిణీ చేసి భక్తిని చాటుకున్నాడు. ఈ కార్యక్రమం లో మల్లేశం, మధుసూదన్ రెడ్డి,గంగాధర్, చారి,శ్రీనివాస్, శ్రీధర్,రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు చేరుకుంటున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, ఆన్లైన్ చేస్తూ పుస్తకాల పంపిణీ పారదర్శకంగా సాగించాలి డీఈఓ రమేష్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ బ్యూరో :-



2025-26 విద్యా సంవత్సరం ఆరంభంలోనే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సకాలంలో ఉచిత పాఠ్యపుస్తకాలు అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని,అందుకు అనుగుణంగా ప్రస్తుత వేసవిలోనే పాఠ్యపుస్తకాల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు.శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లాకు పాఠ్యపుస్తకాలు చేరుకుంటున్నాయని, నాగర్ కర్నూల్ పట్టణంలోని టెస్ట్ బుక్స్ గోదాముని జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులుతో కలిసి డిఈఓ రమేష్ కుమార్ సందర్శించి, పాఠ్యపుస్తకాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, ఆదర్శ పాఠశాలలు, గురుకులాలు, కేజీబీవీలు కలుపుకొని జిల్లాలో మొత్తం 939 పాఠశాలల్లో ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు 72,641 ముది విద్యార్థులకు సుమారు 6 లక్షల వరకు ఉచిత పాఠ్యపుస్తకాలు అవసరమవుతాయని డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. జిల్లాకు పుస్తకాల రాక ప్రారంభమైందని ఇప్పటివరకు 35,710 వివిధ తరగతుల మధ్య మాల పాఠ్యపుస్తకాలు చేరుకున్నాయని, వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించేలా ప్రణాళిక రూపొందించుకున్నారు. మే నెలలో జిల్లాకు పూర్తిస్థాయిలో పుస్తకాలు వస్తాయని, ఇక్కడి నుంచి మండలాలకు, మండలాల నుంచి పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తామని చెప్పారు. కొత్త విద్యాసంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన ఉచితపాఠ్యపుస్తకాలు అందజేస్తామని డిఇఓ తెలిపారు.పుస్తకాల జాబితా ఎన్ని వచ్చాయి, ఎన్ని పంపిణీ చేశారు.ఏ పాఠశాలకు ఎన్ని వెళ్లాయి తదితర వివరాలన్నీ ఆన్లైన్ చేస్తూ అంతా పారదర్శకంగా సాగించాలని డిఇఓ రమేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఎన్ని పుస్తకాలు అవసరమో అవన్నీ పాఠశాలలు తెరవడానికి ముందే మండల కేంద్రాలకు చేర్చుతామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖపై ప్రత్యేక దృష్టి పెట్టిందని,ప్రభుత్వ పాఠశాలలను బలోపేతానికి తీవ్ర కృషి చేస్తోందని, వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి పాఠ్య పుస్తకాలన్నీ పంపిణీ చేయాలని ప్రణాళిక రూపొందించిందని, వేసవి సెలవులకు ముందే ఈ ఉచిత పాఠ్య పుస్తకాలను పాఠశాలలకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు,వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ వద్దు గ్రామ పంచాయతీలు ముద్దు,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరు ఏప్రిల్ 11,



జిన్నారం బి ఆర్ స్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా అంబేద్కర్ విగ్రహం కు, ఎం ఆర్ ఓ కి,మరియు ఎంపీడీఓ కి వినతిపత్రం అందజేసినా బి ఆర్ స్ పార్టీ నాయకులు,ముఖ్య అతిగా విచ్చేసిన పఠాన్ చెరువు బి ఆర్ స్ పార్టీ ఇంచార్జి ఆధార్శ్ రెడ్డి , కోలన్ బల్ రెడ్డి , కార్పెంటర్ మెట్టు కుమార్ యాదవ్ ,జిన్నారం వెంకటేష్ గౌడ్, ఈ రోజు జిన్నారం మండలం కేంద్రం లో జిన్నారం మండలం 10 గ్రామలను మునిసిపల్లో చేర్చవద్దు అని బి ఆర్ స్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం కి, ఎం ఆర్ ఓ కి మరియు ఎంపీడీఓ కి వినతిపత్రం ఇచ్చి ఎంపీడీఓ ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ఈ నిర్ణయం ను వెంటనే ఆపివేయాలి అని రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేయడం జరిగింది లేని యడల తీవ్ర పరిణామాలు ఉంటాయి అని ఎచరించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిగా పఠాన్ చెరువు నియోజకవర్గం ఇంచార్జి ఆధార్శ్ రెడ్డి , జిన్నారం వెంకటేష్ గౌడ్ , మెట్టు కుమార్ యాదవ్ , కోలన్ బల్ రెడ్డి , మాణిక్ యాదవ్ , జిన్నారం బి ఆర్ పార్టీ అధ్యక్షులు రాజేష్, జిన్నారం తాజా మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు శివ రాజ్, ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, కృష్ణ, జనార్దన్, కదిర్, వెంకటయ్య, బి ఆర్ స్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్, వెంకటేష్, రాజేష్ రెడ్డి, మహేష్, శ్రీనివాస్ యాదవ్, రాము, దేవందర్, నారాయణ అను బంధం సంగళ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, రామకృష్ణ,ఆంజనేయులు, కదిర్, నాయకులు మంద రమేష్, శ్రీకాంత్ గౌడ్, అంజి గౌడ్, పరమేష్ రెడ్డి, శాంతవర్మ రెడ్డి, సింహ రెడ్డి, మహేష్ యాదవ్, నాగరాజు, రవి,గోవర్ధన్ రెడ్డి, నర్సారెడ్డి, మహేందర్ రెడ్డి, మహేష్,బాలరాజ్, ఇదిగాని మల్లేష్, నిఖిల్ గౌడ్, వికాస్, శ్రీధర్ రెడ్డి,మల్లేశం, రాజు, శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, పోచయ్య యాదవ్, రైని శ్రీను, గణేష్, బాలేష్, నవీన్, కృష్ణ, సుభాష్, కృష్ణ, రమేష్, వెంకటేష్, శ్రీహరి మరియు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# సామాజిక సంస్కరణ మరియు సమానత్వానికి మార్గదర్శి

మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 11 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




మహాత్మ జ్యోతిరావు పూలే 198 జన్మదిన సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఆర్ సి ఓ కే క్లబ్ నందు ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో ముఖ్య అతథిగా పాల్గొన్న ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి వేడుకలను ప్రారంభించారు. అనంతరం మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళు లర్పించారు.అందరికీ మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం బిసి %ఒ% ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ లైసన్ ఆఫీసర్, అసోసియేషన్ సభ్యులు పెద్ద మొత్తంలో హాజరైన మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలతో అలంకరించారు.ఈ వేడుకల్లో జనరల్ మేనేజర్ మాట్లాడుతూ... వక్తలను ప్రసంశించడం జరిగింది. బిసి %ఒ% ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటుకు కృషి చేసిన సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ, అసోసియేషన్ ను ఏర్పాటు చేసుకొనుటకు అనుమతి ఇచ్చిన సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం (ఐఆర్ఎస్) కి కృతజ్ఞతలు తెలియజేసారు.జ్యోతిరావు పూలే (1827-1890) ఒక భారతీయ సామాజిక సంస్కర్త, విద్యావేత్త మరియు కార్యకర్త. అణగారిన వర్గాల కోసం పోరాడారని మరియు కుల వివక్ష, లింగ అసమానతలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారని, పూలే గారు మహిళల విద్యను ప్రోత్సహించడంలో మరియు సామాజిక సమానత్వం కోసం సత్యశోధక్ సమాజ్ను స్థాపించడంలో బాగా గుర్తుండిపోతారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు బిసి %ఒ% ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ లైసన్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, బిసి %ఒ% ఓబిసి అసోసియేషన్ బ్రాంచ్ సెక్రటరీ సకినాల సమ్మయ్య, ఏరియా సెక్రెటరీ వై.రవి, కొత్తగూడెం ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ ఏఐటీయూసీ జే.గట్టయ్య, వైస్ ప్రెసిడెంట్ ఐఎన్టియూసి, ఎండి.రజాక్, కొత్తగూడెం ఏరియా సిఎంఓఏఐ జనరల్ సెక్రెటరీ ఏ. ఉపేందర్, ఎస్ ఓ టు జిఎం జీవి కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సి.హెచ్. రామకృష్ణ,ఎజిఎం (ఫైనాన్స్) కే. హన సమలత, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, డిజిఎం(పర్సనల్) బి. శివ కేశవ రావు, డిజిఎం(ఐఈ) ఎన్.యోహాన్, ఐటీ మేనేజర్ కే. శేషశ్రీ, ఇతర అధికారులు మరియు అసోసియేషన్ సభ్యులు, ఉద్యోగులు, కార్మిక నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# పోషణ పక్షంకార్యక్రమం

పవనం పల్లి గ్రామ అంగన్వాడి సెంటర్లో. బాలింతలు గర్భిణీ స్త్రీలకు రక్తహీనత పై అవగాహన, పరిశుభ్రత పై అవగాహన,

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 (ప్రజా గొంతుక ):

జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండల పరిధిలోని పవనంపల్లి గ్రామంలో నేడు అంగన్వాడి సెంటర్లో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా.. బాలింతలు మరియు గర్భిణీ స్త్రీలు కు రక్తహీనత పై అవగాహన కల్పిస్తూపోషక పదార్థాలు తీసుకోవాల్సిందే అన్నారు. గుడ్లు,పండ్లు,పాలు,ఆకుకూరలు,ఇలాంటివి గర్భిణీ స్త్రీలు బాలింతలు తప్పనిసరి తీసుకోవాలని అన్నారు. ఇవన్నీ మనము తీసుకున్నప్పుడే శక్తి వస్తుంది అలాగే మన పని మనం చేసుకోగలము అన్నారు. తదుపరి మన చుట్టూ పక్కల మన ఇంట్లో పాఠశాలలో పరిసరాలు పరిశుభ్రత ఉన్నప్పుడే మనమంతా ఆరోగ్యంగా ఉన్నట్టు అన్నారు పరిశుభ్రత అనేది ప్రతి పని మీరు చేస్తున్నప్పుడు అలాగే నీ కాల కృత్యాలు చేతులు కాళ్లు మొఖము సబ్బుతో కడిగి ఆహారం సేకరించాలి, ఇవన్నీ పాటించినప్పుడే ఆరోగ్యమే మహాభాగ్యం... ఈ భాగ్యం బాగా ఉంటేనే ప్రపంచమే బాగా ఉన్నట్టు అని సహా వివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ నరసమ్మ,ఈ స్కూల్ హెచ్ఎంభాస్కర్,బాలింతలు,గర్భిణీస్త్రీలు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో మండల కన్వీనర్ దొడ్డి తాతారావు అధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన చర్ల బిఆర్ఎస్ మండల కమిటీ ఈ సందర్భంగా దొడ్డి తాతారావు మాట్లాడుతూ సమాజంలో అణగారినవర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది, మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులుఅర్పిస్తున్నాము.అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోదండరామయ్య పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# .ధరూర్ ఎమ్మార్వో విజయ భూపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినా ..

-యువజన కాంగ్రెస్ గద్వాల జిల్లా జనరల్ సెక్రటరీ కె.యం.ఆర్.యేసు,

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్11( ప్రజా గొంతుక ):





యువజన కాంగ్రెస్ గద్వాల మండల అధ్యక్షులు కోళ్ల నర్సింహులు, మల్దకల్ మండల్ వైస్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్ ర్యాలంపాడు మారెన్న తో కలిసి యువజన కాంగ్రెస్ నాయకులుగెలిచి న సందర్భంగా... ధరూర్ ఎమ్మార్వో తో ఆశీర్వాదం తీసుకుని, ఆయన భవిష్యత్తులోఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని మనసారా కోరారు.

# మాధగోని లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మునుగోడు నియోజకవర్గం రతి పల్లి,గ్రామంలో నమస్తే తెలంగాణ రిపోర్టర్ మాధవని భిక్షంగాడు ఎస్ ఎస్ ఆర్ విధాన సంస్థల అధినేత మాధగోలు మారే గౌడ్ గార్ల తల్లి మాధవరెడ్డి లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం రోజు ప్రతి పెల్లి గ్రామంలో మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్, రెడ్డి పాల్వాయి స్రవంతి మేడం మాధగోని లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మందుల సత్యం మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్ , ఊకోండి మాజీ ఎంపీటీసీ లు పోలగొని సైదులు, ఈద శరత్ ,బాబు, లింగస్వామి ,బి శంకర్ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమ పార్టీకి 25ఏళ్ళు పూర్తి - మాజీ శాసన సభ సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 11 ఏప్రిల్ 2025.







బిఆర్ఎస్ రజితోత్సవ సభ నిర్వహణ లో భాగంగా , మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి , నర్సంపేట ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా,కేసీఆర్ పదేళ్ల పాలనలో స్వర్ణయుగం గా సాగిందని,తెలంగాణా ప్రజల గుండెల్లో కేసీఆర్ వున్నాడని,భవిష్యత్ బిఆర్ఎస్ పార్టీదే నని,బిఆర్ఎస్ రజతోత్సవ సభ సంబురాలు అంబారాన్నిఅంటాలని, బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని,నర్సంపేట నియోజకవర్గ%శీ% నుండి 25,000 మంది కార్యకర్తలు తరలి రావాలని,బిఆర్ఎస్ నాయకులతో కలసి రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ లో అన్నీ మండలాల భాద్యులకి బాధ్యతలు అప్పగించారు.ప్రపంచ చరిత్రలో నిలిచిపోయే సభలు నిర్వహించిన సత్తా బిఆర్ఎస్ పార్టీదేనని, ఈరోజు నుండి గ్రామాల పరిధిలో ఉంటూ ప్రతీ గ్రామానికీ వెళ్ళి కార్యకర్తల సమావేశం నిర్వహించి, అక్కడ అందుబాటులో ఉండే వాహనాలు సభకి వచ్చే పార్టీ శ్రేణుల సంఖ్యను అంచనా వేసుకుని, వారిని సమన్వయం చేసుకొనుట కొరకై సమావేశాన్ని నిర్వహించుకోవడం జరిగింది.మండలాల, గ్రామాల పరిధిలో చర్చలు మొదలు పెట్టాలని, గ్రామాలలో మన పార్టీ కార్యకర్తలు చాలా ఉత్సాహంతో ఉన్నారని, కెసిఆర్ ను చూడాలని సభకు రావాలని కార్యకర్తల నుండి ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన లభిస్తుందని, కావున వారికి అనుగుణంగా మన ఏర్పాట్లు గ్రామస్థాయిలో జరగాలని కోరినారు. ఆనాడు ఎన్నికల్లో మనకోసం కష్టపడి ఇబ్బందులు పడిన,దెబ్బతిన్న , పార్టీకోసం కష్టపడిన వాళ్ళను వారి అవకాశాలు వచ్చినటువంటి వాళ్ళను, రిజర్వేషన్లు కలిసి వచ్చేటువంటి వాళ్ళను, ఖచ్చితంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ నియోజకవర్గ%శీ%ల్లో మెజారిటీ స్థానాలను గెలిపించే బాధ్యత నాది... అని అన్నారు. మన వృత్తి ప్రజాసేవ, రాజకీయం, వేరే పనులు ఏమీ లేవు ఓడిన గెలిచిన ప్రజల మధ్యలోని బ్రతికే వాడే నాయకుడు అవుతాడని ,ఆనాడు ఎలా ఉన్నానో ఇప్పుడు కూడా అలాగే ఉంటానని మీ అందరికీ అందుబాటులో ఉంటానని వాగ్దానం చేశారు.ఏప్రిల్ 27 సభ ను విజయవంతం చేసి ఉమ్మడి వరంగల్ జిల్లాలో నర్సంపేట నియోజకవర్గం నుండి 25,000 మంది కార్యకర్తలు ఒక్కరూ తక్కువ కాకుండా తరలి రావాలని కేసీఆర్ గారి దగ్గర మన నర్సంపేట పౌరుషం చూపించాలని, మీ అందరికీ చేతులు జోడించి నమస్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, అన్ని మండల పార్టీ అధ్యక్షులు, పి ఎ సి ఎస్ చైర్మన్ లు , మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, నియోజకవర్గ నాయకులు, క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా లిమ్స్ డాక్టర్ నితీష్ రెడ్డి, జన్మదిన వేడుకలు

ముఖ్య అతిథిగా లిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా. రామ్ రాజ్డాక్టర్ నితీష్ రెడ్డి సేవా దృక్పథం అభినందనీయం డా. రామ్ రాజ్ ప్రజా గొంతుక/శంషాబాద్




రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీలోని లిమ్స్ హాస్పిటల్లో శుక్రవారం ఉదయం డాక్టర్ నితీష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించబడాయి. వైద్యునిగా సేవలందిస్తున్న ఆయనకు సిబ్బంది, సహచర డాక్టర్లు, స్నేహితులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన లిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా. రామ్ రాజ్ మాట్లాడుతూ %-% "డాక్టర్ నితీష్ రెడ్డి సేవా దృక్పథం అభినందనీయం. రోగుల పట్ల మానవతా భావనతో సేవలందిస్తున్న ఆయన, హాస్పిటల్కు ఒక విలువైన ఆస్తిగా నిలుస్తున్నారు. ఆయనకు సాల్వా తో భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షిస్తున్నాం" అని అన్నారు.జన్మదిన వేడుకలో డాక్టర్ గోవర్ధన్, డాక్టర్ స్మిత, డాక్టర్ శ్వేతా, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ అనిల్ తదితరులు పాల్గొని పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నర్సులు, పరామర్శ సిబ్బంది, ఇతర హాస్పిటల్ ఉద్యోగులు కూడా కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యారు.

# కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా పూలే జయంతి ఉత్సవాలు

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్



ఈ సందర్భంగా తెలంగాణజన సమితి జిల్లాఅధ్యక్షుడు కుంభాల లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూజ్యోతిరావు పూలే 1827 లో పూణేలోని మాలి కుటుంబంలో జన్మించాడుజ్యోతిరావు పూలే సంఘసంస్కర్త ఆలోచనపరుడు సామాజిక కార్య కర్త బడుగు బలహీన వర్గాల అభ్యుదయం కోసం ఎంతో పోరాడిన వ్యక్తి జ్యోతిరావు పూలే సత్యశోధక్ సమాజ్ నీ 1873లో స్థాపించాడు ఈ సమాజం యొక్క ప్రాథమిక ఉద్ఘటన సత్య అన్వేషణ సత్య శోధక్ సమాజ్ కుల సమానత్వాన్ని ప్రచారం చేసింది సామాజిక న్యాయం అట్టడుగు ప్రజల మానవ హక్కులను కాపాడేందుకు అంకితం చేయబడిందిజ్యోతిరావు పూలే అంటరానితనం నిర్మూలించడానికి మహిళ అభ్యున్నతికి కృషి చేశాడుజ్యోతిరావు పూలే బలహీన వర్గాల స్త్రీల పట్ల చూపుతున్న వివక్షతకు మరియు కార్మికుల కష్టాలకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగించాడు సమాజం పురోగించాలంటే మహిళలులు విద్యావంతులు కావాలని అనేవాడు ఇలా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ పూణేలో మహిళల కోసం మొట్టమొదటి విద్యాలయం ప్రారంభించి అందులో వితంతు మహిళలకు ప్రత్యేక వసతులు కల్పించి విద్యను అందించాడు ప్రతి ఇంట్లో మహిళలు చదువుకుంటే కుటుంబంతోపాటు దేశం కూడా అభివృద్ధి చెందుతుందని గట్టిగా విశ్వసించే వ్యక్తి తన భార్య అయిన సావిత్రిబాయి పూలే గారికి విద్యను నేర్పించి భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దిన ఘనత ఆయనదిజ్యోతిరావు పూలే దంపతులు వివక్షకు గురైన మహిళలను బాల్య వితంతువులను చేరదీసి వాళ్లకు విద్యాబుద్ధులు నేర్పిన మహెూన్నత వ్యక్తులు ఇప్పుడు మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నారంటే పూలే దంపతుల స్ఫూర్తికేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఆయన ఆలోచన విధానాన్ని అమలు అయ్యే విధంగా చూడాలని ఈ సందర్భంగా కోరడం జరిగిందిఈ కార్యక్రమంలో పుల్ సింగ్ నాగరాజు వినోద్ మొదలగు వారు పాల్గొన్నారు

# అంధకార సమాజానికి వెలుగుని చూపిన సామాజిక వేత్త మహాత్మ జ్యోతిరావు పూలే - జన్ను రమేష్ .

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 11 ఏప్రిల్ 2025.



చెన్నారావుపేట మండల కేంద్రం లోని , జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో నేడు మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి కార్యక్రమాన్ని ,సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో, చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్ నిర్వహించడం జరిగింది .అనంతరం సిపిఎం పార్టీ నాయకులు జన్ను రమేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడి, సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తిగా నిలిచిన మహానేత మహాత్మ జ్యోతిరావు పూలే కృషిని పొగిడారు. 1947వ సంవత్సరంలో దేశంలో అక్షరాస్యత 11 శాతం మాత్రమేనని , సమాజంలో సుమారు నూటికి 89% మందిని చదువుకు దూరం పెట్టడం జరిగిందని, ఇలా చదువుకు దూరం చేయబడిన వారిలో అత్యధికంగా దళిత బహుజన కులాలకు సంబంధించిన వారే ఉండేవారని,దళిత బహుజన కులాల ప్రజలను, స్త్రీలను చదువుకు దూరంగా ఉంచేందుకు అత్యంత తీవ్రమైన ఆకాంక్షలను శతాబ్దాల పాటు కొనసాగించారని, మహాత్మ జ్యోతిరావు పూలే ఉపాధ్యాయుడిగా, సామాజికవేత్తగా , సంఘ సేవకుడిగా , విద్యాసంస్థలను స్థాపించి భవిష్యత్తు తరానికి ఆదర్శంగా నిలిచారని పొగిడినారు. ఇలాంటి మహనీయుల జయంతులు వర్ధంతులు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ దేవి, శిరీష , కవిత, రేణుక, రాధిక, సృజన మరియు విద్యార్థి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# జ్యోతిబాపూలే సేవలు సమాజానికి మార్గదర్శకం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- జ్యోతిబాపూలే సేవలు సమాజానికి మార్గదర్శకం, జ్యోతిబాపూలే జీవితం అందరికీ ఆదర్శం,అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు,జ్యోతిబాపూలే చిత్రపటాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ నివాళుర్పించారు.శుక్రవారం జ్యోతిబాపూలే 199వ జయంతిని పురస్కరించుకొని అచ్చంపేటలో వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ మాట్లాడుతూ దేశంలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిబాపూలే అని కొనియాడారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడడమే కాకుండా, సంఘసంస్కర్తగా సేవలందించారని తెలిపారు. సత్యమేవ జయతే నినాదంతో సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడిన మహనీయుడు మహాత్మ జ్యోతి రావ్ పూలే అన్నారు. వారి త్యాగాల ఫలితంగానే సమాజంలో నేడు అనేక మార్పులు వచ్చాయని , మహాత్మ జ్యోతిబాపూలే ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జ్యోతి బాపూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని, ఆడపిల్లలు చదువుకోవాలని, చదువు వల్లనే ఈ సమాజం లో ఆడపిల్లలకు భరోసా ఉంటుందని భావించి ఆ రోజుల్లోనే స్త్రీ విద్య కొరకు విశేష సేవలు అందించారన్నారు. జ్యోతి బాపూలే తన భార్యను మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా తయారుచేసి మహిళా విద్యకు పాటు పడారని ఆమె అన్నారు. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ఆయన చేపట్టిన సంస్కరణలు ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు. కుల వివక్ష, లింగ వివక్ష లేకుండా ప్రస్తుతం అందరి జీవనం కొనసాగుతోందని వారు చూపిన దారిలో నడుచుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వ్యక్తిగత జీవితాలను సమాజం కోసం త్యాగం చేసి నలుగురికి ఉపయోగపడే విధంగా మంచి పనులు చేసిన ప్రతి ఒక్కరు మహనీయులుగా కీర్తించబడుతున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ అన్నారు. సుమారు 200 వందల సంవత్సరాలకు పూర్వం సమాజంలో అంటరానితనం, అవిద్య వంటి ఎన్నో సాంఘిక దురాచారాలను అప్పట్లోనే ఎదుర్కొని విద్య కోసం, ప్రత్యేకించి మహిళా విద్య, అంటరానితనాన్ని రూపుమాపేందుకు కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాల్సిన అవసరం ఉందని ,మహాత్ముల జీవిత చరిత్రలను తెలుసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, ఇతర అధికారులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహ, నామకరణ డోలారోహణ వేడుకలలో...

పాల్గొన్న బండ్ల సాయి సాకేత్ రెడ్డి గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 ( ప్రజా గొంతుక ):

గద్వాల నియోజకవర్గం కేటిదొడ్డి మండలం పాగుంట పాతపాలెం గద్వాల పట్టణం ఎస్ వి ఎస్ బంకెట్ హల్ జరిగిన నామకరణ డోలారోహణ వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులకు అక్షంతలు వేసి శుభాకాంక్షలు తెలియజేసిన గద్వాల శాసన సభ్యులు బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ వెంట పిఎసిఎస్ ఛైర్మెన్ సుభాన్, మాజీ ఎంపీటీసీ క్రిష్ణ, పాతపాలెం యాంకన్న గౌడ్, మన్నాపురం మహబూబ్, పాగుంట నవీన్ కుమార్ రెడ్డి,యం ర్ యఫ్ వెంకటేష్,ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డి మున్సిపల్ ఆవరణలో ఘనంగా పూలే జయింతి ఉత్సవాలు.

కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి జిల్లా.శుక్రవారం



శ్రీ మహాత్మ జ్యోతి భాయ్ పూలే 198 జయంతి ఉత్సవము స్థానిక మున్సిపల్ ఆవరణలో ఘనంగా నిర్వహించడం జరిగింది మొదట గౌరవ అడిషనల్ కలెక్టరు శ( రెవిన్యూ ) శ్రీ విక్టర్ గారు , జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి గారు, స్థానిక రెవిన్యూ డివిజనల్ అధికారిని శ్రీమతి వీణ గారు, మరియు వివిధ సంఘాల నాయకులు జ్యోతి భాయ్ పూలే మరియు సావిత్రి భాయ్ పూలే విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. తదనంతరం జ్యోతి భాయ్ పూలే చిత్ర పటానికి పూల మాల వేసి , జ్యోతి ప్రజ్వలనతో సమావేశం ప్రారంభించబడినది . సమావేశంలో వివిధ సంఘాల నాయకులు జ్యోతి భాయ్ పూలే జీవిత చరిత్ర ను వారి సందేశాలను తెలియ చేయడం జరిగినది. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ , మహాత్మ జ్యోతి భాయ్ పూలే గారు బడుగు బలహీన వర్గాలను చైతన్యం పరిచి, స్త్రీ విద్య కోసం పాటుపడిన గొప్ప సంఘ సంస్కర్త అని కోని యాడారు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మహాత్మ జ్యోతి భాయ్ పూలే గారికి భారత రత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం గౌరవ అడిషనల్ కలెక్టర్ శ్రీ విక్టర్ గారు మాట్లాడుతూ. జ్యోతి భాయ్ పూలే గారు సత్య శోదక్ సమాజాన్ని ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాలను చైతన్యం చేయడం జరిగినది చెప్పారు. అలాగే "గులాం గిరి",అనే రచనలతో అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని తెలియ చేసారు. మహాత్మ జ్యోతి భాయ్ పూలే గారు మరియు సావిత్రి భాయ్ పూలే గారు స్త్రీ విద్య కి ఎన్నో పాఠశాలలు ఏర్పాటు చేశారని.మరియు వితంతువులకు ప్రత్యేక ఆశ్రమాలు ఏర్పాటు చేసిన సామాజిక వేత్త మరియు సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ( రెవెన్యూ) విక్టర్ గారు , జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి గారు, రెవెన్యూ డివిజనల్ అధికారిని వీణ గారు , వివిధ సంఘాల నాయకులు క్యాతం సిద్దిరాములు గారు కొత్తపల్లి మల్లయ్య గారు ,%ఝుజూఖ% శివరాములు గారు, ఆకుల బాబు గారు, నీల నాగరాజు గారు, బత్తిని నాగభూషణం గారు, మహేశ్ గౌడ్ గారు, చింతల శంకర్ గారు, రాజయ్య గారు, %జు౦ ఒ౨ ఎశీతీజూశీతీఖఅశీఅ ఆతీఅ% దయానంద్ %స్త్రుతీబ, ఎచీ+టా౦%' అధ్యక్షులు నరాల వెంకట రెడ్డి గారు, %ఎజూశీ% రాజారాం గారు, తదితరులు పాల్గొన్నారు. మరియు హాస్టల్ ఆఫీస్ ర్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాధగోని లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ)



మునుగోడు నియోజకవర్గం రత్తిపల్లి గ్రామంలో నమస్తే తెలంగాణ రిపోర్టర్ మాధగోని భిక్షంగౌడ ఎస్ ఎస్ ఆర్ విద్యాసంస్థల అధినేత మాధగోని మారయ్య గౌడ్ ,గారి తల్లి మాధగోని లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం రతి పల్లి గ్రామంలో మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ,పాల్వాయి స్రవంతి మేడం ,మాధ గోని లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,( %దీతీం%) మండల పార్టీ అధ్యక్షులు మందుల సత్యం మండల ప్రధాన కార్యదర్శి పగ్గిళ్ల సతీష్ ,ఊకొండి మాజీ ఎంపీటీసీలు పోలగోని సైదులు, ఈద శరత్ బాబు, లింగస్వామి ,బి శంకర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# నవతరం ఆధ్వర్యం లో జ్యోతిరావుపూలే జయంతి కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

ఎర్రుపాలెం గాంధీ సెంటర్ నందు నవతరం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో నవతరం గౌరవ అధ్యక్షులు దోమందుల సామేలు అధ్యక్షులు కోటా లోకేష్ కార్యదర్శి మేకల రమేష్ ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు నక్కర్ని ముత్యాల రావు పల్లె కంటి సుధీర్ ముల్లంగి లాజరు మరియు నూతక్కి నరసింహారావు దేవరకొండ కోటేశ్వరావు గరికపాటి పురుషోత్తం కన్న రామకృష్ణ మిరియాల నాగేశ్వరరావు సుభాని శంకర్రావు రంగా తదితరులు పాల్గొన్నారు

# అచ్చంపేటలో మాల వారియర్స్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని అచ్చంపేట ఎన్టీఆర్ స్టేడియంలో మాల వారియర్స్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఏప్రిల్ 14వ తేదీన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం ఉంటుందని మాల ఉద్యోగుల సంఘం డివిజన్ నాయకులు కే.ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం అచ్చంపేట ఎన్టీఆర్ స్టేడియంలో క్రికెట్ టోర్నమెంట్ దళిత సంఘాల నేతలు వివిధ రాజకీయ పార్టీ నేతలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నేత కుంద మల్లికార్జున్,జనార్దన్, సైదులు, బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్, శ్రీనివాసులు,విష్ణు, ప్రభాకర్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించాలి

తీన్మార్ మల్లన్న టీ మండల అధ్యక్షుడు జై

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఏప్రిల్ 11 :



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని చుట్టుపక్కల గ్రామాలలో మొన్న రాత్రి గాలి బీభత్సానికి మొక్కజొన్న పంటలు పూర్తిగా నేలమట్టం అయిపోయింది రైతులు తీవ్రంగా నష్టపోయినందున అధికారులు స్పందించి రైతులకు నష్టపరిహారం చెల్లించేలా తగు చర్యలు చేపట్టాలని తీన్మార్ మల్లన్న టీం మండల అధ్యక్షుడు జై అధికారులను కోరారు.

# గట్టుప్పల్ :బిజెపి మండల క్రియాశీల సమ్మేళనం.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



గట్టుపల్ మండలం ఎల్మకన్న గ్రామంలో బిజెపి మండల క్రియాశీల సభ్యుల సమ్మేళనం ఆధ్వర్యంలో జిల్లా బిజెపి కార్యదర్శి సిలివేరు దుర్గయ్య ,జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు కప్పు దుర్గయ్యలు మాట్లాడుతూ జాతీయ పార్టీ ఆదేశించిన అంశాలపై తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలందరికీ ఉచిత రేషన్ సన్న బియ్యం ఇచ్చేది నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి సత్తా చాటాలని దీనికోసం పార్టీ కార్యకర్తలు శక్తికి మించి పనిచేయాలని జాతీయ పార్టీ ఆదేశించిన అంశాలను చర్చించారు. ఈనెల 11 , 12న, గౌచలో అభియాన్ ,బస్తీ చలో అభియాన్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రావుల ఎల్లప్ప, ఎల్మకన్న గ్రామ బూత్ అధ్యక్షులు నాగరాజు ,లోకేష్ బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ క్రియాశీలక సభ్యులు సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



అచ్చంపేటలో భారతీయ జనతా పార్టీ క్రియాశీలక సభ్యులు,బూత్ అధ్యక్షుల సమావేశం మండల అధ్యక్షుడు వరికుప్పల ఆంజనేయులు అధ్యక్షతన అచ్చంపేటలో సమావేశం జరిగింది.రాబోయే కాలంలో బిజెపి దే పై చేయి అని స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టిగా పోటీ చేయాలని ఎక్కువ సీట్లు గెలవాలని ప్రతి ఒక్క సభ్యుడు కూడా భారతీయ జనతా పార్టీని ప్రజలకు మరింత దగ్గరగా తీసుకెళ్లాలని చర్చించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు బాలాజీ,రేణయ్య,రాష్ట్ర గిరిజన మోర్చా నాయకులు జె.గణేష్, రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు ఆర్.కమల,రాష్ట్ర మైనార్టీ కార్యవర్గ సభ్యుడు హమీద్, హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మండల కార్యదర్శి కె జ్యోతి,అచ్చంపేట సోషల్ మీడియా కన్వీనర్ జి.అనిల్ కుమార్, కె.రమేశ్,తిరుపతయ్య,భారత్ నాయక్, సతీష్,ఆంజనేయులు,హరికృష్ణ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పాపయ్య పేట గ్రామంలో చలివేంద్ర ప్రారంభోత్సవం.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 11 ఏప్రిల్ 2025.

చెన్నారావుపేట మండలం, పాపయ్య పేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు, గ్రామపంచాయతీ కార్యదర్శి రాజు చలివేంద్రం ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో శ్రీవాణి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేయడం జరిగింది.పాపయ్య పేట ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి నీటి సమస్యల గురించి తెలుసుకుని, సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. అధికారులు చొరవ తీసుకొని నీటి సమస్య లేకుండా పరిష్కారం చేయాలని గ్రామస్తులు కోరారు. ఈరోజు జరిగిన కార్యక్రమానికి ఎంపీడీవో , డి ఈ , ఏ ఈ, స్పెషల్ ఆఫీసర్లు ,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కంచ ప్రభాకర్. నెక్కొండ బ్లాక్ ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్ ,మాజీ వార్డ్ మెంబర్ మేడి సంతోష్, జిల్లా నాయకులు కన్నం సందీప్, ధన సింగ్, మాజీ వార్డ్ మెంబర్ చెన్నూరి స్వామి,కంచ అశోక్ మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ క్రియాశీలక సభ్యులు సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



అచ్చంపేటలో భారతీయ జనతా పార్టీ క్రియాశీలక సభ్యులు,బూత్ అధ్యక్షుల సమావేశం మండల అధ్యక్షుడు వరికుప్పల ఆంజనేయులు అధ్యక్షతన అచ్చంపేటలో సమావేశం జరిగింది.రాబోయే కాలంలో బిజెపి దే పై చేయి అని స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టిగా పోటీ చేయాలని ఎక్కువ సీట్లు గెలవాలని ప్రతి ఒక్క సభ్యుడు కూడా భారతీయ జనతా పార్టీని ప్రజలకు మరింత దగ్గరగా తీసుకెళ్లాలని చర్చించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు బాలాజీ,రేణయ్య,రాష్ట్ర గిరిజన మోర్చా నాయకులు జె.గణేష్, రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు ఆర్.కమల,రాష్ట్ర మైనార్టీ కార్యవర్గ సభ్యుడు హమీద్, హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మండల కార్యదర్శి కె జ్యోతి,అచ్చంపేట సోషల్ మీడియా కన్వీనర్ జి.అనిల్ కుమార్, కె.రమేశ్,తిరుపతయ్య,భారత్ నాయక్, సతీష్,ఆంజనేయులు,హరికృష్ణ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర చారిత్రాత్మకం

వలిగొండ ఏప్రిల్ 11 ప్రజా గొంతుక ప్రతినిధి



. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ జర్నలిస్టులు నినాదంతో రాష్ట్ర సాధన ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలను జర్నలిస్టులు సమన్వయం చేసి మీడియా ద్వారా తెలంగాణ ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకువెళ్లిన ఘనత తెలంగాణ జర్నలిస్టులది. అని టి యు జేపీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. నాడు తెలంగాణ కోసం జర్నలిస్టులు పోరు చేస్తే నేడు జర్నలిస్టులకు తెలంగాణ ఉద్యమకారులు అండగా నిలబడ్డారు అని.తెలంగాణ ఉద్యమకారుల జేపీసీ జర్నలిస్ట్ లను ఉద్యమకారులుగా గుర్తించాలనే ప్రతిపాదన న్యాయమైనదని ప్రభుత్వం వెంటనే జర్నలిస్టులను కూడా ఉద్యమకారులుగా గుర్తించి వారికి న్యాయం చేయాలని లేనిపక్షంలో టీ యు.జేపీసీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు. న్యాయం చేయాలని జర్నలిస్టులను కూడా ఉద్యమకారులుగా గుర్తించాలని.పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన డిమాండ్ చేశారు

ప్రజా గొంతుక
శనివారం12 ఏప్రిల్ 2025

# మహాత్మ జ్యోతిరావు పూలే కు భారతరత్న ఇవ్వాలి

ఎమ్మార్పీఎస్ నాయకులు ముక్కెర ముఖేష్ మాదిగ, తుడుం వెంకటేష్ మాదిగ
ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఏప్రిల్ 11 :



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి వేడుకలు సెంటర్ కూడలిలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల స్టీరింగ్ కమిటీ చైర్మన్ ముక్కెర ముఖేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తుడుం వెంకటేష్ మాదిగ మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే 1857 ఏప్రిల్ 11న ఆయన జననం భారతదేశ ప్రజలకు సంపన్న వర్గాలకు మేలు జరిగిందని తెలియజేస్తున్నాం చదువును బ్రాహ్మణుల చేతిలో ఉన్నప్పుడు బడిలోకి దళితులను రానివ్వకుండా అనేక ఇబ్బందులను గురి చేసినప్పుడు జ్యోతిరావు పూలే అన్ని వర్గాల ప్రజలకు విద్య అందించడంలో ముఖ్య భూమిక పాత్ర పోషించడం జరిగిందని అనేక బడులు స్థాపించి అనేక మంది విద్యార్థులకు నైపుణ్యమైన విద్యను అందించడంలో స్త్రీల పైన జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను ఎండగడుతూ ఉద్యమ పోరాటం చేసిన వీరుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు కేంద్రం వెంటనే జ్యోతిరావు పూలే కు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు జ్యోతిరావు పూలే ప్రతి యువత వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అరికెళ్ల దేవయ్య మాదిగ, గజ్జి సదయ్య మాదిగ, పత్తిపాక బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు పసుల ప్రవీణ్, గజ్జి రమేష్, దళిత సంఘ నాయకులు మారపల్లి సుధాకర్,సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహఏర్పాటుకు స్థలంకెటాయించాలి

టిఆర్పిఎస్ మండల కమిటీ ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఏప్రిల్ 11 :



హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో పాత బస్ షెల్టర్ వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన చేయుటకు స్థలమును అనుమతించుట గూర్చి మండల పద్మశాలి సంఘం కోరుతూ శాయంపేట తహసీల్దార్ కు మరియు కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ డైరెక్టర్ బాసాని చంద్ర ప్రకాష్, టిఆర్పిఎస్ మండల అధ్యక్షులు సామల మధుసూదన్, మండల గౌరవ అధ్యక్షులు వావిలాల వేణుగోపాల ప్రసాద్ మరియు కందగట్ల ప్రకాష్, మండల ఉపాధ్యక్షులు. బాసని చంద్రమౌళి,%ఱ్రూా% మండల కార్యదర్శి. సామల రవీందర్ గౌరవ సలహాదారులు పల్నాటి జలంధర్, గుండా రమేష్ మరియు కార్యవర్గ సభ్యులు దాసి రమేష్ , బాసని రాజు, బూర పైడి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలకు శంషాబాద్ సిద్ధం

. ఏప్రిల్ 21, 22 తేదీలలో మహాసభలు ు విజయవంతం చేయాలని పిలుపు. భద్రతా లేకుండానే పనిచేస్తున్న లక్షలాది భవన కార్మికులు %-% పర్వతాలు
. కార్మికుల హక్కుల కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తాం %-% ఏఐటీయూసీ. శ్రమదోపిడీ, నిర్లక్ష్యంపై తీవ్రంగా మండిపడిన కార్మిక సంఘం నేతలు
. రాష్ట్ర స్థాయి మహాసభల పోస్టర్ల విడుదల చేసిన నేతలుకార్మికుల సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా చర్చలు %-% శంషాబాద్‌లో కీలక సభ

రంగారెడ్డి జిల్లా / ఏప్రిల్ 11/ప్రజా గొంతుక/శంషాబాద్:



తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఏప్రిల్ 21, 22 తేదీలలో శంషాబాద్ పట్టణంలోని ఎలైట్ హోటల్‌లో జరగనున్నాయి. ఈ మహాసభలను విజయవంతం చేయాలని ఆహ్వాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు పిలుపునిచ్చారు.శుక్రవారం నాడు శంషాబాద్‌లో మహాసభల పోస్టర్లను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. “భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులు ప్రాణభద్రతల లేకుండా బహుళ అంతస్తులలో పనిచేస్తున్నారు. వలస కార్మికులకు సురక్షిత పరికరాలు లేకుండా తక్కువ జీతాలతో శ్రమ దోపిడీ జరుగుతోంది. ప్రమాదాలు జరిగినపుడు కంపెనీలు బాధ్యత తీసుకోకుండా, నష్టపరిహారం ఇవ్వకుండా కార్మికులను వారి ప్రాంతాలకు తరలిస్తున్నాయి,” అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలో గతంలో కార్మికుల హక్కుల కోసం పోరాటాలు చేసి ఎక్స్ గ్రేషియా పొందించిన సందర్భాలను జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి గుర్తు చేశారు.రాష్ట్ర మహాసభల్లో భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్టు, రాష్ట్రవ్యాప్తంగా సమస్యలపై ఉద్యమాలు నిర్వహించనున్నట్టు భవన నిర్మాణ కార్మిక సంఘం నేత ప్రవీణ్ గౌడ్ తెలిపారు. ఈ మహాసభలను విజయవంతం చేయడానికి జిల్లాలోని కార్మికులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ఎస్. మల్లేష్, కన్యగారి నరసింహారెడ్డి, నర్రగిరి, సక్కురు నాయక్, అన్యపు ప్రభు, ఎండి షకీల్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జ్యోతిరావు పూలే 198 వ జయంతి

గండీడ్ ఏప్రిల్ 11 ప్రజా గొంతుక న్యూస్

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర అణగారిన వర్గాల ఆశాజ్యోతి సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు 198వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అంటూ నినాదాలు చేస్తూ ఘన నివాళులు అర్పించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య మరియు మండల అధ్యక్షుడు హస్నాబాద్ వెంకటయ్య మాట్లాడుతూ ఏప్రిల్ 11, 1827 సంవత్సరం మహారాష్ట్ర లో జన్మించిన జ్యోతిరావు పూలే భారతదేశంలో కుల వివక్షను నిర్మూలించాలని, మహిళ విద్య అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని అన్నారు ఆయన సేవలను గుర్తు చేసుకోన్నారు ఆయన తన జీవితాన్ని విద్యా మరియు అణగారిన వర్గాల అభ్యున్నతికి అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలన కోసం అంకితం చేశారని ఆయన భావితరాల అభివృద్ధి కోసం చూపిన మార్గాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని నాయకులు సూచించారు సమాజాన్ని పిడిస్తున్న చెడులపై పోరాటానికి ఆయన చేసిన కృషికి గుర్తింపుగా ఆయన 63 సంవత్సరాల వయసులో మహాత్మా అనే బిరుదును జ్యోతిరావు పూలే కు అందజేశారని వివరించారు ఆయనకు భారతరత్న అవార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని గుర్తు చేశారు.కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, మండల అధ్యక్షుడు హస్నాబాద్ వెంకటయ్య, కొండాపూర్ చెన్నయ్య, ఆశిరెడ్డి పల్లి చంద్రయ్య,శంకరమొల్ల ఆనంద్,ప్రకాష్, నరేష్, వెంకటేష్, భాస్కర్, పెంటయ్య, వెంకటయ్య,నర్సిములు శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం కరపత్రాలను ఆవిష్కరించిన జిల్లా గ్రంధాలయ చైర్మన్

సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

లింగాల మండల కేంద్రంలో ఈ నెల 20న నిర్వహించనున్న ఉచిత మెగా వైద్య శిబిరం కర పత్రాలను నాగర్ కర్నూల్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్ సమాచార హక్కు చట్టం రక్షణ సమితి సభ్యులుతో కలిసి శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగాల మండల పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. లింగాల మండల కేంద్రంలో ఈనెల 20వ తేదీన స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని ఈ అవకాశాన్ని మండల కేంద్ర ప్రజలు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ ఉచిత మెగా వైద్య శిబిరం జడ్చర్ల డాక్టర్ల వైద్య బృందం వారు అనుభవం కలిగిన డాక్టర్ల సలహా సూచనలు పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని వారు అన్నారు. ఉచిత వైద్య శిబిరం ఈనెల 20వ తేదీ ఆదివారం నాడు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఉంటుందని ఆయన తెలిపారు. వారితో పాటు సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్,ప్రధాన కార్యదర్శి ఎండి అజీమ్, కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి, కోశాధికారి జి.ఆనంద్ పాల్గొంటారని తెలిపారు.



# మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు...

పాల్గొన్న గద్వాల ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 (ప్రజా గొందుక):

గద్వాల జిల్లా కేంద్రంలోని కృష్ణ వేణి చౌక్ నందు మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి , జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఎమ్మెల్యే గ మాట్లాడుతూ...మహాత్మ జ్యోతిరావు పూలే అన్నిరకాలుగా అణచివేతకుగురెట్కన బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు,పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి పురుషులతో పాటు మహిళలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు లభించినప్పుడే మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలు సాందించి నట్లవుతాయని అన్నారు.సమాజంలో వెనుకబడినవర్గాల ప్రజలు, మహిళల అభ్యున్నతికోసం చేసిన కృషికి ఆయనకు ‘ మహాత్మ ’ బిరుదు ఇచ్చారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిస్తాదం.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సాయంత్రం జరగబోయే హనుమాన్ శోభా యాత్రకు...

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 (ప్రజా గొంతుక ):



బీజేపీ రాష్ట్ర నాయకులు మాజీ జడ్పిటిసి సభ్యులు గద్వాల వెంకటాద్రి రెడ్డి ని బీజేపీ సీనియర్ నాయకులు సంగాల అయ్యపు రెడ్డి ని ఆహ్వానించిన విశ్వహిందూ... పరిషత్, బజారంగ్ దళ్ సభ్యులువిశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ అధ్వర్యంలో నిర్వహించే వీర హనుమాన్ విజయోత్సవం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఈనెల 12వ తేదీన సాయంత్రం జరిగే “హనుమాన్ శోభాయాత్ర”కు గద్వాల బీజేపీ సీనియర్ నాయకులు గద్వాల వెంకటాద్రి రెడ్డిని మరియు సంగాల అయ్యపు రెడ్డిని గద్వాల బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానం పత్రం ఇచ్చి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ సభ్యులు తదితరులు ఉన్నారు.



# ఘనంగా మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

అచ్చంపేట పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసిన ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్,మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు,మాజీ ఎంపీపీ రామనాథం,కౌన్సిలర్ గౌరీ శంకర్, నాయకులు భరత్ కుమార్,అనిల్, మల్లికార్జున్,రాజ గోపాల్,పాండు, మహబూబ్ ఆలీ,రాజేష్,ప్రభాకర్, అనిల్,లాలు యాదవ్,మౌలానా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు...

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 ( ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా గట్టు మండల పరిధిలోని మాచర్ల గ్రామంలో11 ఏప్రిల్ 2025 న గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి కార్యక్రమం తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి నర్సింలు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.జీ.నరసింహులు మాట్లాడుతూ..సామాజిక సంస్కరణ మానత్వానికి ఆయన చేసిన ఖుషి భారతదేశానికి ఆదర్శం అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య పారమైన కృషిగౌరవించుకోవడానికి ప్రతి సంవత్సరము ఆయన జయంతిని జరుపుకుంటున్నారు. కుల వివాక్షతకు వ్యతిరేకంగా పోరాడాడు మహిళా విద్యకు మద్దతు ఇచ్చాడు 19వ శతాబ్దం భారతదేశ అణిచివేత సామాజిక నిర్మాణాన్ని సవాళ్లు చేయడానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఒక సా మాజిక సంస్కర్త ఆలోచన పరుడు కరుడు తత్వవేత్త అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి.వెంకటస్వామి గౌడ్, రామన్ గౌడ్,గట్టు మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఏసన్న,డీలర్ ప్రభుదాస్,గద్వాల్ నాగప్ప, సుందర్ రాజు,వీరేష్,ఆనందు శాఖ చంద్రాయ ,తిప్పయ్య,లోకేష్,జమ్ములయ్య జయప్ప %వా%.సుందర్ రాజ్ ప్రజా,సంఘ నాయకులు, కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న...

మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ, గద్వాల మాజీ ఎమ్మెల్యే భరత సింహారెడ్డి, గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11( ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా కేంద్రంలోని ఎస్ వి ఈవెంట్ హల్ లో డాక్టర్ మోహన్ రావ్ కుమా రుని వివాహానికి హాజరై.. నూతన వధూవరులను ఆశీర్వదించిన మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె. అరుణ భరత సింహ రెడ్డి లు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, బిజెపి నాయకులుత్యాగరాజు, మీర్జా పురం వెంకటేశ్వర రెడ్డి, సంజీవ్ అయ్యా,కృష్ణం రాజు, రఘు గౌడ్,తదితరులు ఉన్నారు.

# పలువివాహ వేడుకలలో పాల్గొన్న

– జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ...
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 (ప్రజా గొంతుక):

గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల పరిధిలోని మల్దకల్, చెర్ల గార్లపాడు, ఎల్కూర్ గ్రామాలలో జరిగిన పలు వివాహ వేడుకలలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, కొండపల్లి రాఘువేంద్ర రెడ్డి, పాతపాలెం ఆనంద్ గౌడ్, అరగిద్ద బాలకృష్ణ నాయుడు, లవన్న,మల్లికార్జున్ గౌడ్,ఎల్కూర్ నర్సింహులు, సతీష్ తదితరులు ఉన్నారు.





# డాక్టర్ మోహన్ రావు కుమారుని వివాహ వేడుకల్లో...

పాల్గొన్న యువజన జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేఎంఆర్.యేసు,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11( ప్రజా గొంతుక):

రఘు రెడ్డి గారి ఆహ్వానం మేరకు ఎస్ వి ఫంక్షన్ హాల్లో గద్వాల జిల్లా కేంద్రంలో ప్రముఖ డాక్టర్ మోహన్ రావు కుమారుడు వివాహా వేడుకల్లో నూతన జంటకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోయువజన కాంగ్రెస్ గద్వాల మండల్ అధ్యక్షులు కోళ్ల నర్సింహులు, మల్దకల్ మండల్ వైస్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు మాలిక్ బాయి లు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

ప్రజా గొంతుక స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ప్రతినిధి

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ధర్మసాగర్ మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు హనుమకొండ జిల్లా ఎంఎస్పి అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ లు మాట్లాడుతూ మహనీయులు జ్యోతిరావు పూలే అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక గీటురాయి దీటురాయి అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అన్ని మతాలు కులాల ప్రజలు సామాజిక సంస్కరణ ఉద్యమంలో చేరవచ్చునని సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు.తన సతీమణి సావిత్రిబాయి పూలే కు విద్యపట్ల ఉన్నటువంటి శ్రద్ధను గ్రహించి ప్రోత్సహించిన వ్యక్తి,విద్యను సమర్ధించిన మొదటి సంస్కర్త కూడా అతని ప్రోత్సాహంతోనే సావిత్రిబాయి పూలే మహిళా విద్యకు మార్గదర్శకురాలిగా ఆదర్శప్రాయంగా నిలిచిందని చెప్పారు బాలికల కోసం పూణే లో వీరు పాఠశాలను కూడా ప్రారంభించార వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు విద్య యొక్క విశ్వీకరణను సమర్ధించిన మొదటి సంస్కర్త కూడా ఈయనే ఇలాంటి మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని ఈసందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి చిలుక రాజు వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల బాబు, ఎమ్మ ర్పి స్ మండల నాయకులు బొడ్డు ప్రణయ్ నక్క రమేష్, రీపిక మహేష్, బొడ్డు శ్రవణ్ కుమార్, చిలుక సోమన్న, బొడ్డు జానీ,%ఎ% నాగచైతన్య, %బ% హర్షవర్ధన్, %శా% మని కృష్ణ, %ఎష్ట్ర% సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 11)సూర్యాపేట: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మెప్మా డీఎంసీ ఇన్చార్జ్ రేణుక అన్నారు.శుక్రవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని కుడకుడలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు.రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.రైతులు, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని అన్నారు.గ్రేడ్-ఏ ధాన్యానికి రూ. 2320, సాధారణ రకం ధాన్యానికి రూ.2300 మద్దతు ధర లభిస్తుందని అన్నారు.అనంతరం మాజీ కౌన్సిలర్ వేములకొండ పద్మ సైదులు మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు రైతులకు అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టీఎంసీ శ్వేత,సీవోలు రోజా,సువర్ణ, నాయకులు దయాకర్ రెడ్డి, చింతమల్ల రమేష్,తన్వీర్ హుస్సేన్, ఊట్కూరి దివ్య, బానోతు సైదులు, సురేష్, రవి, నాగరాజు, నవీన్,రవి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





# యోగ ప్రాధాన్యత వ్యాధుల నివారణ చర్య పై అవగాహన

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

బల్మూర్ మండలంలోని రామ్ నగర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్.ఎస్.ఎస్ 5వ రోజు వేసవి కాల ప్రత్యేక శిభిరం కార్యక్రమంలో భాగంగా యోగ ప్రాధాన్యతను యోగ వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను కళాశాల ప్రిన్సిపల్ పరంగి రవి వివరించటం జరిగింది.మహాత్మ జ్యోతిరావు పూలే జన్మదినం సందర్భంగా మహనీయుని సంఘ సేవను స్మరణ చేసుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్.ఆర్.వెంకటయ్య, మాట్లాడుతూ విద్యార్థులు,గ్రామ ప్రజలను ఉద్దేశించి యోగ వలన వ్యాధులను నివారించవచ్చునని పలికారు.ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, బి.జాన్ బాబు మాట్లాడుతూ శరీర శ్రమ ఉంటే రోగాలు మీ దరి దాపు లోకి రావని వివరించారు.శుక్రవారం విద్యార్థిని, విద్యార్థులు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ల కంపను తొలగించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్.డూప్ సిగ్,డాక్టర్ లక్మా గౌడ్, డాక్టర్.అశోక్ కుమార్,డాక్టర్.కె.కృష్ణ గోపాల్, డాక్టర్ ఈశ్వర్ లాల్, మల్లయ్య,కిరణ్,గోపాల్, గాయత్రి,చాంద్ బీ.రేణుక తదితరులు పాల్గొన్నారు.



# పవన్ కళ్యాణ్ ను విమర్శించే అర్హత కల్వకుంట్ల కవితకు లేదు

జనసేన నియోజకవర్గ ఇంచార్జీ తాళ్లూరి డేవిడ్..
ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

రాజకీయాల్లో జవాబుదారు తనం ఉట్టిపడేలా నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను విమర్శించే నైతిక అర్హత బిఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు లేదని జనసేన పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ తాళ్లూరి డేవిడ్ అన్నారు. మధిర నియోజకవర్గ కేంద్రంలో విలేకరులతో తాళ్లూరి డేవిడ్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పట్ల కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు వారి దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసిన అన్ని స్థానాల్లో గెలిచి దేశ రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన జనసేన అధినేతపై లిక్కర్ స్కాంలో ఊసలు లెక్కబెట్టిన కవిత మాట్లాడడం హాస్యపదమన్నారు. జాతీయ రాజకీయాలు చేస్తామని ఉన్న అధికారం కోల్పోయిన కూడా కవితకు అహంకారం తగ్గలేదని ధ్వజమెత్తారు. దేశంలో ప్రధాని మోడీ తర్వాత అంతటి ప్రజాదరణ ఉన్న పవన్ కళ్యాణ్ ను విమర్శించే స్థాయి కవితకు లేదన్నారు. కెసిఆర్ లేకుంటే కవితకు ఉనికి కూడా లేదని ఏద్దేవా చేశారు. తెలంగాణ ప్రజల సొమ్ము దోచుకున్న కవితను నిజామాబాద్ ప్రజలు ఛీకొడితే అడ్డదారిలో ఎమ్మెల్సీ అయిందన్నారు. కవిత చేసిన అవినీతి వల్ల తండ్రి కెసిఆర్ తలదించుకునే పరిస్థితి వచ్చిందని తెలిపారు. పవన్ కళ్యాణ్ పై చేసిన వాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోసారి అహంకారంతో పిచ్చిపిచ్చిగా మాట్లాడితే అదే స్థాయిలో తిప్పికొడుతామని డేవిడ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అనుమల నరేష్ మడుపల్లి పవన్ సంఘపు నరేంద్ర అరికట్ల పవన్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో కోల్డ్ స్టోరేజ్ యజమానులతో సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు అధ్యక్షతన మార్కెట్ పరిధిలో ఉన్న అన్ని కోల్డ్ స్టోరేజ్ యజమానులు ట్రెడర్స్ లకు మీటింగ్ ఏర్పాటు చేసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అనుమతితో మధిర మార్కెట్ యార్డ్ ను రెగ్యులర్ చేయుట గురుంచి మాట్లాడారు.అంతే కాక ట్రేడర్లు అందరు తప్పని సరిగా ట్రెడ్ లైసెన్స్ తీసుకోవాలని కోరారు.రెగ్యులర్ మార్కెట్ చేయుట వలన ఈ ప్రాంతంలో ఉన్నటువంటి రైతులకు న్యాయం జరుగుతుందని ఏ ఒక్క రైతు పండించిన పంట ఇబ్బంది పడకుండా అమ్ముకొనుటకు అవకాశం ఉందని చెప్పారు. అనంతరం కోల్డ్ స్టోరేజ్ యజమానులు ట్రేడర్స్ కలిసి చైర్మన్ బండారు నరసింహరావు మరియు వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి ని శాలువా కప్పి పుష్ప గుచ్చం ఇచ్చి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ చంద్రశేఖర్ సూపర్వైజర్ దినేష్ కుమార్ లు ఉన్నారు..



# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఆర్డీవో శేఖర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు ఐకెపి ధాన్యం కొనుగోలు సెంటర్ ను ఆర్డీవో శేఖర్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, ఎమ్మార్వో హరికృష్ణ , ఏఈఓ నాగరాజు,ఆర్ఐ సుధాకర్ రావు మాజీ ప్రజా ప్రతినిధులు, ఏ పి ఎం, సిసి, సంఘ బంధం అధ్యక్షురాలు, వివోఏలు, కమిటీ మెంబర్స్ హాజరు కావడం జరిగింది సార్.

# సన్నబియ్యం పంపిణీ గురించి సంచలనవ్యాఖ్యలు చేసిన మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



సన్నబియ్యం ముసుగులో ప్రభుత్వం ప్రజలను తీవ్రంగా మోసం చేస్తుందని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. సాధారణంగా మిల్లర్లు బియ్యంలో 5 శాతం నూకలు కలుపుతారని,కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం 25% నూకలు కలపడానికి అనుమతి ఇచ్చిందని అన్నారు. మిల్లర్లు దొరికినదే అదునుగా 35% నూకలు కలిపి మొత్తం మోసాలకు తెరలేపుతున్నారని అన్నారు. బియ్యం వండుకుంటే మొత్తం బంక బంక అయితుందనిస్టోరేజ్ తగిన విధంగా లేకున్నా ప్రజలకు బియ్యం అందిస్తామని అంటున్నారని అన్నారు. ప్రజలు రేవంత్ రెడ్డి మోసాలు గుర్తిస్తున్నరని తగిన బుద్ధి చెప్తారని అన్నారు.



# ఆలయ శంకుస్థాపన మహోత్సవంలో పాల్గొన్న శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల గ్రామంలో శ్రీ రామాంజనేయ భజన మండలి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించబోయే శ్రీ రామాలయం మరియు ఆంజనేయస్వామి ఆలయం నిర్మాణం కొరకు నిర్వహించినటువంటి శంకుస్థాపన మహోత్సవానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ఆలయ నిర్మాణం భక్తుల ఆధ్యాత్మిక అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు శివకుమార్ గౌడ్, కాంటెకర్ మధుమోహన్, బోధ యాదగిరి రెడ్డి, రాజమోని రాజు ముదిరాజ్, రామచంద్రారెడ్డి, రంగారెడ్డి జిల్లా దిశా కమిటీ సభ్యులు అంబోజి శ్రీనివాస్, వెంకటాచారి, లింగం నరసింహ, నవీన్ చారి, ధనుంజయ్ గౌడ్, ఆంజనేయులు, కిషన్ మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బలహీనవర్గాలదీనజనబాంధవుడు జ్యోతిరావుపూలే

## మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



బడుగు బలహీన వర్గాల దీన జన బాంధవుడు. సమ సమాజ నిర్మాణ కృషివలుడు. భవిష్యత్ తరాలకు స్ఫూర్తి ప్రదాత.శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా. శుక్రవారం సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి కందాల రంగారెడ్డి స్మారక భవనంలో.జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెరుపల్లి సీతారాములు విచ్చేసి మాట్లాడుతూ.జ్యోతిరావు పూలే కాలంలో తరతరాల అంధకారం.వరుణ విభజన. ఆనాటి సమాజంలోని ప్రజలను బ్రాహ్మణ క్షత్రియ.వైశ్య.శూద్ర.వర్ణాలు విభజించేవారు.శూద్రవర్ణాల వారికి చదువుకోనిచే వారు కాదు.ఈ నేపథ్యంలో శూద్రుల. అతిశూద్రుల విముక్తికి విద్యనే ఆయుధమని జ్యోతిరావు పూలే గుర్తించి.కుల వ్యవస్థ. అమాయకత్వం.పేదరిక నిర్మూలన.సమానత్వ సాధనకు విద్య వ్యాప్తి ద్వారా ఎంతగానో కృషి చేశారని అన్నారు.170 సంవత్సరాల క్రితమే పూలే దంపతులు విద్య హక్కు గురించి ప్రచారం చేశారని అన్నారు.జ్యోతిరావు పూలే దళిత ఉద్ధరణ దళిత బాలికల మహిళల విద్య. మహిళా విముక్తి. సామాజిక విప్లవం. పూలే దంపతుల ప్రత్యేకత లు.దళితుల కోసం పూలే దంపతులు సర్వస్వం త్యాగం చేశారు కాబట్టి మహాత్మాగా నామకరణం చేసుకొని మహాత్మ జ్యోతిరావు పూలే గా అవతరించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్. జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా. నాయకులు భావనలపల్లి స్వామి.తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు మహాత్మ జ్యోతిబాపూలే

## మడుపల్లి గోపాలరావు సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి.

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

అమరజీవి ఆదర్శప్రాయుడు మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా మధిర సిపిఎం పార్టీ కార్యాలయంలో నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ సమాజాన్ని అభ్యుదయం వైపు నడిపించాలంటే విద్య ఆయుధం గా పనిచేస్తుంది. విద్యను క్రింది కులాలకు అందించుటకు యనలేని కృషి చేశారని తెలిపారు. సామాజిక అసమానతలు రూపుమాపటానికి ఉద్యమించారు. వారి స్ఫూర్తితో యువత పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు, మందా సైదులు పట్టణ కార్యదర్శి పడకంటి మురళి పాపినేని రామ నరసయ్య తేలపోలు రాధాకృష్ణ మల్లారం మాజీ సర్పంచ్ మందడపు ఉపేంద్రరావు వడ్రానపు మధు,షేక్ ఉద్దండు సాహెబ్ ఎలిజాల గోపి తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి

## మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

వర్ణ వివక్షను రూపుమాపడం కోసం,దళిత బహుజన మహిళ వర్గాల అభ్యున్నతి కోసం పూలే ఆచరించిన కార్యాచరణ మహోన్నతమైనదని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.కుల,లింగ వివక్షకు తావు లేకుండా సమానత్వం, విద్య, హక్కుల పరిరక్షణ ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయన్న వారి ఆలోచన నేటి తరానికి ఎంతో స్ఫూర్తి.పూలే జయంతి సందర్బంగా ఆ మహనీయుడి సేవలు స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకు అందరం పునరంకితం అవుదాం అని అన్నారు.



# మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శనీయం.

## జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 11)సూర్యాపేట:

మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శనీయమని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే 199వ జయంతి సందర్బంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడారు. పూలే చేసిన త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను గుర్తు చేశారు. సామాన్యుడిగా మొదలై సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు. సామాజిక కార్యకర్తగా, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త పూలే భావి తరాలకు సైతం మార్గదర్శకుడన్నారు. సమాజంలో వివక్షకు తావు లేదని, సమానత్వం, సామాజిక న్యాయం ఉండాలని జీవితాంతం పరితపించిన మహనీయుడని తెలిపారు.





వెనుకబడిన వర్గాలు, దళిత జనోద్ధరణకు ఆయన ఎంచుకున్న బాట, అనుసరించిన మార్గం సమాజ శ్రేయస్సును కాంక్షించే వారందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మహిళల సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు రూ.500 గ్యాస్ సిలిండర్ పథకాలను ఇప్పటికే అమలు చేసిందన్నారు. పూలే జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర్ రావు, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ,కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, యూత్ అసెంబ్లీ ప్రెసిడెంట్ కరీముల్లా జావిద్ బేగ్,బందం విష్ణు (నాని),కుంభం రాజేందర్, నాగుల వాసు, సిరివెళ్ల శబరినాథ్,దివ్య, మాదంశెట్టి సందీప్, పిడమర్తి శంకర్, గడ్డం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే జయంతి శుభాకాంక్షలు

## తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజే ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల లక్ష్మీనివాస్

ప్రజా గొంతుక ప్రతి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):



హైదరాబాద్ ఆరంఘర్ టి ఎస్ ఎస్ ఓ జిల్లా కార్యాలయంలో జయంతి నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. సందర్భంగా లక్ష్మీనివాస్ మాట్లాడుతూ...... మన దేశంలో సామాజిక సమానత్వానికి బాట వేసిన మహోన్నత మహానుభావుల్లోమహాత్మా జ్యోతిరావు గోవిందరావు పూలే గారు ఒకరు.ఆయన ప్రధాన సేవలు:మహిళా విద్యకు తొలి పాఠశాలను స్థాపించి, తన సతీమణి సావిత్రీబాయి పూలే గారితో కలిసి దేశంలో తొలి గురువుగా మారారు.సత్యశోధక సమాజాన్ని (1873) ఏర్పాటు చేసి, సామాజిక వివక్ష, కులవ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమించారు.దళితులు, వెనుకబడిన వర్గాల ప్రజలకు విద్య, స్వాభిమానాన్ని అందించేందుకు జీవితాన్ని అంకితం చేశారు.బాల్యవివాహ వ్యతిరేకంగా, సతీ వ్యవస్థ వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు.ఆయన ప్రసిద్ధ వాక్యం:“విద్య లేనివాడు అంధుడు. జ్ఞానమే విముక్తి.”బిఈ జయంతి సందర్భంగామనమంతా సమానత్వం, విద్యా హక్కు, న్యాయం కోసం పోరాడిన మహానేతను గౌరవంగా స్మరించుకుందాం.బిఆయన చూపిన మార్గంలో నడుద్దాం అని వారిని గుర్తు చేస్తూ ఈ సందర్భంగా మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమంలో... తెలంగాణ రాష్ట్ర టి ఎస్ ఎస్ ఓ కో ఆర్డినేటర్ కర్రే సుదర్శన్ తెలంగాణ రాష్ట్ర టి ఎస్ ఎస్ ఓ సోషల్ మీడియా ఇంచార్జి మీసాల చిక్కి . టి ఎస్ ఎస్ ఓ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రావణ్ కుమార్. రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజేష్ నాయక్ .చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షుడు చిరంజీవి. రఘు ముదిరాజ్. సుధాకర్ .సంపత్.నవీన్ .మార్టిన్. రాజేష్

# ఉప్పలమ్మ తల్లికి వినతి పత్రం బిజెపి నేత రామకృష్ణారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



తేదీ: 11 ఏప్రిల్ 2025బడంగ్పేట్ మున్సిపల్ అక్రమాలపై ఉప్పలమ్మ తల్లికి వినతిపత్రం %-% బీజేపీ నేత రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వినూత్న పోరాటంబడ%శీ%గ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ సమీపంలోని ఉప్పలమ్మ తల్లి దేవాలయంలో, మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అనేక అక్రమాలపై మరియు ప్రజల మౌలిక సదుపాయాల సమస్యలపై భారతీయ జనతా పార్టీ బడంగ్పేట్ శాఖ అధ్యక్షులు శ్రీ రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి గ ఆధ్వర్యంలో తల్లిదేవికి వినతిపత్రం సమర్పించబడింది.వినతిపత్రంలో పేర్కొన్న ముఖ్య అంశాలు:ప్రభుత్వ భూముల కబ్జాలు: రోడ్లు, నాలాలు, పార్కుల స్థలాలు అక్రమంగా ఆక్రమించబడి ఉన్నాయి. అధికారుల నిర్లక్ష్యం వల్ల వీటిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.శివ సాయి నగర్ డ్రైనేజ్ సమస్య: గత కొన్ని సంవత్సరాలుగా తీవ్రమైన డ్రైనేజ్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఎం.సి.ఆర్ కాలనీలో రోడ్డు కబ్జా: అక్కడ రోడ్డు స్థలాన్ని అక్రమంగా ఆక్రమించి వ్యాపార గదులు నిర్మించబడిన ఘటనపై రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్, బడంగ్పేట్ మున్సిపల్ కమిషనర్, హైడ్రా జోన్ కమిషనర్, శాసనసభ సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అనేక ఫిర్యాదులు ఇచ్చినా స్పందన లేకపోవడం నిరాశ కలిగిస్తోంది.ప్రజల్లో ఉన్న నమ్మకం ప్రకారం, సాక్షాత్తు భగవంతుడే వచ్చి ఎం.సి.ఆర్ కాలనీలో అక్రమంగా నిర్మించిన ఆ రోడ్డు పైకప్పును గాలి రూపంలో తొలగించాడని భావిస్తున్నారు. ఇది అధికారాల వైఫల్యానికి దేవుడిచ్చిన హెచ్చరికగా ప్రజలు అభిప్రాయపడుతున్నారు.రామకృష్ణారెడ్డి వ్యాఖ్యలు:ఎమ్మెల్యే అనుచరులే ఈ కబ్జాలకు పాల్పడుతున్నారు. ప్రజల వెన్నునూనె తాగుతున్న ఈ వ్యవస్థపై ప్రజల నమ్మకమే మిగిలిపోయింది. అధికారులు మౌనంగా ఉంటే... తల్లిదేవి అనుగ్రహంతో ధర్మమే గెలవాల్సిందే."ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:నడి కూడా యాదగిరి, చెరుకుపల్లి వెంకట రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, రేసు నరసింహ రెడ్డి, కుంటి భాస్కర్, తీగల సురేందర్ రెడ్డి, అగ్రిసెట్టి సైదులు, బంగారు రాజకుమార్, ప్రభాకర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, జి మల్లేష్, ప్రవీణ్ గౌడ్, మహేందర్, బాపనయ్య తదితరులు ౧ ఎం.సి.ఆర్ కాలనీతో పాటు వివిధ కాలనీల ప్రజలు కూడా పాల్గొన్నారు.ముఖ్య విజ్ఞప్తి:బడ%శీ%గ్పేట్ ప్రజలను అక్రమాల నుంచి రక్షించేందుకు, అధికారుల నిర్లక్ష్యానికి ముగింపు చెప్పేందుకు, తల్లిదేవి ఆశీర్వాదంతో ధర్మపథంలో పోరాటం కొనసాగుతుందని రామకృష్ణారెడ్డి గారు స్పష్టం చేశారు



# సీఐటీయూ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి భా పూలే జయంతి

ప్రజా గొంతుక కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం లో మహనీయులు మహాత్మా జ్యోతి భా పూలే జయంతి సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు స్వాతి పూల మాల వేసి నిఎళులు అర్పించారు. అనంతరం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని అయన మాట్లాడుతూ.... దేశంలో మనిషినీ మనిషిగా చూడాలని కోరుకున్నాడు. దేశం లో సామాజిక న్యాయం కావాలని కోరుకున్న గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతి భా పూలే అని అన్నారు.దేశంలో మహిళలు చదుకుంటున్నారంటే దానికి మూలం పూలే నే అని అన్నారు. ఆయనకు నివాళి అర్పించడం అంటే సామాజిక న్యాయం కోసం అందరం కృషి చెయ్యడమే అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆశలు పి.స్వాతి, సంతోష జ్యోతి, రాజేశ్వరి, మంజుల, మాదవి, అనిత, బాలమణి, సరిత, జాన్సీ, లాస్య, పవిత్ర,శృతి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# విట్టల్ నగర్ చెక్పోస్ట్ నుండి రైల్వేఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు రోడ్డువెడల్పుచేయాలి

## కమిషనర్ కి వినతిపత్రం ఇచ్చిన బిజెపి పట్టణ అధ్యక్షులు ఠాగూర్దన్సింగ్

ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)



క్యాతనపల్లి రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో శుక్రవారం బిజెపి పట్టణ అధ్యక్షులు ఠాగూర్ దన్ సింగ్ ఆధ్వర్యంలో కేతనపల్లి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు కు రైల్వే బ్రిడ్జ్ ఫ్లై ఓవర్ నుండి విట్టల్ నగర్ చెక్ పోస్ట్ వరకు రోడ్డును వెడల్పు చేయాలని వినతి పత్రం అందజేసినారు అలాగే రోడ్డుకు ఇరువైపులా లైటింగ్ ఏర్పాటు చేసి రాత్రిపూట ప్రమాదాలు జరగకుండా చూడాల్సిందిగా పట్టణ ప్రజలు మరియు పరిసర ప్రాంతాల రద్దీని దృష్టిలో పెట్టుకొని వెంటనే పనులు పూర్తి చేయాలని భారతీయ జనతా పార్టీ తరఫున కమీషన్ ని కోరడమైనదని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో , బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బంగారి వేణు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్దపెల్లి పురుషోత్తం, సీనియర్ నాయకులు దేవరననేని సంజీవరావు, పట్టణ కార్యదర్శి ముస్త్రాల ఎల్లేష్ లు పాల్గొన్నారు.

# తొండపల్లిలో అక్రమ లేవకట్టు అధికారుల మౌనంపై సిపిఐ నేతల ఆగ్రహం

## శంషాబాద్ మండలంలో 111 జీవో ఉల్లంఘన అధికారుల చర్యలేవి

శంషాబాద్, ఏప్రిల్ 11 (ప్రజా గొంతుక):





శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండపల్లి గ్రామంలో లలో జరుగుతున్న అక్రమ లేవకట్టను తక్షణమే నిలిపివేయాలని సిపిఐ పార్టీ నేతలు డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు రాచమల్ల యాదగిరి, మండల కార్యదర్శి నర్రగిరి, ఏఐటీసీ మండల అధ్యక్షుడు అన్నపు ప్రభు లు ప్రభుత్వాన్ని,సంబంధిత అధికారులను తీవ్రంగా హెచ్చరించారు.వారు పేర్కొన్నట్లు, శంషాబాద్ మండలం 111 జీవో పరిధిలో ఉండగా ఎలాంటి అనుమతులు లేకుండా కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా అభివృద్ధి పనులు ప్రారంభించారు. పైసా వె నెంబర్లోని రోడ్డు స్థలాన్ని కూడా ఆక్రమించి జెసిబిల ద్వారా లేవకట్టుతున్నారు.ఇట్టి విషయాలు స్థానిక మండల, మున్సిపల్ అధికారులకు తెలిసినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు విమర్శించారు. కేవలం కాగితాలపై "సర్వేలు చేశాం %-% చర్యలు తీసుకుంటున్నాం" అనే ప్రకటనలకు,పరిమితమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే అక్రమ పనులను నిలిపివేయకపోతే, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ మరియు అల్ట్రా కమిషనర్ గారికి ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు. అధికారులు స్పందించకపోతే నిరసన కార్యక్రమాలు కూడా చేపడతామని తెలిపారు.

# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే198 వ జయంతి

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)



మంచిర్యాల పట్టణంలో శుక్రవారం మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతిని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారుసత్య ప్రచారక్ సమాజ్ జిల్లా అధ్యక్షులు మేడిశెట్టి సత్యనారాయణమాట్లాడుతూజి11ఏప్రిల్ 1827లో మహారాష్ట్రలోని సతర లో జన్మించిన పూలే తండ్రి గోవిందా రావు తల్లి చీమ్న బాయ్ తండ్రి పూల వ్యాపారం చేసుకుని బతికేవారు అందుకే పూలే అనే పేరు వచ్చిందని దేశంలో బాలికల కొరకు మొట్టమొదటి పాఠశాలలు ఏర్పాటు చేసిన చరిత్ర జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే లకే చెందిందని కొనియాడారు. . భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా ప్రత్యక్ష పోరాటాలను నిర్వహించారని ఆయన సేవలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బి సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును పార్లమెంట్లో పెట్టి ఆమోదించే బాధ్యతను బిజెపి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లందరూ మతోన్మాదము కులన్మాదాలను విడిచిపెట్టి పూలే రాసినటువంటి గులాంగిరి చదివి అందరూ ఐక్యమై మతోన్మాద బ్రాహ్మణ శక్తులను ఓడించి రాజ్యాధికారం కై రావాలని ఈ డబ్ల్యూ ఎస్ కు వ్యతిరేకంగా పోరాడాలని అప్పుడే మహాత్మ జ్యోతిబాపూలే కలలు సహకారం అవుతాయని కొనియాడారు ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి దేవి పోచన్న ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు మౌల్కర్ ప్రేమ్ భవన ర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జాడి పోచం ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి లక్ష్మణ్ నాయకులుతాజ్ ఖాన్, మాడిశెట్టి విశ్వం, పొనగంటి ఏసేపు, దుర్గం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్షిత్ హిల్వ్యూ కాలనీలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 డివిజన్ గాజులరామారంలో ఒక్షిత్ హిల్ వ్యూ కాలనీవాసుల విన్నపం మేరకు మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఒక్షిత్ హిల్వ్యూ కాలనీలో పర్యటించి డ్రైనేజి సమస్యను పరిశీలించారు.అనంతరం కాలనీవాసులతో కలిసి స్థానికంగా నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...గత పాలకుల పాలనలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి చెందలేదన్నారు.మన ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి,పల్లి నరేష్ రెడ్డి,కృష్ణ గౌడ్,సురేందర్, రామానాయుడు, శ్రీధర్, విజయ్, కుమార్, సాగర్ లతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు



ఎలిగేడు మండలం కేంద్రంలోని శుక్రవారం అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో పోరాడిన వ్యక్తి జ్యోతిరావు పూలే సామాజిక న్యాయం అట్టడుగు ప్రజల మానవ హక్కులు కాపడేందుకు తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకుడు అని అన్నారు అంటరానితనం నిర్మూలించడానికి మహిళ అభ్యున్నతికి కృషి చేశారు బలహీన వర్గాల స్త్రీల పట్ల చూపుతున్న వివక్షకు కార్మికుల కష్టాలకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగించారు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో కవ్వంపల్లి దుర్గయ్య, అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కవ్వపల్లి చంద్రయ్య, కొండయ్య, సాది శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# తుడుం దెబ్బ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేద్దాం

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)



మంచిర్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం తుడుం దెబ్బ రాష్ట్ర మహా సభల కరపత్రాలను ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు మరియు జల్లా నాయకులు విడుదల చేసినారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ,రాష్ట్ర మహా సభలను ఈనెల 12,13,14 తేదీలలో కుమురం భీమ్, ఆసిఫాబాద్ జిల్లా కెరమేరి మండలం కొమురం భీమ్ యుద్ధ భూమి జోడేఘాట్ లో, నిర్వహించడం జరుగుతుందని, ఈ రాష్ట్ర మహా సభలకు తెలంగాణ రాష్ట్రము లోని, అన్ని జిల్లాలలోని మండల డివిజన్ కమిటీ లు, జిల్లా కమిటీ, రాష్ట్ర కమిటీ బాధ్యులు మరియు అనుబంధ సంఘాల తుడుం దెబ్బ నాయకులు హాజరై ఆదివాసీల అస్తిత్వం పై కొనసాగుతున్న దమణ కాండకు వ్యతిరేకంగా పోరాటాలు చేసందుకు భవిష్యత్ కార్యాచరణ చేయటం జరుగుతుందని తెలిపారు. ఆదివాసీల, మనుగడ ను కోల్పోతున్న,ఆదివాసీ సమూహాన్ని చైతన్య పరచి భారత రాజ్యాంగం లోని ఆదివాసీ హక్కులు, చట్టాలను అమలు జరిగేందుకు దశల వారిగా ఉద్యమాలు కొనసాగించాలని, రాష్ట్రము లో ఆదివాసీల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారి తీవ్ర నిరాశ కు గురైందని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం చేస్తున్నాయని, ఆదివాసీల భూములు పరాయి వారికి గురైనాయని,ఆదివాసీలకు విద్యా,ఉద్యోగ, ఉపాధి అభివృద్ధి రంగాలలో ఎలాంటి పురోగతి లేదని, రాజకీయ పార్టీలు కేవలం ఆదివాసీలను ఓటు బ్యాంక్ గానే చూస్తున్నాయని, రాష్ట్రము లోని ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్య లను చట్ట సభల్లో ఏకరువు పెట్టవల్సిన ప్రజా ప్రతినిధులు పూర్తిగా విఫలం అయినారని, ఆదివాసీల పై జరుగుతున్న దాడులు కుట్రలను తిప్పికొట్టెందుకు ఆదివాసులు సంసిద్ధం కావాలని సంకల్పిస్తూ జోడెన్ ఘాట్ లో తుడుందెబ్బ రాష్ట్ర మహా సభలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ మహా సభలకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ కుడిమెత తిరుపతి, సోయం జంగు మాట్లాడుతూతుడుం దెబ్బ రాష్ట్ర మహాసభలకు తెలంగాణ రాష్ట్రంలోని తుడుం దెబ్బ రాష్ట్ర జిల్లా మండల అనుబంధ సంఘాల నాయకులందరూ అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలోతుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ కుడిమెత తిరుపతితుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ సోయం జంగు,మంచిర్యాల తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి కనకరాజు తోటి సేవ సంఘం జిల్లా అధ్యక్షులు. వల్క. చిలుకయ్య తుడుందెబ్బ జిల్లా కార్యదర్శి ఆత్రం.అరుణ్ కుమార్తుడుం దెబ్బ కాసిపేట మండల అధ్యక్షుడు సండ్ర. భూమన్న, మంచిర్యాల జిల్లా కార్యదర్శి తట్ర.అర్జున్ఆత్రం సాగర్ తోటి నాయకులు శ్రీదేవి మహిళా నాయకురాలు ఆత్రం మురళి గ్రామ పటేల్మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాపర్టీ టాక్స్‌పై 5% చెల్లించిరాయితీ పొందగలరు- కమిషనర్హాలియా పురపాలక సంఘం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: హాలియా: ఏప్రిల్:11






హాలియా మున్సిపాలిటీ పరిధిలోని గృహ,ఆస్తి దారులు, ఆర్థిక సంవత్సరం 2025%-%2026 కు సంబంధించి ప్రాపర్టీ టాక్స్‌ను ముందుగానే చెల్లించే పౌరులకు 5 శాతం రాయితీ మంజూరు చేయబడుతుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, మున్సిపాలిటీ పరిపాలనకు సహకరించగలరని, అందరూ తమ తమ ప్రాపర్టీ టాక్స్‌ను తక్షణమే చెల్లించి ఈ రాయితీని పొందవలసిందిగా ఆప్యాయమైన విజ్ఞప్తి చేస్తున్నాము. సమయానికి ముందుగానే చెల్లించిన టాక్స్ ద్వారా పౌరులకు భారం తగ్గే అవకాశం ఉంది. కావున మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ఆస్తి దారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని ఆశిస్తున్నాము.

# బలహీనవర్గాల దీనజనబాంధవుడు జ్యోతిరావుపూలే మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



బడుగు బలహీన వర్గాల దీన జన బాంధవుడు. సమ సమాజ నిర్మాణ కృషివలుడు. భవిష్యత్ తరాలకు స్ఫూర్తి ప్రదాత.శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా. శుక్రవారం సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి కందాల రంగారెడ్డి స్మారక భవనంలో.జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెరుపల్లి సీతారాములు విచ్చేసి మాట్లాడుతూ.జ్యోతిరావు పూలే కాలంలో తరతరాల అంధకారం.వరుణ విభజన. ఆనాటి సమాజంలోని ప్రజలను బ్రాహ్మణ క్షత్రియ.వైశ్య.శూద్ర.వర్ణాలు విభజించేవారు.శూద్రవర్ణాల వారికి చదువుకోనిచే వారు కాదు.ఈ నేపథ్యంలో శూద్రుల. అతిశూద్రుల విముక్తికి విద్యనే ఆయుధమని జ్యోతిరావు పూలే గుర్తించి.కుల వ్యవస్థ. అమాయకత్వం.పేదరిక నిర్మూలన.సమానత్వ సాధనకు విద్య వ్యాప్తి ద్వారా ఎంతగానో కృషి చేశారని అన్నారు.170 సంవత్సరాల క్రితమే పూలే దంపతులు విద్య హక్కు గురించి ప్రచారం చేశారని అన్నారు.జ్యోతిరావు పూలే దళిత ఉద్ధరణ దళిత బాలికల మహిళల విద్య. మహిళా విముక్తి. సామాజిక విప్లవం. పూలే దంపతుల ప్రత్యేకత లు.దళితుల కోసం పూలే దంపతులు సర్వస్వం త్యాగం చేశారు కాబట్టి మహాత్మాగా నామకరణం చేసుకొని మహాత్మ జ్యోతిరావు పూలే గా అవతరించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్.జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా. నాయకులు భావనలపల్లి స్వామి. సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి వర్గ సభ్యులు భత్తుల దాసు బొడ్డురాజు సప్పిడి శ్రీనివాసరెడ్డి భత్తుల రమేష్ యాదయ్య బాబు బోయ యాదయ్య కలకుంట్ల శివ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ ( జమ్మికుంట) ప్రతినిధి రాజు యాదవ్



కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన లో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గం కేంద్రంలోని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అధికారిక క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం రోజున జరిగిన కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం పాల్గొన్నారు ఈ సందర్భంగా జమ్మికుంట మండలం తో పాటు జమ్మికుంట మున్సిపాలిటి కి సంబంధించిన సుమారు 233 కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డిఓ ఎస్ రమేష్ బాబు జమ్మికుంట తహసీల్దార్ గట్ల రమేష్ బాబు, ఇల్లంతకుంట తహసీల్దార్ రాణి, హుజురాబాద్ వీణవంక డిప్యూటీ తాసిల్దారులు నవాజ్, నిజాముద్దీన్ జమ్మికుంట ఆర్ ఐ గడ్డం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ సీనియర్ జర్నలిస్టులకు రాష్ట్ర స్థాయి

## "ఉత్తమ జర్నలిస్టు" ఉగాది పురస్కారాలు

విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అవార్డుల ప్రదానంసుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ చేతుల మీదుగా పురస్కారాల ప్రదానం

విజయవాడ, ఏప్రిల్ 12 (ప్రజా గొంతుక ప్రత్యేక ప్రతినిధి):






రాష్ట్ర స్థాయిలో జర్నలిస్టులకు ఉగాది పురస్కారాలను ప్రదానం చేసే కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు చెందిన సీనియర్ జర్నలిస్టులు ఎండి ఖాజా పాషా అలియాస్ కెపి, మిద్దెల సత్యనారాయణ రాష్ట్ర అవార్డులకు ఎంపికయ్యారు.తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 97 మంది జర్నలిస్టులు 34 విభాగాల్లో అవార్డులకు ఎంపికయ్యారు. సామాజిక స్పృహ, ప్రజా సమస్యలపై నిరంతరం కలం పట్టిన జర్నలిస్టులను గుర్తించి సన్మానించడం అభినందనీయమని నిర్వాహకులు తెలిపారు.బహుముఖ ప్రజ్ఞాశాలి విభాగంలో కెపి అవార్డుకు ఎంపిక కాగా, సామాజిక స్పృహ చైతన్యం విభాగంలో మిద్దెల సత్యనారాయణకు పురస్కారం లభించింది. ఈ కార్యక్రమంలో ప్రముఖులు, రాష్ట్ర మంత్రులు, సినీ ప్రముఖులు పాల్గొననున్నారు.తెలుగు జర్నలిస్టులు సమాజానికి అద్దంపట్టే పాత్రికేయ ధోరణితో సేవలందిస్తున్నారని, వారి సేవలను గుర్తించి అందజేస్తున్న ఈ అవార్డులు మరింత ప్రోత్సాహానికీ, గుర్తింపుకూ దోహదపడతాయని సంఘం తెలిపింది.

# వావిలాలలో బోర్ ను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ చైర్మెన్

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం

ప్రజా గొంతుక న్యూస్ ( జమ్మికుంట) ప్రతినిధి రాజు యాదవ్



వావిలాలలో బోర్ ను ప్రారంభించిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వావిలాల గ్రామంలో మంచినీటి కొరత ఏర్పడడంతో వారు పడుతున్న ఇబ్బందిని వావిలాల గ్రామ ప్రజలు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందంలో దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన వారు మంచినీటి కోసం వావిలాల గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందిని రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్ బాబు ల దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన వారు వావిలాల గ్రామంలో బోరు ఏర్పాటు చేయాల్సిందిగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం లను ఆదేశించారు శుక్రవారం రోజున వావిలాల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసే బోర్ ను జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వావిలాల గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రమ గ్రామ కార్యదర్శి రాము కాంగ్రెస్ పార్టీ వావిలాల గ్రామ శాఖ అధ్యక్షులు వానరాశి జాన్ మాజీ ఎంపిటిసి మహేంద్ర చారి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసాడి కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 11 (ప్రజాగొంతుక) :



మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని, చందానగ : ర్ లో గల డఫ్ అండ్ డమ్ (చెవిటి మూగ) స్కూల్ నందు మహాత్మ జ్యోతిరావు పూలే గారి జయంతి ఉత్సవాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి, విద్యార్థినీ విద్యార్థులకు ఫ్రూట్స్ బిస్కెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ హాజరై మాట్లాడుతూ ,భారత దేశ ఆధునిక యుగ వైతాళికుడు ప్రథమ సామాజికవేత్త మహాత్మాపూలే అని కొనియాడారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు,మహిళో ద్ధరణకు కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా పూలే దంపతులు అని పూలే దంపతులు మహిళా విద్యకు మార్గదర్శకులు. 1848 లో పూణేలో మొదటి బాలిక పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. తరతరాలుగా అన్ని రకాలుగా అణచివేతకు వివక్షకు గురైన బడుగు బలహీన వర్గాలలో ఆత్మస్థైర్యము కలిగించి వారి హక్కులపై పోరాడి, సా ధికారిత కోసం కృషిచేసిన మహోన్నతుడు పూలే అని అన్నారు. సాంఘిక సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆలోచించి, వారిలో చైతన్యం కలిగించారు. వితంతు వివాహాలను ప్రోత్సహించారు. అనేక అనాధ శరణాలయాలను ఏర్పాటు చేసి,ఎందరికో ఆశ్రయం కలిగించారు. వితంతువులైన గర్భిణీ స్త్రీలకు పురుడుబోసి, వారి జీవితాలలో వెలుగులు నింపిన మహా మనీషి అని పేర్కొన్నారు. తన జీవితాంతం బడుగు బలహీన వర్గాలకు మరియు స్త్రీల సర్వతోముఖాభివృద్ధికై కృషి చేసి వారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన చిరంజీవులు పూలే దంపతులు అని కొనియాడారు. నేటి యువత వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని బడుగు బలహీన వర్గాల (బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ) సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయటమే మనం వారికి అర్పించే నిజమైన నివాళి అని తెలిపారు .ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ మెర్సీ, అధ్యాపకురాలు శోభా, మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కౌండిన్య నందూరి వెంకటేశ్వరరాజు, పాలం శ్రీను, బాలరాజు, జనార్ధన్, జిల్ మల్లేష్, సుబ్బయ్య, చంద్రశేఖర్, విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంజీనిరింగ్ అధికారులతో
## ఎమ్మెల్యే గాంధీ సమీక్ష సమావేశం

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 11 (ప్రజాగొంతుక) :

చందానగర్,శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయం ఇంజినీరింగ్ అధికారులతో శుక్రవారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల అభివృద్దే లక్ష్యమని ఆయా డివిజన్లలో రోడ్డు,డ్రైనేజి,వంటి అన్ని రకాల మౌళికవసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను బాగు చేయడానికి మంజూరు చేసిన నిధులను వెంటనే విడుదల చేయించి పనులు పూర్తి చేయించాలని,ఇప్పటి వరకు చేపట్టిన పనుల పురోగతి పై వివరాలను ఎమ్మెల్యే గాంధీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ఆదర్శవంతమైన కానీలుగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తైన తర్వాత రోడ్డు పనులను చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఎస్ ఈ శంకర్ నాయక్, ఈఈలు ప్రసాద్, ఇంద్ర బాయి డీఈలు ఆనంద్, దుర్గాప్రసాద్, విశాలాక్షి, ఏఈలు ప్రశాంత్, ప్రతాప్, సంతోష్, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

యంగ్ డైనమిక్ లీడర్, బచ్చన్నపేట మండల మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, శాలువతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందించారు.



# కొండగట్టులో చిన్న హనుమాన్ జయంతి వేడుకలు ప్రారంభం



ప్రజా గొంతుక/మల్యాల తెలంగాణలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట,కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో నుండి ఈ నెల 11 తేది నుంది 13 వరకు మూడు రోజులపాటు చిన్న హనుమాన్ జయంతి వేడుకల జరుగుతున్నాయి. రాత్రి భారీ సంఖ్యలో స్వాములు కొండగట్టు కు చేరుకొని దీక్ష విరమణ చేస్తున్నారు.త్రాగునీటి వసతి ఏర్పాట్లు, కోనేరు, కళ్యాణకట్ట, ఆలయ పరిసరాలు తదితర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. శనివారం రోజు చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారికి ప్రత్యేకంగా అరటిపండ్లు, తమలపాకులు, కొబ్బరికాయలతో అలంకరించి ప్రత్యేక పూజలు జరిపించారు. ప్రత్యేకంగా భక్తుల కోసం కొండగట్టు కింద నుండి దొంగల మర్రి మీదుగా గుట్టపైకి బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు. దర్శనం కోసం భక్తులు క్యూ లైన్ లలో బారులు తీరారు. స్వామివారి దర్శనానికి దాదాపు రెండు నుంచి మూడు గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు.

# కొన్నే అంగన్వాడి కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమం



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం రాష్ట్రంలో పోషకాహార లోపం లేకుండా, ఆరోగ్య తెలంగాణలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న చిన్నారులు, గర్భిణులు, బాలింతల సంక్షేమాన్ని పర్యవేక్షించే అంగన్ వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమాన్ని జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులు, పిల్లల సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయంగా, చిన్నారులు, కిశోర బాలికలు, బాలింతలు, గర్భిణీలను పోషకాహారం లోపం నుంచి విముక్తులను చేసేందుకు ఈ పోషణ పక్షం (పోషణ పక్వాడీ) కార్యక్రమం దోహద పడుతుందని వారు తెలిపారు. స్థానిక ఆహార పదార్థాలు, చిరు దాన్యాలు, అనుబంధ పోషకాహార వంటకాలు ప్రాముఖ్యతని వివరించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ రమాదేవి, సూపర్ వైజర్ కవిత, కొన్నె గ్రామ కార్యదర్శి రాజశేఖర్, ఏఎన్ఎం పద్మావతి, అంగన్వాడీ టీచర్లు ఉషారాణి, విజయ, పద్మ, ఆయాలు, ఆశాలు వర్కర్లు, చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు



# చిరుధాన్యాల పైన అవగాహన

ప్రజా గొంతుక/మల్యాల మల్యాల మండలం ముత్యంపేట కొండగట్టు గ్రామంలో అంగన్వాడి సెంటర్లో పిల్లలకి పోషణ పక్వాడ్ లో భాగంగా చిరు ధాన్యాలు పైన అవగాహనా కల్పించారు.తర్వాత చిరు ధాన్యాలను ఉపయోగించి ఆహార వంటలను తయారు చేయడంపై ప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ పవిత్ర,అంగన్వాడీ టీచర్ మమత, మరియు గర్భిణీ లు బాలింతలు పిల్లలు తల్లులు పాల్గొన్నారు

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఏప్రిల్ 11 :హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో బీసీ,ఎస్సీ సంఘాల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక రాష్ట్ర నాయకుడు తెలంగాణ కొమురయ్య మాట్లాడుతూ భారత దేశ విద్యావేత్త తొలి గురువు మాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా ఈ దేశ ప్రజలకు విద్య నేర్పిన గురువులు మాత్మ జ్యోతిరావు పూలే సావిత్రి పూలే గురువులు ప్రభుత్వ హాస్టల్లో గురుకులాలు స్థాపించింది జ్యోతిరావు పూలే దంపతులే అని అన్నారు,మాజీ ఎంపీపీ బాసని చంద్రప్రకాష్ మాట్లాడుతూ బీసీ ప్రజల కోసం సామాజిక పోరాటాలు రిజర్వేషన్ గురించి పోరాటం చేసిన ఘనత మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు ఉచిత విద్య నేర్పి దళితులకు అంటరానితనం విద్యా బోధన నేర్పించిన జ్యోతిరావు పూలే దంపతుల ఆశయాలను కాపాడుకోవాలని కోరారు కార్యక్రమంలో బీసీ నాయకులు చల్ల చక్రపాణి , దుబాసి కృష్ణమూర్తి,శ్యామల మధుసూదన్ మాజీ ఎంపీటీసీ శంకరాచారి, పరకాల మార్కెట్ వైస్ చైర్మన్ మరపెల్లి రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, మున్నూరు కాపు మండల అధ్యక్షుడు జక్కుల రఘు, మున్నూరు కాపు మండల మండల నాయకులు చింతల రవిపాలు, బీసీ నాయకులు మార్కండేయ బూర రమేష్ నాగలగాని వీరన్న చిందం రవి మరపల్లి రాజు రాజేందర్ బాబు ఎమ్మార్పీఎస్ నాయకుడు అరకిల్ల దేవయ్య, ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు మనోహర్,మండల నాయకులు మహేందర్ బహుజన సంఘం నాయకుడు మొగ్గం సుమన్, సుధాకర్ సదానందం రాజేందర్ పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు వంగరి సాంబయ్య,రాజు సాంబమూర్తి, బీసీ రాజ్యాధికార సమితి మండల అధ్యక్షుడు ఉప్పు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# గండీడ్ బిజెపి పార్టీ నాయకులు సమావేశం

గండీడ్ ఏప్రిల్ 11 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంరాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మండల అధ్యక్షులు కె.విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు సల్కర్ పేట్ గ్రామంలో "గావ్ చలో - ఘర్ చలో బస్తి చలో అభియాన్ "కార్యక్రమం గురించి క్రియాశీల సభ్యులతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు గిరిమోని శ్రీనివాస్, ఏవి రాములు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ... మండలంలోని వివిధ గ్రామాలలో జరిగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించే పలు కార్యక్రమాల ప్రతి కార్యకర్త పాల్గొనాలని, డా.బి.ఆర్ అంబేద్కర్ ఉత్సవాలు కార్యక్రమాలు ప్రతి బూత్ స్థాయిలో నిర్వహించాలని తెలిపారు. పార్టీ తరపున అంబేద్కర్ గారి ఆశయాలను క్షేత్ర స్థాయిలో తీసుకొని వెళ్లడానికి మండల మార్గనిర్దేశం చేయడం జరిగింది. ప్రతి గ్రామంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్ నుండి సర్పంచ్ వరకు, ఎంపిటిసి నుండి ఎంపీపీ,జడ్పిటిసి వరకు మన ప్రతినిత్యం ఉండేలా కృషి చేయాలని కార్యకర్తలకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో.. మండల ప్రధాన కార్యదర్శి కె.రాజు, జి ఎం వి హెచ్ పి అధ్యక్షులు అంజిలయ్య, ఓబిసి మోర్చ మండల అధ్యక్షులు చాకలి బాలయ్య, మండల ఉపాధ్యక్షులు గడ్డమీది. మల్కయ్య, భద్రేశ్వర్,వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు,బిజెపి నాయకులు, క్రియాశీల సభ్యులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పని ప్రదేశాలలో కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి



ప్రజా గొంతుక ఏప్రిల్ 11 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి ములకలపల్లి:గత రెండు నెలలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం మండల పరిధిలోని ఒడ్డు రామవరం,వి.కే రామారం గ్రామాల ఉపాధి పని ప్రదేశాలను ఆయన సందర్శించి ఈ సందర్భంగా మాట్లాడారు.ఉపాధి హామీ పథకం కూలీలకు గత రెండు నెలలుగా బిల్లులు రాక అవస్థలు పడుతున్నారు పెండింగ్ లో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఉపాధి కూలీలకు రోజు కూలి 500 రూపాయలు నిర్ణయించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.పని ప్రదేశాలలో టెంటు,మంచినీటి సౌకర్యం,మజ్జిగ ప్యాకెట్లు, పారా,గడ్డపార,కనీస మౌలిక సదుపాయాలు ప్రభుత్వమే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎన్నో పోరాటాల ఫలితంగా ఉపాధి చట్టం వచ్చిందని ప్రభుత్వం ఈ చట్టాన్ని నిర్వర్యం చేయడానికి కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు.తక్షణమే పెండింగ్ బిల్లులు చెల్లించాలని లేని పక్షంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉపాధి హామీ కూలీలను సమీకరించి ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ముదిగొండ రాంబాబు,మండల కార్యదర్శి మాలోతు రావూజా,గిరిజన సంఘం నాయకులు వెంకటేశ్వర్లు,అమల,జగ్గు మరియు హేమని తదితరులు పాల్గొన్నారు.




# జర్నలిస్టుల అభ్యున్నతి కోసం పాటుపడదాం.

ప్రజా గొంతుక న్యూస్ ( జమ్మికుంట) ప్రతినిధి రాజు యాదవ్ప్రతినిత్యం ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చే గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు ఇప్పటివరకు న్యాయం చేసే వేదిక లేకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని వీటి పరిష్కారం కోసం ఆవిర్భవించే వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా అని రాష్ట్ర కార్యదర్శి తాడూరి కర్ణాకర్ అన్నారు. శుక్రవారం ఆ సంఘం జమ్మికుంట ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఏర్పడ్డ సందర్భంగా. జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. గ్రామీణ ప్రాంత జర్నలిస్టులు ఇప్పుడు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటికీ నాటి జర్నలిస్టుల






సంఘాల నాయకుల నిర్వాహకమే కారణమని వారి లబ్ధి కోసం పాలకుల ప్రాపకం కోసం అసంఖ్యాక విలేకరుల ప్రయోజనాలను ఫణంగా పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తదనంతరం వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా జమ్మికుంట ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. డబ్ల్యు జే ఐ జమ్మికుంట మండల అధ్యక్షులుగా అంబాల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా ఐత రాధాకృష్ణ, కోశాధికారి మోరే ప్రశాంత్, ఉపాధ్యక్షులుగా నర్సిని సతీష్, మధ్యర్ల కుమారస్వామి, సహాయ కార్యదర్శిగా, నేదురి సమ్మయ్య, పసునూటి శ్రీకాంత్, కొంగల కుమార్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సభ్యులుగా, దాట్ల శ్రీనివాస్, బి బి , రాజు, దేవేందర్, టి, రవి కే,విజయ్, సుజాత, శ్రీనివాస్, ఎన్ శంకర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి వేడుకలు.



ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)

రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా స్మరించు కున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వము కొలువుతీరినాక ప్రగతి భవన్ పేరుని మహాత్మా జ్యోతిభాపూలే ప్రజా భవన్ గా మర్చి బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వము అనేక సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తుందని, సామాజిక సాధికారత కోసం తెలంగాణలో సమగ్ర కుల గణన చేపట్టడం, బీసీలకు 42% రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ వంటి అనేక నిర్ణయాలు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న విషయాలు పూలే గారి స్ఫూర్తితోనే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ జంగం కళ,సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య అబ్దుల్ అజీజ్,పలిగిరి కనకరాజు,గోపు రాజం,ప్రేమ్ సాగర్,బత్తుల వేణు,శివ కిరణ్, కుర్మ సురేందర్, ఎల్పుల సత్యం,నేరెళ్ల చంద్రయ్య, ఆకుల వెంకటస్వామి, బైర మల్లేశం,రామ స్వామి, ఎల్పుల స్వామి, బండారి నగేష్, బొనగిరి రవి,భాస్కర్, బింగి రమేష్ మహిళా నాయకురాల్లు సునీత సృజన రాజేశ్వరి శారదా తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చంటి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

మేడిపల్లి మండలం 11 ఏప్రిల్ 2025 బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని 12వ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మృదుస్వభావి చంటి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దయాకర్ శాలువాతోసత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగినది. ఇంకా ఈ కార్యక్రమంలో బండ శివ మిత్ర బృందం రహీం మిత్రబృందం తదితరులు పాల్గొనడం జరిగినది



## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే

ప్రజాగొంతుక న్యూస్/లింగాల ఘనపురం:బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని మబ్బు కరుణాకర్ అన్నారు.మండలంలోని కళ్లెం గ్రామంలో అంబేద్కర్ కూడలి వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు మబ్బు కరుణాకర్ అధ్యక్షతన పూలే యువజన సంఘం-కళ్లెం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గారు సంఘసంస్కర్త,సామాజిక తత్వవేత్త,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ధిశాలి,తన దాంపత్య జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన మహాత్ముడు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నకీర్త మహేష్,నకీర్త కరుణాకర్,తాటిపాముల రాజు,సంపత్,గుగ్గిల్ల మల్లేష్,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మబ్బు క్రాంతి కుమార్,ఉపాధ్యక్షులు మబ్బు అశోక్,ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మబ్బు కన్నయ్య,సీనియర్ నాయకులు ఆదాం,అబ్బయ్య,ఎల్లయ్య,శ్రీను మరియు యువకులు పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు.



## పోషణ పక్వాడ కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్,చిన్నంబావి ప్రతినిధి ఏప్రిల్ 11:చిన్నంబావి మండలంలోని లక్ష్మీ పల్లి గ్రామంలో అంగన్వాడీ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్ర్యమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ మాట్లాడుతూ స్థానికంగా దొరికే ఆకుకూరలు కూరగాయలు పండ్లు పాలు చిరుధాన్యాలు తృణధాన్యాలు తీసుకొని ఆరోగ్యంగా వుండాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్రీకాంత్, గర్భవతులు, బాలింతలు, కిషోర్ బాలికలు, అంగన్వాడీ కార్యకర్తలు, జ్యోతి, ఉమ, ఆశ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ చలో అభియాన్ యాత్ర

### మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ ముదిరాజ్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం అల్లాపూర్,రాంపూర్, ఘనపూర్ గ్రామనలలో బీజేపీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు ఆ గ్రామాల పార్టీ ముఖ్య నాయకులు వివిధ బూత్ లలో గావ్ చలో అభియాన్ యాత్రలో భాగంగా గిరిజన వాడలో బూత్ ఇంచార్జ్ సందని బిచ్చయ్య, రామకృష్ణ,ఆంజనేయులు ఆధ్వర్యంలో పర్యటించి వారి సమస్యలు తెలుసుకొవడం జరిగింది.అదేవిధంగా నరేంద్ర మోదీ యొక్క సంక్షేమ పథకాలను గ్రామాలలో ప్రజకు తెలియజేసి, డా.బి.ఆర్.అంబేద్కర్ యొక్క ప్రాముఖ్యతను వివరించినారు.ఈ కార్యక్రమంలో బీజేపీసీనియర్నాయకులువెంకటయ్య,రాంచంద్రయ్య,రాములు,రఘు,పురుషోత్తం,రవీందర్,ఎ ోమాలనరేష్,ప్రశాంత్,శ్రీను, సంతోష్,శ్రీకాంత్,రమేష్, పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## మా భూములకు రక్షణ కల్పించండి..

### - ఆదుకోవాలంటూ దళిత మహిళల ఆవేదన

ప్రజాగొంతుక: ఏప్రిల్ 11 :చెన్నూరు అడ్వకేట్ ముసుగులో తమ పట్ల బెదిరింపులకు పాల్పడుతూ తమ స్థలంలో ఇంటి నిర్మాణం చేపడుతున్న చెన్నూరుకు చెందిన ఓ జూనియర్ అడ్వకేట్ పై చర్యలు తీసుకోవాలంటూ చెన్నూరు పట్టణానికి చెందిన పలువురు దళిత మహిళలు చెన్నూరు ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. గత 25ఏళ్ల క్రితం ఆరుగురికి చెన్నూరు శివారులో ఒక్కొక్కరికి మూడు గుంటల స్థలం ప్రభుత్వం కేటాయించగా, నేడు తమను బెదిరిస్తూ చెన్నూరు అడ్వకేట్ కన్నేసి ఆక్రమణకు యత్నం చేస్తున్నారని, అతనిపై శుక్రవారం రోజున చెన్నూరు బార్ అసోసియేషన్ తో పాటు చెన్నూరు ఎమ్మార్వో కార్యాలయంలోనూ, చెన్నూరు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినట్లు వారు పేర్కొన్నారు. దళితులమైన తమ పట్ల బెదిరింపులతో పాటు తమ భూముని ఆక్రమించే ప్రయత్నం చేస్తున్న జూనియర్ అడ్వకేట్ పై తగు చర్యలు తీసుకొని తమను న్యాయం చేయాలని వారు అధికారులను కోరుతున్నారు.

## పల్లెల్లో పరిమళిస్తున్న కమలం పువ్వు

### మల్యాల మండల అధ్యక్షులు గాజుల మల్లేశం




ప్రజా గొంతుక /మల్యాల రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గావ్ బస్తీ చలో అభియాన్ బిజెపి మల్యాల మండలాధ్యక్షుడు ఆధ్వర్యంలో 11 గ్రామాల్లో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. గాజుల మల్లేశం మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను ప్రతి గల్లీలో ప్రతి ఇంటి లోపలికి తీసుకెళ్లే ప్రజలకు వివరించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా 19 గ్రామాలకు గాను 19 ఇన్చార్జిలను పెట్టి అన్ని గ్రామంలోకార్యక్రమం అయ్యే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మద్దుట్ల గ్రామంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని కూడా ఘనంగా నిర్వహించారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం. అన్ని మతాల కులాల ప్రజలకు న్యాయం కోసం సామాజిక ఉద్యమం చేసిన మహాత్మ జ్యోతిబాపూలే అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పొన్నం సాయికుమార్ గౌడ్. మాజీ మండల అధ్యక్షుడు నేరెళ్ల శ్రావణ్. బొట్ల ప్రసాద్. మాజీ ఎంపీటీసీలు సంఘని రవి. కో కన్వీనర్లు నులుగో%శీ%డ సురేష్. కొక్కెర మల్లేశం యాదవ్.. కిల్లేటి రమేష్. కొణిదెల రాజన్న. రాచర్ల రామన్న. లక్ష్మారెడ్డి. బొమ్మిన పరమేష్. గడ్డం చిన్న మల్లేశం. నాగరాజ్. పంబాల గంగాధర్. నడిపి మల్లేశం.నులుగొండ అంజి. గడ్డం నాగరాజ్. రాజశేఖర్. సాయి. బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






## "వీర హనుమాన్ విజయయాత్ర సన్నాహక బైక్ ర్యాలీ"

ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ : శనివారం సాయంత్రం 5గం"లకు రైల్వే స్టేషన్ నుండి వీర హనుమాన్ విజయ యాత్ర ప్రారంభం కానుందని విశ్వహిందూ పరిషత్ సభ్యులు తెలిపారు.శుక్రవారం సాయంత్రం హిందూ సంస్థల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ చేపట్టారు.పట్టణం లోని వివిధ కూడల్లలో రామనామ,హనుమాన్ జయఘోషలతో మారుమ్రోగాయి.కాషాయ జండాలతో హిందూ చైతన్య నినాదాలతో అద్భుతంగా ర్యాలీ కొనసాగింది.విజయయాత్రలో శ్రీ వీరధర్మజ స్వామి,వందేమాతరం రవీందర్ పాల్గొననున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి హిందువులందరు భారీ సంఖ్యలో పాల్గొని హిందువుల శక్తిని, ఐఖ్యతను,చైతన్యాన్ని చాటిచెప్పాలని కోరారు.ఈ ర్యాలీ కార్యక్రమంలో అధ్యక్షులు మంచాల రవీందర్,కార్యదర్శి డాక్టర్ మోహనకృష్ణ భార్గవ,బాలనారాయణ,రంగ నర్సింహ్మా రావు,చిలువేరు హర్షవర్ధన్,ఆకుల క్రాంతి, చింతకింది సంతోష్,ఉల్లెంగుల రాజు,అర్జున్ సింగ్,మహంకాళి హరిశ్చంద్ర గుప్త,పవన్ శర్మ,అశోక్, మాసరాజు,సదన్ రావ్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## దేవలమ్మ నాగవరం ప్రభుత్వ పాఠశాలలో మహాత్మ జ్యోతితరావు పూలే జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం ప్రభుత్వ పాఠశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నవయుగ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మండల్ ఎంఈఓ గురువారావు హాజరైనారు ఈ యొక్క



కార్యక్రమానికి నవయుగ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బొమ్మ అనిల్ కుమార్ అధ్యక్షత వహించారు ఎంఈవో గురువారం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల దినజన బాంధవుడు సమసమాజ నిర్మాణం కృషివరుడు భవిష్యత్ తరాలకు స్ఫూర్తి ప్రదాత అని అన్నారు బడుగు బలహీన వర్గాల అణగారిన వర్గాల కోసం మరియు సమసమాజ నిర్మాణం కోసం మహిళల కోసం మహిళల హక్కుల కోసం అంటరానితనం దురాచారం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన మహానీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు జ్యోతిరావు పూలే ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు ప్రతి ఒక్కరికి చదువు అందాలని చదువుకు కులం మతం అనే భేదం లేదని చదువుతూనే సమాజం లో మార్పు వస్తుందని అన్నారు దేవలమ్మ నాగారం పాఠశాలలో ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో ఈ గ్రామం నుండి అధిక సంఖ్యలో విద్యార్థులను చేర్పించవలసిందిగా గ్రామ ప్రజలను పెద్దలను కోరారు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లి విద్యార్థులను వారి యొక్క తల్లిదండ్రులు తప్పకుండా నాగవరం గ్రామ పాఠశాలకు పంపించవలసిందిగా కోరారు ఈ యొక్క పాఠశాలలు అన్ని వసతులు ఉన్నాయని విశాలమైన ప్రదేశమని పాఠాలు చెప్పే అటువంటి టీచర్స్ అందరూ అందుబాటులో ఉన్నారని విద్యార్థులకు చదువు అందించడానికి ఉపాధ్యాయ సిద్ధంగా ఉన్నారని ఆయన తెలియజేశారు మన ఊరు పాఠశాలను మనమే కాపాడుకోవాలని ఆయన అన్నారు యొక్క కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ నరసింహారెడ్డి ఎస్ఎంసి మాజీ చైర్మన్ గట్టు సుధాకర్ టీచర్లు శివ జ్యోతి గీతారాణి శారద అంజయ్య బొమ్మ నవీన్ బొమ్మ విష్ణు కుంటి అజయ్ చీమకండ్ల సాయి లక్ష్మీ నరసింహ స్వామి చింతల గణేష్ తదితరులు పాల్గొన్నారు



## మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య): చండూర్ సామాజిక సమానత్వం కోసం జ్యోతిరావు పూలే చేసిన సేవలు మరువలేనివని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు.శుక్రవారం చండూర్ మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ లో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,మహాత్మ జ్యోతిరావు పూలే 11 ఏప్రిల్ 1827న ,జన్మించాడని, నవంబర్ 28, 1980 న,మరణించారని ఆయన తెలిపారు. ఆయన బ్రతికినంత కాలం సామాజిక సమానత్వం కోసం పోరాడారని బాల్యంలో అనుభవించిన దుర్భర జీవితం 19 వ శతాబ్దం పు చీకటి రోజుల్లో బ్రాహ్మణీయ ,కులతత్వపు కోరల్లో చిక్కి షెల్కమై పోతున్న అణగారిన వర్గాలలో కుల నిర్మూలన దృక్పథాని బోధించి అగ్రకులాల దోపిడి వర్గానికి వ్యతిరేకంగా అట్టడుగు వర్గాల ప్రజలను సామాజిక విప్లవ చైతన్య స్ఫూర్తి మన భారత దేశంలో స్త్రీల విద్యాభివృద్ధి మొట్టమొదటగా అంకురార్పణ చేసిన మహానీయుడు జ్యోతిరావు పూలే అని తెలిపారు. మొట్టమొదటిసారిగా స్త్రీలకు పాఠశాలను నెలకొల్పిన తన భార్య సావిత్రిబాయి పూలేను మొదట ఉపాధ్యాయ రాలిగా మార్చాడన్నారు .కరుడుగట్టిన సామాజిక , కట్టుబాట్లను తీవ్రంగా వ్యతిరేకించి వాటి నిర్మూలనకు జీవితమంతా పరితపించాడని ఆయన అన్నారు. మన భారతదేశానికి చేసిన సేవలు మరువలేని వని గ్రామస్థాయి నుంచి నేటి యువత మహాత్మ జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చందూరు మండల పార్టీసిపిఎం కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ సీనియర్ నాయకులు మోగుదాల వెంకటేశం ,చిట్టి మల్ల లింగయ్య, ఈ . వెంకటయ్య కొత్తపల్లి నరసింహ ,బి .స్వామి, అమాలి వర్కర్స్ యూనియన్ సాయం కృష్ణయ్య ,కావలి బిక్షం , డి. జగన్ కావలి చిరంజీవి ,జి నరేష్ ,సాయం శేఖర్ ,పాశం శేఖర్, బి లింగస్వామి, వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కేతిరి జన్మదిన వేడుకలు

వరంగల్, ఏప్రిల్ 11 (ప్రజా గొంతుక):తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కేతిరి రాజశేఖర్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి రమేష్ బాబు, ములుగు మాజీ జడ్పిటిసి సకినాల శోభన్, 14వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాలాజీ నగర్ లోని ప్రైవేటు ఫంక్షన్ హాల్లో కేక్ కట్ చేయించి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపినారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టి రాష్ట్ర నాయకులు ఎల్లావుల కుమార్ యాదవ్ పత్రి రాజ పోశాలు, గంద్రాతి భాస్కర్, పత్రి సుభాష్, పున్నం ప్రభాకర్, గంధం గోవిందు, ఆడెపు అశోక్, అంబాల సత్యం ,గంద్రాతి నవీన్, పస్తం రాజేష్, రాయపర్తి శ్రీనివాస్, జన్ను కుమార్, బొచ్చు రవి, చీకటి రవీందర్, అందె మధు, కేతిరి సంతోష్, పాలకుర్తి వేణు, రాజేష్, తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రామకృష్ణాపూర్ లో శ్రీశ్రీశ్రీ కాశీ విశ్వనాథ స్వామి వారి ప్రతిష్ట మహోత్సవ వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)
రామకృష్ణాపూర్ పట్టణంలో శుక్రవారం శ్రీ శిరిడి సాయిబాబా ఆలయ ప్రాంగణంలో ఇటీవల నూతనంగా నిర్మితమైన పరివార దేవత సహిత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి స్థిర ప్రతిష్ట కార్యక్రమాలు మూడు రోజులపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని వేద పండితుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించినారు గర్తన్యాసం,బీజన్యాసం, రత్నన్యాసం తో మొదలై యంత్ర ప్రతిష్టాపన తదుపరి దేవత స్థాపన, ప్రాణ ప్రతిష్ట,కళ్యాణసం, మహాబలిహరణ,నేత్రోన్మిలనం, మహా పూర్ణాహుతి, శాంతి కళ్యాణం, నిర్వహించినారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించినారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలోమహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కంటి చికిత్స కోసం 50 మంది కొత్తూరుకు

### కొత్తపేట గ్రామం నుంచి ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రికి తరలింపు



కేశంపేట, ఏప్రిల్ 10 (ప్రజా గొంతుక ప్రతినిధి):కేశంపేట మండలంలోని కొత్తపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో 50 మందికి శస్త్రచికిత్స అవసరమని వైద్యులు గుర్తించారు. వీరిని గురువారం ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి, కొత్తూరుకు తరలించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కామ్లెకార్ నవీన్ కుమార్, ఉపసర్పంచ్ నరేష్ యాదవ్, వార్డ్ సభ్యులు జగన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, వెంకటేష్, గ్రామ నాయకులు ఆంజనేయులు, భాను చందర్, సాయి పాల్గొన్నారు. వైద్య సిబ్బందిలో భాను, కవిత తదితరులు సేవలందిచారు.

## ఆస్తి పన్ను వసూళ్లలో జిహెచ్ఎంసిలో చందానగర్ సర్కిల్ నాలుగవ స్థానం




శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 11 (ప్రజాగొంతుక) : 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆస్తి పన్ను వసూళ్లలో జిహెచ్ఎంసిలో చందానగర్ సర్కిల్ నాలుగవ స్థానం పొందింది.ఈ సందర్భంగా బంజారాహిల్స్‌లోని బంజారా భవన్‌లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)లో 2024-25 ఆస్థి పన్ను వసూలు రికార్డు స్థాయిలో వసూలైన సందర్భంగా జిహెచ్ఎంసి రెవెన్యూ విభాగానికి (30 సర్కిళ్లకు) సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ మేరకు చందానగర్ సర్కిల్-21 నాలుగవ స్థానం (4%ష్ట జూశ్రీఖఎవ%) వచ్చినందున చందానగర్ సర్కిల్ రెవెన్యూ విభాగనికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఉప కమీషనర్ పి. మోహన్ రెడ్డి మాట్లాడుతూ... 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 109.54 కోట్ల ఆస్తి పన్ను వసూలైనట్లు తెలిపారు. అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు, టాక్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు మొత్తం బృందం సమిష్టి కృషి వల్ల ఈ ఘనత సాధించగలిగామని తెలిపారు. చందానగర్ రెవిన్యూ విభాగాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని తెలిపారు. ఎర్లీ బర్డ్ స్కీం ద్వారా ఆస్తి పన్ను ఏప్రిల్ 30వ తేదీ లోగా చెల్లిస్తే 5 శాతం రాయితీ పొందే అవకాశం ఉందని, ఏప్రిల్ 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఎర్లీ బర్డ్ స్క్రీం అందుబాటులో ఉందని, కేవలం 2025-26 ఆర్థిక సంవత్సర ఆస్తి పన్నుకు మాత్రమే ఎర్లీ బర్డ్ స్కీం వర్తింస్తుందని, గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బకాయిలపై ఎర్లీ బర్డ్ స్కీం వర్తించదని ఉప కమీషనర్ తెలిపారు.శనివారం, ఆదివారం, సోమవారం మరియు ఏప్రిల్ నెలలోని అన్ని సెలవు రోజులలో బిల్ కలెక్టర్ అందుబాటులో ఉంటారని, సర్కిల్ ఆఫీస్ సిటిజన్ సర్వీస్ సెంటర్ కూడా అందుబాటులో ఉంటుందని, ఫోన్ పే, గూగుల్ పే, క్రెడిట్ కార్డ్, మీ సేవా సెంటర్ల లొ ఆస్థి పన్ను చెలించుకోవచ్చని, ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా చందానగర్ సర్కిల్ ప్రజలను ఉప కమిషనర్ మోహన్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమం లొ సర్కిల్ రెవెన్యూ విభాగం ఏఎంసీలు, టాక్స్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

## కోరుట్ల మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో

# జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ పాదయాత్ర




ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల ఏఐసీసీ మరియు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమం కోరుట్ల మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. కల్లూరు, సర్ఫరాజ్ పూర్ మరియు మాధపూర్ గ్రామాలలో పార్టీ నాయకులతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం మాట్లాడుతూ..బీజేపీ పార్టీ మహాత్మ గాంధీ వారసత్వాన్ని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానపరచడం అంటే యావత్ మన దేశాన్ని అవమానపరిచినట్లే అన్నారు..బీజేపీ పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాసౌమ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందాన్నారు.మండల స్థాయి, బూత్ స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గోని విజయవంతం చెయ్యాలని కోరారు..ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్, బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్, కిషన్ సేల్ అధ్యక్షుడు బొల్లె నర్సయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు మంథని గంగ నర్సయ్య, జనరల్ సెక్రటరీ రసూల్, మాజీ ఎంపిటిసి రమేష్, కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్, మహేష్, అశోక్, మహేష్, గ్రామ శాఖ అధ్యక్షులు తోట నర్సయ్య, మాజీ జెడ్పిటిసి తోట గంగాధర్, మాజీ సర్పంచ్ మల్లన్న, తిరుపతి రెడ్డి, మాదాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం మల్లారెడ్డి, ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి, ఎంపిటిసి వాడాల లచ్చన్న, మారంపల్లి భూమయ్య, రాజేష్, శంకర్ తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



## మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు...

### జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో శుక్రవారం మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కోరుట్ల మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నేతలు ఈసందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ సామాజిక సంస్కర్తల దార్శనికుడు సామాజిక న్యాయ పితామహుడు బలహీన వర్గాల చైతన్య స్ఫూర్తి దాత మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక సమానత్వం మహిళా సాధికారత విద్యను పెంపొందించడం కోసం అవిశ్రాంతంగా కృషి చేశారన్నారు 19వ శతాబ్దంలో జ్యోతిభాపూలే ప్రారంభించిన అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం అనే మహోన్నత ఆశయాన్ని 20వ శతాబ్దంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సైతం స్ఫూర్తిగా తీసుకొని కొనసాగించారు చట్టపరంగా ఎలాంటి వివక్షత తారతమ్యాలు లేకుండా ప్రజలందరికీ సామాజిక న్యాయం హక్కులు దక్కాలని పూలే జీవితాంతం పరితపించారని సంఘసంస్కర్త సామాజిక తత్వవేత్త ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను కోరుట్ల పట్టణ జువ్వాడి భవన్ లో నిర్వహించడం జరిగిందన్నారు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీన జన బాంధవుడు అని మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి సమసమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా నిల్చాడన్నారు సమాజంలో కులపరమైన వివక్షను అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని ధారపోషణ మహాత్ముడు అని కొనియాడారు ఆయన ఆలోచనలను ఆశలను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని కోరారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మ్యాకల నర్సయ్య ఎంబేరి సత్యనారాయణ జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సోగ్రాభి ఏ ఆర్ అక్బర్ దశరథం చిట్యాల లక్ష్మినారాయణ నేమూరి భూమయ్య ముల్క ప్రసాద్ సదుల వెంకటస్వామి అల్లం రాజమౌళి శేఖర్ యూట్యూబర్ రాజు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## జ్యోతిభా పూలే ఆశయ సాధనకి యువత ఉద్యమించాలి

### బి సి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల సంఘ సంస్కర్త ,సామాజిక తత్వవేత్త మహత్మ జ్యోతిభా పూలే ఆశయాల సాధనకై నేటి యువత ఉద్యమించాలని బి సి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ స్థానిక పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ పి జీ కళాశాలలో జయతి ఉత్సవాలను ఉద్దేశించి పిలుపు నిచ్చారు. శుక్రవారం మహాత్మ జ్యోతిభా పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి జయతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు అనంతరం ఈ కార్యక్రమం ను ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యా వికాసం వర్ధిల్లాలని, సాంఘీక దురాచారాలకు వ్యతిరేకంగా సమ సమాజ స్థాపన కోసం తన జీవిత కాలం ఎనలేని కృషి చేసిన మహానీ యులు మహత్మ జ్యోతిభా పూలేఅని కొనియాడారు. ఆడ పిల్లల విద్యాభ్యాసం కోసం వారి సతీమణి సావిత్రి భాయి పూలేను ఈ దేశానికి మొట్ట మొదటి మహిళా ఉపాధ్యా యురాలుగా అందించిన మహెూన్నత మూర్తి పూలే అని గుర్తు చేశారు పట్టణములో జ్యోతిభా పూలే సావిత్రి భాయ్ పూలే పుణ్య దంపతుల విగ్రహ ఏర్పాటుకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో బి సి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్ రామకృష్ణ డిగ్రీ,పి జీ సంయుక్త కళాశాలల ప్రిన్సిపాల్ బిజ్జారపు ప్రవీణ్ కుమార్ రాజు రాజ్ కుమార్ నవీన్ సాయిరాం నాగభూషణ్ నరేందర్ మహేష్ శ్రీనివాస్ గణేష్ గంగా లక్ష్మి భార్గవి ఆసిమా రాజమణి సుప్రియ తదితరులు పాల్గొన్నారు

## కట్టించారు బిల్లులు మరిచారు



ప్రజా గొంతుక ప్రతినిధి, /ఖమ్మం నేలకొండపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్ల షెడ్లు, బర్ల షెడ్ల నిర్మాణ కార్యక్రమం లబ్ధిదారులకు తలనొప్పిగా మారుతోంది. ఉపాధిహామీ పథకం కింద "మీ ఇంటి వద్దే నిర్మించుకోండి" అంటూ పలు షెడ్లను సాక్షాత్తు అధికారుల సమక్షంలో ప్రారంభించి, పనులు వేగంగా పూర్తిచేయాలని లబ్ధిదారులను ఉత్సాహపరిచారు.ఆదేశాల మేరకు పేద రైతులు, గొర్రెల పెంపకదారులు పెద్దల మాట నమ్మి అప్పులు తెచ్చి, రుణాలు చేయించి హడావుడిగా షెడ్ల నిర్మాణం పూర్తి చేశారు. అప్పట్లో అధికారులు "బేస్మెంట్ బిల్లు మొదట వస్తుంది, వెంటనే రెండో విడత మొత్తం జమ అవుతుంది" అని హామీ ఇచ్చారు. కానీ ఇప్పుడు నెలలు గడుస్తున్నా బిల్లుల జాడ లేదు.ఈ బిల్లుల జాప్యం వల్ల అప్పుల ఊబిలో చిక్కుకున్న లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోతున్నారు. అప్పు తీర్చలేని స్థితిలో వారికి కుటుంబ భారం పెరుగుతోంది. ఎవరి చుట్టూ తిరిగినా "ఇంకాస్త టైం పడుతుంది" అనే తాత్సారపు సమాధానాలు తప్ప ఏమాత్రం కార్యాచరణ లేదంటూ వారు వాపోతున్నారు.అదే పరిస్థితి లెట్రిన్ నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులకు కూడా ఎదురవుతోంది. ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రతకు నడుం కట్టిన శుభ్రమైన భారత్ కార్యక్రమం ఒక దశలో నిలిచిపోతుందా అనే అనుమానాలు మిగులుతున్నాయి.తక్షణమే చర్యలు తీసుకోవాలి ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని అధికారులు వెంటనే స్పందించి బిల్లుల చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని, లబ్ధిదారుల శ్రమకు తగిన ఫలితం అందేలా చూడాలని వారు వేడుకుంటున్నారు. ప్రభుత్వ ప్రతిష్టను నిలబెట్టాలంటే ప్రజలతో చేసిన హామీలను నిలబెట్టుకోవడం అవసరం. లేదంటే దీనివల్ల రైతుల్లో, పేదవర్గాల్లో ప్రభుత్వంపై నమ్మకం కోల్పోతుందని లబ్ధిదారులు అంటున్నారు...

## అంగన్వాడి కేంద్రాల్లో పోషక ఆహార కార్యక్రమం



ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు ఎలిగేడు మండలంలోని నర్సాపూర్ గ్రామంలో అంగన్వాడి ఆధ్వర్యంలో పోషక కార్యక్రమం నిర్వహించారు అంగన్వాడి సూపర్వైజర్ మాట్లాడుతూ స్థానికంగా దొరికే ఆకుకూరలు కూరగాయల పనులు పాలు చిరుధాన్యాలు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లలిత ,బాలింతలు గర్భిణీలు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రవిష్కరణను విజవంతం చేయండి




మండల దళిత సంఘం అధ్యక్షులు కర్రె భరత్ కుమార్,ప్రధాన కార్యదర్శి నర్సిములుకుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): భారత ప్రజల చీకటి నిండిన జీవితాల్లో వెలుగులు నింపిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రవిష్కరణ నేడు సాయంత్రం 4. గంటలకు కులకచర్ల మండలంలోని పుట్టా పహాడ్ గ్రామంలో ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది.కావున అన్ని గ్రామాల అధ్యక్ష, కార్యదర్శిలకు సంఘ సభ్యులకు మరియు సంఘ పెద్దలకు సలహాదారులకు.ఉపాధ్యాయులకు జై భీమ్.తో తెలియజేయునది.కులకచర్ల మండల సంఘం పుట్టా పహాడ్ దళిత యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. కావునా ఇట్టి కార్యక్రమానికి ప్రతిఒక్కరు సకాలములో విచ్చేసి కార్యక్రమన్ని విజయవంతం చేయవలసినదిగా మండల దళిత సంఘం అధ్యక్షులు కర్రె భరత్ కుమార్,ప్రధాన కార్యదర్శి నర్సిములు తెలిపారు.

# మహిళల చదువుతోనే సమాజం అభివృద్ధి





ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట జిల్లా ప్రతినిధి: సమాజంలో విద్యకి చాలా ప్రాధాన్యత లభిస్తుందని జ్యోతిబా పూలే గుర్తించారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సూర్యాపేట పట్టణం లో శుక్రవారం నిర్వహించిన మహాత్మా జ్యోతిబా పూలే 199 వ జయంతి ఉత్సవ కార్యక్రమం లో తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో విద్య వలన ప్రాధాన్యత, గుర్తింపు లబిస్తుందని గుర్తించిన మొదటి వ్యక్తి పూలే అని , ఆనాటి కాలంలో అస్పృశ్యత, లింగ వివక్షత ఉండేదని వాటిని నిర్ములించేందుకు, వితంతువులకి పునర్వివాహం చేసేందుకు జ్యోతిబా పూలే ఎంతగానో కృషి చేసారని అన్నారు.మహిళ సాధికారత లభిస్తే వారు సమాజానికి ఆలంబనగా నిలుస్తారని నమ్మి మహిళలు చదువుకుంటేనే సమాజం బాగుపడుతుందని జ్యోతి బాపూలే సోదరికి,భార్య సావిత్రి బాపూలేకి చదువు చేప్పి మొదటి మహిళల ఉపాధ్యాయురాలుని తయారుచేయటంతో మొదటి అడుగు వేశారని వారిని ఆదర్శంగా తీసుకొని నేటి మహిళలు అంతరిక్ష యాత్రలు చేసే స్థాయి కి ఎదిగినారని తెలిపారు.జ్యోతిబా పూలే ఆశయాలు అమలులో భాగంగా నేడు కార్పొరేట్ పాఠశాలలకి దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత అర్హతలున్న ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యను బోదిస్తున్నామని, ఉచితంగా యూనిఫారం, పుస్తకాలు, నోట్ బుక్స్ నాణ్యమైన భోజనం, ఆర్ ఓ త్రాగునీరు అందిస్తున్నామని, జిల్లాలో 13 ప్రాధమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ ని ఉపయోగించి చదువు చెప్పటం జరుగుతుందని,ఉన్నత పాఠశాలలో డిజిటల్ బోర్డులు ద్వారా బోదించటం జరుగుతుందని తెలిపారు. పాఠశాలకి వెళ్ళని విద్యార్థులని గుర్తించి వచ్చే విద్యా సంవత్సరం నాటికి అందరిని పాఠశాలలో చేర్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.జిల్లాలో చదువు రాని విద్యార్థులు ఉండకూడదని అన్నారు.మనం అందరం తెలిసిన విద్యార్థులని ఎలా చదువుతున్నారో అడిగి తెలుసుకోవాలని మంచిగా చదివే వారికి ఏదైనా బహుమతి ఇచ్చి ప్రోత్సాహించాలని సూచించారు.తదుపరి టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ అంటరానితనం నిర్ములించేందుకు, మహిళల విద్య , విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని,అట్టడుగు వర్గాల ప్రజలను ఉన్నత స్థానానికి చేర్చేందుకు జ్యోతిబా పూలే ఎంతగానో కృషి చేసారని,జ్యోతిబా పూలే ఆశయాలు సాధించిన రోజునే మనం వారికి నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం బాపూలే గారి అడుగుజాడల్లో నడుస్తూ కులగణన చేసిందని, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగ ఫలాలను అందించాలని అన్ని రంగాలలో 42 శాతం అమలు చేసేందుకు అసెంబ్లీ లో చట్టం చేసి పార్లమెంట్ కి పంపటం జరిగిందని తెలిపారు.అనంతరం బి సి ఉద్యోగుల డైరీని కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పి నరసింహ, అదనపు కలెక్టర్ పి, రాంబాబు,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్,బి సి అభివృద్ధి అధికారి శ్రీనివాస్ నాయక్, కుల సంఘ పెద్దలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం కాపాడుకోవడం మనందరి బాధ్యత..

## మూడు గ్రామాలలో కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం గోపాల్ నగర్, చిన్నరామచర్ల, తమ్మడపల్లి గ్రామాలలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ , రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమం నీ బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న, మండల ఇంచార్జ్ ఆగం రెడ్డి



కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గ్రామాలలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిజెపి రాజ్యాంగంపై చేస్తున్న కుట్రలను తిప్పుకొడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య,మహిళ కాంగ్రెస్ నాయకురాలు బడికే ఇందిరా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నింటి కావ్య శ్రీరెడ్డి, మండల ఉపాధ్యక్షులు మట్టి బాలరాజ్, జిల్లా నాయకులు ఇజ్జగిరి రాములు, జిల్లా సందీప్, జంగిటి విద్యనాథ్, మాస పేట రవీందర్ రెడ్డి, గుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కోడూరి మహాత్మ చారి,గణపురం నాగేష్, నిమ్మ కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గుట్ట డైరెక్టర్లు నిమ్మ కరుణాకర్ రెడ్డి, వల్లాల సత్యనారాయణ, సూత్రపు రామకృష్ణ,మండల నాయకులు చెరుకూరి శ్రీనివాస్ ,అంబాలా ఆగయ్య గౌడ్, గోపాల్ నగర్ గ్రామ నాయకులు పర్వతం యాదగిరి, పస్తం పోచయ్య, సిరిపటి రామదాస్,చింతల కర్ణాకర్, నీల జంపయ్య, గంగరబోయిన ఐలయ్య, నీల నవీన్, మండల యువ నాయకుడు అఖిల్ మాల.. తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్...

## వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం లోని చిన్న రామ చర్ల, నారాయణపురం, బచ్చన్నపేట, బసిరెడ్డిపల్లి ,ఆలింపూర్ గ్రామాలలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ,మండల నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2,320 , బి గ్రేడ్ ధాన్యానికి రూ. 2,300తో పాటు సన్న రకం వడ్లకు రూ. 500 బోనస్‌తో చెల్లించి వడ్లు కొనుగోలు చేయడం జరుగుతుంది అని తెలియజేశారు.రైతులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వివరించారు. దళారులకు వడ్లు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి గిట్టుబాటు ధరను పొందాలని కోరారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మల్లికార్జున్, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిరా,మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నింటి కావ్య రెడ్డి, జిల్లా నాయకులు ఇజ్జగిరి రాములు, జిల్లా సందీప్, మాసాపేట రవీందర్ రెడ్డి, జంగిటి విద్యనాథ్, బాలకిషన్, మండల ఉపాధ్యక్షుడు మట్టి బాలరాజ్, గుట్ట చైర్మన్ అముదాల మల్లారెడ్డి, గుట్ట డైరెక్టర్లు నిమ్మ కరుణాకర్ రెడ్డి, వల్లాల సత్యనారాయణ, సూత్రపు రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మ కరుణాకర్ రెడ్డి, గణపురం నాగేష్, కనకయ్య, చెరుకూరి శ్రీనివాస్, చింతల కర్ణాకర్, నల్ల మహేందర్, అఖిల్ మాల, కళ్లెం రమేష్, , స్థానిక కార్యదర్శి నరసింహ చారి, ఐకెపి అధికారులు, ఐకెపి సీసీలు కందుకూరి విజయలక్ష్మి, సందుల నర్సింహులు, వంగపల్లి తిరుమల, అగ్రికల్చర్ ఆఫీసర్ రత్నాకర్ రెడ్డి, ఏ ఈ ఓ లు, వి.ఓ.ఎ లు,కమిటీ సభ్యులు ఎన్. దీక్షిత, కె. లావణ్య, కె. రమాదేవి, కే. శైలజ, బెజిగం లావణ్య... కొయ్యడ భవాని, దేవరకొండ లత, బైరి రజిత, బొమ్మ దేవి, జిల్లా సమ్మక్క, సిసి సత్యనారాయణ ఏఈఓ అజయ్ కొనుగోలు కమిటీ సభ్యులు వివో అధ్యక్షురాలు పంజాల భవాని సిఏ మాధవి పంజాల రేణుక భైరగొని వెంకటలక్ష్మి చెప్పాల రాజమణి చెప్పాల పద్మ మరియు రైతులు పంజాల రాజు భైరగొని వెంకటయ్య పంజాల ప్రభాకర్ చెప్పాల లక్ష్మయ్య కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాలగోని కనకయ్యరైతులు తదితరులు పాల్గొన్నారు.